
ఆంధ్రసచిత్రవారపత్రిక



21-9-73
50 పైసలు



"మా అమ్మా నాన్నా తప్పిపోయేరు" అంది పిల్ల, చల్లగా


3 గంటల తరువాత, జెఎఫ్‌కె విమానాశ్రయము చుట్టూ ఎన్నో సార్లు తిరిగి ఆమె చెప్పింది నిజమేనని తెలుసుకొన్నాము.

చోటీవంటి చిన్న వయస్సుగల పిల్ల తప్పు చెప్పదు. కాని ఆమె తల్లి దండ్రులను గురించి అలా చెప్పలేము.


జె.ఎఫ్.కె. విమానాశ్రయము : న్యూ యార్క్ పట్టణము. మా విమానాశ్రయపు రిసెప్షనిస్ట్ చీరకొంగును పట్టుకొని ఒక చిన్న పిల్ల అడిగింది గదా "ఏమండీ, మా అమ్మా నాన్నా మీకు కనిపించేరా ?" "ఏమమ్మా, నువ్వు తప్పిపోయేవా ?" మా రిసెప్షనిస్టు ఆ పిల్ల కంటె ఎక్కువ కంగారు పడుతూ అడిగింది. "నేను కాదు, మా అమ్మా నాన్నా తప్పిపోయేరు." చల్లగా అంది ఆ అమ్మాయి తప్పు తనది కాదన్నట్లు. వెంటనే వాళ్ళ కోసము వెతకడము ప్రారంభమవడము, తరువాత వాళ్లు కనపడడము జరిగేయనుకోండి.

అంటే, యిలా ప్రతి రోజు తల్లి దండ్రులు తప్పిపోవడము, మేము ఆ కుటుంబాన్ని కలిపి సంతోషపడడము రోజూ జరుగుతుందని కాదు. చెప్పవచ్చేదేమంటే, మీరు ముందు ప్రయాణానికి రిజర్వేషన్లు చేయడము, సమావేశములకు ఏర్పాట్లు జరవడము, హోటల్ రిజర్వేషన్లు, ప్రయాణపు ఏర్పాట్లు, ఎక్కడెక్కడ ఏ సరకులు దొరుకుతాయో చెప్పడము కూడ మేము ఎంతో సంతోషముగా చేస్తాము. మీరు ఫలానాది కావాలని అడగడమే తరువాయిగాని మేము చేయడానికి సిద్ధముగానే ఉంటాము.

కనుక మీరు ఎయిర్-ఇండియాలో టికెట్టు కొంటే, మామూలు ప్రయాణమునకు కాకుండా, మీకు కావాలన్న విధముగా, మిమ్మల్ని అర్థముచేసుకొని సౌకర్యములు కలిగించే వారితో ప్రయాణమునకు టిక్కెట్టు కొన్నారన్నమాట.



AI, 6129


ముగ్గురూ 3 రకాలుగా
'ఛాలెంజ్' చేస్తారు
ఈ మైనరు
ఏం చేశాడు?
శ్రీ సారథి & టి.పి.ఆర్. కంబైన్స్
మైనరు బాబు
స్క్రీన్‌ప్లే: దర్శకత్వం: తాతినేని ప్రకాశరావు

ఉత్తరాలు

ముఖచిత్రం

స్వాతంత్ర్య దినోత్సవ సంచిక చూశాను. ముఖచిత్రం నాకేమీ నచ్చలేదు. మీదుమిక్కిలి అవమానకరంగా కూడా వుంది. భరతమాత బ్లౌజ్ — మెడలోనిదండ — జండాలో వుండే 3 రంగులవని వేశారు. డ్రెస్ కర్టెనుకాని — కర్చీఫ్‌కాని — సంచీకాని — ఏదికూడా జండా స్ఫూర్తి కల్గించే రంగుల వరుసతో వుండరాదని చిత్రకారునికి తెలిదనుకుంటాను.

పి.విజయలక్ష్మి, (పార్వతీపురం)

* * *

మన తెలుగు చిత్రసీమలో నటీనటులు చాలా తక్కువమంది. వేసినవారినే మళ్ళీవేసి బోర్‌కొట్టించడం కన్నా అప్పుడప్పుడు హిందీతారల ముఖచిత్రాలు వేయటంలో ఏమాత్రమూ తప్పులేదు. కాబట్టి మీరు విరివిగా వారి ముఖచిత్రాలను వేయ కోరుచున్నాము.

మృదులా శారభాయి (విజయవాడ)

ఆంధ్రోద్యమం

విద్రలేచారు సుబ్బారెడ్డిగారు. మళ్ళీ ఉపన్యాసాలు, ప్రకటనలు జోరుగా దంచేస్తున్నారు. వినండి ప్రజలారా! విని సంతోషించండి. అంతేవరకే హాటి ఉపయోగం. క్రియాశూన్యం. అక్టోబర్ 2 నుండి సత్యాగ్రహ ఉద్యమము మళ్ళీ ప్రారంభిస్తానంటున్నారు సుబ్బారెడ్డిగారు. కుటుంబముతో సహా ఆత్మాహుతి చేసుకుంటానని డంబాలు పల్కి ఇందిరమ్మగారితో చర్చలకని ఢిల్లీకి పోయివచ్చి ఉద్యమాన్ని నట్టేట వదిలేసి నిద్రపోయిన సుబ్బారెడ్డిగారు నిద్రలేచి ప్రకటనలు చేసే సరికల్లా ఢిల్లీనుండి ఆహ్వానం రానే వచ్చె. ఢిల్లీకి పోయివచ్చి మళ్ళీ ఏమంటారో ఎవరు చెప్పగలరు? 1969 తెలంగాణా ఉద్యమాన్ని చెన్నారెడ్డిగారు నట్టేట ముంచలేదా! వీరు అలాంటివారే. ఆంధ్ర ఉద్యమము పట్ల సానుభూతి గల తెలంగాణా విద్యార్థి.

పి. హెచ్. ప్రకాశ్‌రావు, (కరీంనగర్)

వ్యాసాలు

'దాదాజీ' గార్ని గురించి పిలకా గణపతిశాస్త్రిగారు వ్రాసిన వ్యాసాన్ని చదివి జి.రామలింగంగారు(మద్రాస్) తెలియచ్చిన విషయాన్ని చదివాక యీ వుత్తరం వ్రాయాలనిపించింది.

'దాదాజీ' గారు అంతర్జాతీయ స్థాయిలో మహా వ్యక్తుల్లో ఒకరుగా గుర్తింపబడ్డారు. వీరినిగురించి ప్రచురించిన గ్రంథాలే వీటికి నిదర్శనాలు. గణపతిశాస్త్రిగారు వ్రాసిన విషయాల్లో, రామలింగంగారు బాధపడవలసినంతగా ఏమీలేవు. కేవలం యిది వ్యక్తిగతంగా అహంభావాపేక్షతో వ్రాసినట్లుగా అగుపిస్తుంది.

కుంగెళ్ల హింతుకరంకశర్మ, (విజయవాడ)

ఆంధ్రపత్రిక
వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
శివలంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938- 1972)

శుక్రవారం : 21-9-73
శ్రీ ప్రమాదీచనామ సం॥ భాద్రపద మా. బ. పాడ్యమి
సంపుటము : 67 సంచిక : 4

స్థాపితం 1908
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1
విడి ప్రతి వెల 50 పైసలు

విషయానుక్రమణిక

ముఖచిత్రం : నటి చంద్రకళ,
(ఫోటో : శ్రీ బి. అర్జునరావు,)

కథలు :


స్నాతకుడు లేను	— 12
పులిచర్మం కప్పుకున్న గాడిద కథ (నిపుణుల కథలు—4)	— 18
డబుల్ జీరో	35
మరి కొన్ని	43

వరియల్ నవల :

పరిణామాలు	— 6

వ్యాసాలు, శీర్షికలు, సినిమా :

ఉత్తరాలు—2, హైదరాబాద్ నోట్‌బుక్—4, ఉమెన్ కార్నర్ — 5, ధర్మపథం — 16, డాక్టర్ సలహాలు—17, సినీ బ్యూటీ బులెటిన్—22, సినిమా—24, వారఫలం - 34, ప్రాచీన పద్ధతులు—56, ఒక హారం వివరీతం — 42, ప్రశ్నావళం—48.


విశ్రాంతి పొందండి!
చార్మినార్ త్రాగండి.
అచ్చమైన
మేలిరకం పొగాకుల
పరిమళము కమ్మదనం
అనుభవించండి.
CHARMINAR
THE VAZIR SULTAN
TOBACCO CO. LTD.
45 పైసలకు 10*
వి.ఎస్.టి. తయారీ
భారత దేశపు అత్యధికంగా అమ్ముడుపోయే సిగరెట్!

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

రాష్ట్రపతి ఉద్బోధ


ఆగస్టు 25 న రాష్ట్రపతి రాష్ట్ర రాజధానికి రావడంతో జంటనగరాలలో విరళ రాజకీయ సంచలనం బయలుదేరింది. ప్రకటనలు, ప్రతి ప్రకటనలు ప్రారంభమయాయి. రాజకీయాల సంగతి ఏమైనా రాష్ట్రపతి ఆగస్టు 26 వ లాల్‌బహదూర్ స్టేడియంలో క్రీడా మహోత్సవం ప్రారంభిస్తూ అన్న పలుకులు మాత్రం వాడి ముక్కలు. ప్రజా జీవనంలో వింత అసహనం, పరస్పర తిరస్కారం వింతగా వ్యాపించాయని ఆయన ఆవేదన ప్రకటించడం, అది వైయక్తికం కాక, యావజ్జాత్యావేదనగానే నాకు తట్టింది. క్రీడాకారుల ఉదార మనస్తత్వం, కలిసికట్టుతనం క్రీడాకారులలోనూ కొరవడుతున్న ఈ సమయంలో రాష్ట్రపతి ఉపదేశం ప్రజలకు, ముఖ్యంగా తెలుగువారికి ఉపాదేయం.

మన చరిత్ర, సంస్కృతి, రాజకీయాలు

నాలుగు సంవత్సరాల క్రితం అల్లకల్లోలం జరిగినప్పుడు నేను ఒక విశ్వవిద్యాలయం ప్రొఫెసరును అడిగాను: 'అయ్యా, ఎక్కడో ఒకవేళ మైళ్ళ దూరంలో ఉన్న ఢిల్లీలో ఉంటేవారు, ప్రపంచంలో ఏ మూల ఏమి అన్యాయం జరిగినా, ఏదో గట్టిగా అన్యాయం అంటారే, మీరు, ఆంధ్ర సంస్కృతికి పట్టుకొమ్మ వంటివారు, అనుకూలంగానో ప్రతికూలంగానో ఒక్క పలుకైనా పలుకరేమి?' అని. 'బాబూ! నేను పిల్లలు కలవాణ్ణి, మొన్ననే ఇల్లు కట్టుకున్నాను. నేను ఏమి మాట్లాడినా నా ఇల్లు కూలిపోతుంది' అన్నారు వినయంగా ఆ ప్రొఫెసరుగారు. వారిప్పుడు చెప్పిన పెద్ద జడ [illegible] శ్రీ కె. [illegible] మాత్రం ధైర్యంతో ఈ కర్తవ్యం నిండు గ్రంథంలో తెలుగుజాతి సమైక్యాన్ని సమర్థిస్తూ, 'మన చరిత్ర, సంస్కృతి, రాజకీయాలు' అనే నిండు పుటల గ్రంథమంత వంటి పుస్తకం వ్రాసి, మాజీ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి అంకితమిచ్చి, సంఘానికి విజయంగా నాయకత్వం వహించిన ఆయన ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయులయ్యారు. ఉపాధ్యాయ సంఘ ప్రియతమ నాయకుడు శ్రీ వి. పి. రాఘవాచార్యులు అధ్యక్షతన ఆగస్టు 20 న జరిగిన ఈ సభలో డాక్టర్ దివాకర్ల వేంకటావధానిగారు గ్రంథం ఆవిష్కరించారు. కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డి, శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, శ్రీ నాళం గోపాలకృష్ణయ్య ఆంధ్ర ప్రాంతాలు మూడూ ఏకం కావడానికి కారణమయిన పరిణామాలను వివరించారు.

శ్రీమతి మరళి వాణి చిత్రాలు

శాసన సభ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ పి. వి. నరసింహారావుగారి కుమార్తె శ్రీమతి మరళి వాణి ఆగస్టు రెండవ వారంలో కళాభవన్‌లో 23 వర్ణ చిత్రాలు ప్రదర్శించి కళాభిమానుల కన్నులకు, మనసుకు విందు చేశారు. ఇరాన్ కాన్సలేట్ జనరల్ శ్రీ డాక్టర్ టి మొహజెరి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీమతి వాణి కరీంనగర్ జిల్లా వంగరలో జన్మించింది. కేశవ స్మారక కళా విభాగ్ (హైదరాబాద్)లో శ్రీ నరేంద్రరాయ్ వద్ద చిత్రకళను, ప్రముఖ పెద్ద సితార్ విద్వాంసుడు శ్రీ పాండురంగ పరాటే వద్ద సితారు నేర్చింది. ప్రఖ్యాత శ్రీ వలునేకర్ శతజయంత్యుత్సవాలలో సితార్ కచ్చేరి కూడ చేసింది. 1973 లో చిక్కడపేట లలితకళా సమితి పోర్ట్రెయిట్ అవార్డు పొందింది. శ్రీ మొహమ్మద్ అబ్దుల్ వహీద్‌ఖాన్ అన్నట్లు శ్రీమతి వాణి చిత్రాల వైవిధ్యం ప్రశంసించదగింది. ఆమె చిత్రాలు పాశ్చాత్యమయినా, ఆధునికాలయినా వర్ణసమ్మేళనంలో శ్రద్ధను తెలుపుతాయి. ఈ ప్రదర్శనంలో దేవి, సాదన, సితార్ వాద్యగాడు, చీరాల సముద్రతీరం-చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి. సంగీత, చిత్రకళల సాధన సమానంగా శ్రీమతి వాణి అందుకోగలుగుటకు ఈ చిత్రాలు సాక్షి.




శ్రీమతి మరళి వాణి

ఉపశ్రుతి

'మనకు వచ్చింది ఏమి రాష్ట్రం?' అన్నాడు ఉపాధ్యాయుడు. 'ముందు రాష్ట్రం సార్!' అని జవాబిచ్చాడు విద్యార్థి.

పొరపాటు

ఆంధ్రపత్రిక వారపత్రిక 31-8-73న సంచిక హైదరాబాద్ నోట్‌బుక్ 7 వ పుట మొదటి కాలంలో డాక్టర్ '[illegible] దివాకరరెడ్డి' అనడానికి మారు 'దొంతిరెడ్డి దివాకరరెడ్డి' అని పొరపాటు దొర్లింది.


న్యూఢిల్లీలో
గొప్పమాజిక్
ప్రదర్శన
వేర్పాటువాదులు
సమైక్య వాదులు
కలవవచ్చు
ఆం.ప్ర. నాయకు
లందరికీ
స్వాగతం
విశ్వవిద్యాలయాల్లో
విశ్వవిద్యాలయాలలో
దుబారా
వనరులు
ఆహా, వర్షం బాగా పడేట్టుంది. వచ్చే పంటల కాలానికి ఆహారం ధరలు పడి పోతాయి. నా పడవ మళ్లీ తేలుతుం దప్పుడు
కాంగ్రెస్ ప్రతిష్ట
ఇందిర కోరుతున్నట్లు రెండు కాంగ్రెస్‌లూ ఏకం కావాలంటే ఆమెని బయటికి పంపండి.



చరితార్థులు

ఎస్.ఎస్.ప్రసూన

గతసంచిక కథ

రమణమూర్తి, శేఖర్ బాల్య స్నేహితులు. రమణ [illegible] ఒక కంపెనీలో పని చేస్తున్నారు. [illegible] సుమతితో [illegible] రమణమూర్తిని చూడ్డానికి వచ్చారు. రమణమూర్తి [illegible] ఇందిర, సుమతి [illegible] స్నేహితులు. శేఖర్‌కి [illegible]. రమణమూర్తికి [illegible] చేశాడు. శేఖర్ [illegible] చూడడానికి [illegible] చేశాడు. [illegible] బయల్దేరింది [illegible] [illegible] నాయుడ్‌గారి [illegible] వచ్చాడు రమణ. [illegible] [illegible] ప్రేమించింది శిరి. [illegible] [illegible] వెళ్ళిపోయారు.

19

[illegible] [illegible] [illegible] [illegible] శిరీష్.

'[illegible] ఎవరో [illegible] వచ్చారు' అని నర్స్ వచ్చి చెప్పింది.

'[illegible]' [illegible].

'[illegible]' అని [illegible] వచ్చి చెప్పింది.

'[illegible]' [illegible] [illegible]

కూర్చున్నాడు.

లోపలికు వచ్చిన అతడు—శిరి కూర్చో మని అనకుండానే—కుర్చీ టేబుల్ దగ్గరకు లాక్కుని దర్జాగా కూర్చున్నాడు. వేళ్ళకు ధగధగలాడే వుంగరాలు — ఖరీదైనవాటి. మెరిసేదుస్తులు అతడి అంతస్తుని తెలుపుతున్నాయి. ఎవరో పోల్చుకొన్నాడ్ శిరికి బోధపడలేదు.

'ఏమిటి తమరు వచ్చినపని' గౌరవంగా అడిగింది.

అతడు శిరిని చూసి నవ్వుతున్నాడు.

వచ్చిన పనేమిటో చెప్పకుండా—వెకిలిగా నవ్వుతున్న అతణ్ణి చూస్తే శిరికి చిరాకు కలిగింది.

'చూడండి, నేను ఇంటికి వెళ్లాల్సిన [illegible] అన్నలేదు. మీరు వచ్చిన పనే [illegible] చెప్పితే ?' మళ్ళీ అడిగిందామె.

అతడు టేబిల్‌మీదకు వంగి, 'రాణీ, నన్ను గుర్తించలేదా ? నేనుమాత్రం నిన్ను చూడగానే గుర్తుపట్టేను. అప్పట్లోయినా [illegible] మారలేదు. [illegible]— [illegible] అన్నాడు.

ఆమె కళ్ళు [illegible] పెద్ద [illegible] [illegible] [illegible].

'నువ్వా ?... నువ్వు రాజువా ?' [illegible] [illegible] అన్నది.

'[illegible]—గుర్తుపట్టా [illegible] [illegible]' [illegible] [illegible] [illegible] శిరికి

అసహ్యం వేసింది. పూర్వపు [illegible] మచ్చుకైనా [illegible]లేవు. కళ్ళు మూసుకు పోయేంతగా పుట్టిన బుగ్గలు. అందరి పొట్టలుకొట్టి తానొక్కడే పెంపుకున్న [illegible]—బాగా పెరిగినపొట్ట — మాటల్లో [illegible] నమ్రత లేని మొరటుదనం—[illegible] కళ్ళల్లో దాహంతో కూడిన [illegible]—అతడి జీవనరీతిని అతడు చెప్పకనే [illegible] అవగాహన చేసుకో వచ్చును.

మళ్ళీ అతణ్ణి చూస్తానని శిరి కలలో నయినా అనుకోలేదు. ఇలా హఠాత్తుగా ప్రత్యక్షం కావటం—ఆమెకు [illegible]—[illegible]. [illegible] త్వరగా అతణ్ణి [illegible] [illegible] [illegible]. '[illegible]' అన్నది.

రాజా [illegible] [illegible].

'[illegible] ? [illegible] [illegible] [illegible] ? [illegible] — [illegible] [illegible] [illegible] [illegible]'

[illegible] [illegible] వచ్చాడో [illegible] — [illegible] [illegible].

'[illegible] ?' [illegible] [illegible]

'ఆ పెళ్లి కోసమేగా నీకన్నా పెద్దది అయిపోయింది, పెళ్లి అయింది, ఆ పెళ్లాం రోగిష్టిమారిది అయి మూలం పడటం అయింది. కారు ఏక్సిడెంటులో కుడిపాదం పనికిరాకపోయి ఆమె బ్రెయిన్ దెబ్బతిన్నది. రెండు సంవత్సరాలు విదేశాల్లో ట్రీట్ మెంటు చేయించాను. కొంచెం తగ్గినా పూర్తిగా మనిషి కాలేదు. తనకిమాటా అర్థంకాదు-తన ధోరణే తనది. దానికితోడు తిక్కపడూ ఏదో నీరసం అంటూ మంచాన్ని అంటిపెట్టుకునే వుంటుంది. దానికి ఏక్సిడెంటు కాక పూర్వం పుట్టిన పిల్లలిద్దరూ ఆమె, తన తండ్రిదగ్గిరే వున్నారు. అప్పుడప్పుడూ చూసి వస్తుంటాలే.'

'పాపం-చాలా కష్టమే' సానుభూతిగా అన్న ఆమె మాటకు తేలిగ్గా నవ్వేసూ-

'నో.. నో...అదేమి లేదు. ఇలాంటి విషయాలకు పూరికే క్రుంగిపోవటం పిరికితనం కాదు మనది. బంగారులాంటి జీవితాన్ని-పిల్లల విషయంకోసం వ్యర్థం చేసుకునే ఫూల్‌నుకాదు. వ్యాపారరీత్యా అనేకవూళ్లు తిరుగుతూ వుంటాను. అప్పుడప్పుడూ విదేశాలు కూడా వెళ్లి వస్తుంటాను; ఈ రోగిష్టి భార్యను వెంటబెట్టుకుని తిరగటానికి వీల్లేదు కుంటి-లేనిపోని కుమ్మరాం విందుకని ఆమెని పుట్టింట్లో వుంచేశాను. అందువల్ల ఆమెకు-నాకూ కూడా ఎంతో హాయిగా వున్నది. కాని — చూశావా! ఎంతయినా పువ్వా — కారణం ఏవో మానసిక వ్యాకులంగా-ఎలా తిన్నాళ్లని ఒంటరి జీవితం గడపగలను ?- అందుకని...హి... హి...అందుకని'

అతడి మాటలకు ఆమెకు అసహ్యంతో పాటు-నిలవరించుకోలేని క్రోధాన్ని రగిలించినా-అతడు పనిగట్టుకుని తనని చూడ వచ్చిన కారణమేమిటో చివరిదాకా తెలుసుకోవాలని-కోపాన్ని దిగమింగి.

'ఊరుకోండి. మీరు చెప్తోంది. మీరు మళ్లీ పెళ్లి చేసుకోవాల్సింది.'

'సరిగుడ్, నా మనస్సులో మాట చెప్పేశావు, ఎంతయినా నువ్వు తెలివిగల దానివి అన్నమాట ప్రముఖ్యంమైనదే వున్నానులే, మొన్నదాని మీద నా దాను చెప్తే- నా తపుకున్నాడే నన్నాకావు నీకు గుర్తు వున్నదా ? నాకు కనిపించి, నీ గురించి చాలా తెలుసుకొని. పెళ్లి చేసుకొని నైట్ యాంటి-ప్రజాసేవ చేస్తున్నావని, విజయం చెప్పుదామని నాకు చాలా సంతోషమేసింది. నిన్ను చూడాలని తహతహ లాడిపోయాను కో '

'అందుకని చూడటానికి వచ్చారు-చూశారు. ఇహానేమిటి ?' దయచేయండన్న అర్థంలో అన్నదామె.

'తొందరపడకు — దగ్గరకొచ్చి ముంత తాగటానికి వస్తున్నాను నిన్ను కోపగించుకోక రాదంటే చెప్పొచ్చిందని నిమిషాలమీద చెప్పేస్తాను'

'అంతకోపం వచ్చేదే అయితే చెప్పవద్దులెండి' ఆమెమాట వినకుండానే అతడు ముందుకు వంగి.

'నీకూ పెళ్లయిందిటగా' అన్నాడు మెల్లిగా.

'వూ...అయితే ?' చిరాకు పడిందామె.



దానికి మందుకు. అదే చెప్పబోతున్నాను దానికే'

(ధ...పిడతమొహం వెధవ — మువ్వు చెప్పటం నేను వినటం కూడానా) అని మనస్సులో అనుకుని.

'మాడాలిడి డాక్టరుగారు నాకోసం చూస్తూ వుంటారు వెళ్లాలి మరి' అన్నది.

'అంత తొందర వద్దూ వేం ? కూచో,

'అదే-అదే అయితే నేమిలే.. ఈ రోజుల్లో పెళ్లిళ్లకేమి విలువ బలము వున్నాయి ? ఇష్టం కాకపోతే-సులభంగా విడిపోయే మార్గం కూడా వున్నదిగా. ఈ విషయంలో మన ప్రభుత్వానికి మనం రుణపడి వుండాలి.'

అతడేమంటున్నాడో ఆమెకి అర్థంకాక తెల్లబోయి చూస్తోంది.

'అందుకే మరి నేను చెప్పబోయేది

ఏమంటే ! ...మేరీ...మేరీ, రెండుసార్లు (గుటకలు మింగి) అదే—నన్ను ఇష్టపడ్డ నువ్వు మరొకర్ని పెళ్లి చేసుకున్నానంటే మ—అది పరిస్థితుల ప్రాబల్యవలన అనేది వేరుగా చెప్పనక్కర్లేదు — ఒకవిధంగా బల వంతంగా ఇష్టంలేని పెళ్లే గదా ? నేను అంటేనమకో—అఫ్కోర్స్—ఇష్టంలేని పెళ్ళివలన ఇద్దరం సుఖపడలేదని వేరే చెప్పాలా? అందుకే డైవర్సు పారేసి — మనం పెళ్ళి చేసుకుంటే బవుంటుందని?'

'పెళ్ళా?' అదిరిపడి విల్సుని అన్నది.

'అవును-భయపడకు రాణీ — హాయిగా సివిల్ మారేజి చేసుకుని ఏ ఫారెనో వెళ్ళి పోతే మనల్ని అనేవాళ్ళు వుండరు. వింత అలంకరమైన జీవితాన్ని నీకు చూపి స్తానో చూడు. నా మాట కాదనక ఒప్పుకో రాణీ' అతడామె చేయి అందుకో బోయాడు.

ఆమె వెనక్కి జరిగి—కాళికా రూపం దాల్చినట్లు క్రోధంతో వూగిపోతూ—కళ్ళ ల్లొంచి నిప్పురవ్వలు రాలుతుంటే—

'రాజాగరూ! ఇంత నీచబుద్ధితో మీరు నావ్వారని—వినరాని మాటలు వింటానని అనుకోలేదు—మీ నిజరూపం ఏ మాత్రం తెల్సినా—ఇంతసేపు మాటాడేదాన్ని కాదు. ఒకనాడు తప్పు చేసినా — ఆ తప్పు తెల్సు కున్న గౌరవనియులనుకున్నాను. అలా భ్రమ పడటం నాదే తప్పు — ప్రేమించి, కోరి వచ్చిన అబలను — డబ్బు వ్యామో హంతో కాలదన్నే క్రూరాత్ములు — ధన దాహంతో మనస్సుని వంచించుకుని—పెళ్ళి చేసుకుని—దురదృష్టవశాత్తు ఆ భార్య రోగిష్టిది అయితే-రవ్వంత మానవత్వాన్ని —జాలిని చూపకుండా—ఆమెకు డైవర్సు పారేసి మరో వివాహానికి సిద్ధపడే సిగ్గు మాలిన మనుష్యులు. మీ కింతకన్నా మంచి స్వభావం ఎల్లా కలుగుతుంది! కుళ్ళులో పట్టి—కుళ్ళులోనే పెరిగే విషకీటకానికి కాటే నీకు అపకారం చేయటమే మీ నైజం—మీలాటి దుష్టులతో మాట్లాడితేనే పాపం చుట్టుకుంటుంది. మీ పాపపుస్మృతి నాలో ఏనాడో చెరిగిపోయింది. వ్యర్ధ పేలా పనలు చాలించి ఇంక దయచేయండి' దెబ్బ తిన్న పులిలాగా ఆమె గొంతు గాండ్రిస్తుంటే—

ఆమె [illegible]

చరితార్థులు

ఉక్రోషం — కసి కలిగి-తన ఓటమికి క్రోధం కలిగి—గట్టిగా గుప్పిళ్ళు బిగించి—

'రాణీ! నా అంతస్థు ఏమిటో తెల్సు కోవటం లేదు నీవు—నా అంతటివాడు వచ్చి నిన్ను కోరటమే నీకు గౌరవం—నేను తల్చుకుంటే నిన్ను-నీ అన్నటల్ క్షణంలో నామరూపాలు లేకుండా చేయ గలను. నీ మీద వున్న ప్రేమకొద్దీ వారం రోజులు నీకు గడువు ఇస్తున్నాను — ఆలో చించి నిర్ణయించుకో—లేదా ఫలితానికి నా బాధ్యత లేదు.'

'ఓ...బెదిరిస్తున్నావే. ఏం చేస్తావేమిటి?' హేళనగా అన్నదామె.

'ఏం చేస్తానో చూద్దువు గాని — నీ పొగరు అణచే శక్తి నా దగ్గిర వున్నది. నీవు రాసిన లేఖలు నా వద్ద ఇంకా వున్నా యన్న సంగతి నువ్వు తెల్సుకోటం మంచిది' క్రూరంగా నవ్వేడు.

(ఓరి దుర్మార్గుడా! నీ ద్రోహం నిన్నే నాశనం చేస్తుంది.)

'అయితే బ్లాక్‌మెయిల్ చేస్తానంటావు. నీ బెదిరింపులకు జడిసే భీరువులు లేరి క్కడ. ఇప్పుడో ఎందుకు? ఇప్పుడే నా ముందే మా వారితో మన సంగతి చెప్పేయ్. ఫలితం చూసే వెళ్ళుదువుగాని.' కోపంతో వూగిపోతూ గట్టిగా బజర్ నొక్కింది.

పరిగెత్తుకు వచ్చిన నర్సుతో—

'డాక్టరుగార్ని పిలుస్తున్నానని చెప్పు' అన్నది.

శిరి పిలుపు అందుకుంటూనే వచ్చిన సారధితో—

'సిరెవరో మీకు తెల్సునా? చెప్పకోండి చూద్దాం' అన్నది బలవంతాన చిరునవ్వు పెదాల మీదకు తెచ్చుకుంటూ.

'మాశారా? మా శిరీష్ నా కెప్పుడూ సాల్వ్ చేయలేని పజిల్ లాంటిదే. ఆమె ముందు నా ఓటమిని ఎప్పుడో అంగీకరిం చాను—నవలో మనకే [illegible]. పోనీ ఏదు చెప్పండి' చల్లని చిరునవ్వు పెదాల మీద తొణుకులాడుతుంటే—సౌజన్యం మూర్తీభవించి —పరిశుత్వం తొణికిసలాడే ఆకర్షణీయమైన రూపంతో — హుందాగా నిలబడి స్నేహ పూర్వకంగా అడుగుతున్న విజయసారధిని చూసేసరికి—

రాజాలోని రావణుడు మేలుకొని యాడు—మాట పెగిలిరాక గొంతు తడారి పోతుంటే—

'నేను...నేను...' గుటకలు మింగుతున్న రాజా అవస్థ చూసి శిరికి ఫక్కున నవ్వు రాబోయి—తమాయించి పెదవులు బిగించి—

'సిరూ—రాజాగారని—నేను చెప్పానే—వారే వీరు. వ్యాపారరీత్యా విదేశాలన్నీ చుట్టి వచ్చిన సంపన్నులు — అంత గొప్ప వాళ్ళు గర్వమేమీ లేకుండా చిన్ననాటి పరి చయం జ్ఞాపకం పెట్టుకుని చూచి పోవా లని వచ్చారు' శిరి క్రోధాన్ని అణచిపెట్టి వ్యంగ్యపు చిరునవ్వుతో అంటూంటే—

ఆమెను నమిలి మింగుదామన్న ఆవేశం కలిగి, బలవంతాన నిగ్రహించుకోక తప్పు లేదు రాజాకు.

సూక్ష్మగ్రాహి అయిన సారధి పరిస్థితి కొంత అర్థం చేసుకుని, చిన్నగా నవ్వుతూ—


'ఓ...అలాగా? చాలా సంతోషం మిమ్మ ల్ని కల్సుకోటం—మా శిరి మిమ్మ ల్ని గుర్చి చెప్తూ వుంటుంది. నాకు అంతా తెలు సును' అంతా అన్న మాట ఒత్తి పలు కుతూ అన్ని కరచాలనానికి చేయి చాపాడు సారధి.

రాజా కేమనాలో తోచలేదు. చేయి ముందుకు చాచిన సారధి చేయి అందుకునే ధైర్యం లేకపోయింది. కుటిలత్వంతో—వంచనతో—శత్రుల్ని ముంచటమే తెల్సును గాని, ద్రోహుల్ని సహితం క్షమించగలిగే [illegible] అంతటి సౌశీల్యం ముందు తలెత్తే సాహసం అతనికి లేదు. మాటల కోసం తడుముకుంటూ దిక్కులు చూస్తున్న రాజాతో

'చూడండి రాజాగారూ! మీరు అన్ని విధాలా నాకన్నా గొప్పవారు. మీకు చెప్పవల సినవాణ్ణికాదు—మీతో నాకు పరిచయమూ లేదు. కానీ—నాకు తోచిన రెండు మాటలు చెప్తున్నందుకు క్షమించండి. ఏ మగవాడైనా సరే—ఆడదాని జీవితంతో చలగాటమాడి—ప్రేమించానని వంచనచేసి—మోజు తీరిన తరువాత—ధనాకర్షణకో—మరి దేనికో లొంగిపోయి ఆ స్త్రీకి ద్రోహంచేస్తే—అంటి మగవాడు జీవితంలో ఏదో ఒకనాడు దెబ్బతినక మానడు—ఆడదాని కన్నీరు మగ వాణ్ణి నిన్నటికీ సుఖపడనీయదు. అందువల్ల టకీ—కాళ్ళకమాన తన తప్పిదం తెల్సుకుని

పెరిగే వయస్సుకు ప్రియ మిత్రము - ఇన్‌క్రిమిన్* !





ఉప్పొంగే జీవితం. పెల్లుబికే శక్తి సంపూర్ణమైన ఆరోగ్యం! మీ పిల్లలకు ఇన్‌క్రిమిన్ టానిక్ ఇవ్వండి. ఇన్‌క్రిమిన్ సిరప్‌లో ఉపయోగకరమైన పెరిగే వయస్సులో విటమిన్లు, ఐరన్ మరియు అవసరమైన అమినో ఏసిడ్ - పెరిగే వయస్సులో ముఖ్యమైనవి అన్ని వున్నాయి.

ఇన్‌క్రిమిన్*

ఇన్‌క్రిమిన్ టానిక్—పెరిగే పిల్లలకు వరప్రసాదం!

ఎ డివిజన్ ఆఫ్ సయానమిడ్ ఇండియా లిమిటెడ్ • అమెరికన్ సయానమిడ్ కంపెనీ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.

BISTA'S-INC-18 TEL

చరితార్థులు

మనసారా పరిశోధించినట్లయిన భగవానుడు తప్పక క్షమించగలడు మీరు ఇక్కడికెప్పుడు ఎందుకువచ్చారో నాకు తెలీదు. తెలిసీ తెలీని లేతవయస్సులో మా శిరిమృదువైన మనస్సుకు గాయం తగిలి, ఇప్పుడిప్పుడే ఆగాయం పెట్టే బాధనుండి తేరుకుంటోంది. ఆమెకు వున్నతమైన భవితవ్యంగలగాలని, ఆశీర్వదించవలసిందిగా— ఆమె మిత్రులుగా మిమ్మల్ని కోరుతున్నాను' అని రాజాతో అని మెరిసే కళ్ళతో శిరివంక చూసి నవ్వేడు సారథి. అతడి కన్నుల్లో విరిసిన మెరుపులు ఆమె కన్నుల్లో దర్పపురేఖలై ప్రతిఫలించాయి.

విజయసారథి గంభీరగళాన్నుండి వెలువడిన ఆమాటలు—రాజా గుండెల్లో ఈర్ష్యాగ్నిని రగిలించాయి. అంత అవమానాన్ని హరాయించుకుని ఇంకా అక్కడ నిలబడే శక్తి అతడికిలేక—మాటాడేందుకు పెదాలు విడక వారిద్దర్నీ చూసి అసూయతో—అవమానంతో వుడికిపోతూ — మాడిపోయిన మొహాన్ని దించుకుని వెనుదిరిగి నడివడిగా అడుగులు వేస్తూ బైటకు నడిచాడు.

* * *

శిరిష్‌కు వొంట్లో కులాసాగా వుండటం లేదని- సారథి రాసిన వుత్తరం చూసుకుని ఆదుర్దాగా ఇందిరా-రమణా బయలుదేరి వచ్చారు. వడలిన శిరీష కుసుమంలాగ మంచాన్ని అంటుకుపోయి వున్న శిరిని చూసి 'ఏమిటమ్మా! ఏమైంది నీకు? ఇంత చిక్కిపోయావేమిటి?' అంటూ పక్కలో కూచున్న ఇందిరతో.

'ఏమీలేదు వదినా—ఏదో కాస్త నలతగా వుంటేను —వూరికే హడావుడవడం రాకా రంతేను—నువ్వేమీ కంగారుపడకు' అన్నది శిరి.

'అసలు సుస్తీ ఏమిటి బావగారూ? మీరు డాక్టరు అయివుండీకూడా మా చెల్లెలు ఇంత నీరసంగా వుంటే చూస్తూ వూరుకున్నారా?' అన్న రమణ మాటకు— సారథి చిరునవ్వే జవాబైంది.

శిరి అంత లేవలేని నీరసంగా వున్నప్పటికీ—కళ్ళల్లో కొత్తకాంతి తెల్లబడి మెరిసే చెక్కిళ్ళు- ఆమె అందాన్ని ఇనుమడింపచేస్తున్నాయి. శిరివంక తదేకంగా చూస్తున్న ఇందిరకు మెరుపులాంటి ఆలోచనవచ్చి— శిరి చెవిలో గుసగుసలాడింది. ఇందిర మాటకు శిరి సిగ్గుతో ముడుచుకుపోతూ మొహం తిప్పుకుంటే— ఇందిర పకపకా నవ్వేస్తూ తనవేపు తిప్పుతూ, 'అమ్మ దొంగా! ఇంత మంచివార్త వ్రాయటానికి, సుస్తీ అని రాశేరేటి? భలేవాళ్ళే—అసలు సంగతి తెలిస్తే ఇలా చేతులూపుకుంటూ వచ్చే వాళ్ళమా! నీకిష్టమైన స్వీట్లన్నీ బుట్టలకెత్తి తెచ్చేవాళ్ళంగదూ? వుండు నీ పని చెప్తాను నాలుగురోజుల్లో ఈ నీరసం అదీ తగ్గిపోవాల్సిందే' అని శిరిబుగ్గలు కందిపోయేట్లు గిల్లి వంటఇంట్లోకి వెళ్ళి గెత్తి గుప్పెడు పంచదార తెచ్చి, సారథితో మాట్లాడుతున్న రమణ చేతిలోపోసి,

'ముందు ఇది నోట్లోవేసుకోండి. ఇంతకన్నా తియ్యనివార్త చెప్తాను.' అని రమణ చెవిలో రహస్యం వూదింది.

'మనమ్మాయికి ఇంత సుస్తీ తెచ్చిపెట్టిన ఈ పెద్దమనిషికి ఏం శిక్ష విధించాలో మీరే ఆలోచించండి' అన్నది.

అప్పుడే తండ్రి హోదా సంక్రమించినట్టుగా—

'ఎంతకీ తప్పు నా దక్కడిదే అంటారా' అన్నాడు ధీమాగా తలెత్తి సారథి.

అతడి మాటక్కు కొంగుచాటు చేసుకుని నవ్వుకున్నది ఇందిర.

శిరికి నాలుగోమాసం జరుగుతున్నది. రమణ నాలుగురోజులుండి వెళ్ళిపోయాడు. ఇందిర మరోనెలవుండి—శిరిని కన్నకూతురులాగా చూసుకుంటున్నా—వంటామెకు, శిరి రుచులు-అలవాట్లు అన్నీ చెప్పి-తను మళ్ళీ వచ్చేదాకా—జాగ్రత్తగా చూడమని చెప్పి— శిరికి ధైర్యంగా వుండమనీ—ఏమి కావాలన్నా సిగ్గుపడకుండా అడిగి చేయించుకొమని మరీ మరీ చెప్పి వెళ్ళింది ఇందిర.

* * *

శిరికి తొమ్మిదోనెల రాగానే—ఇందిరా—రమణా వచ్చి, పసుపు— కుంకుమలు ఇచ్చి—గాజులు తొడిగించి—తమతో శిరిని పంపమని అడిగారు.

అందుకు అభ్యంతరం చెప్పిన సారథితో—

'అదేమిటండీ? పురిటికి పుట్టింటికి పంపటం ఆనవాయితీ గదా! 'అమ్మా—నాన్న లేకపోయేనే' అని మా శిరి ఫీలైతే మాకెంత బాధ చెప్పండి. మేము వుండి

కాని అలా రోజూ జరగనిస్తుందా? ఇవన్నీ ఆడవాళ్ళ ముచ్చటలు— మీరు కాదనకండి అన్న ఇందిరతో—

'అక్కయ్యగారూ! మీ రంతగా నొచ్చుకుని—నిష్ఠూర్యంగా అంటే ఏలా చెప్పండి —శిరి సంతోషం నాదికాదా—తను నెమ్మిగా పేయితే నా మనస్సెంత బాధ పడ్తుందో మీకూ తెల్సును. నా మాటే కాదు. మీరూ ఆలోచించండి. ఇక్కడుంటే అనుభవం వున్న నర్స్ లున్నారు—నేను న్నాను. అన్నీ మేం చూచుకుంటాము. అక్కడికొస్తే —ఏ రాత్రివేళో అవసరమై అన్పత్రికి పరిగెత్తాలంటే వింత అవస్థ చెప్పండి. డాక్టరు అందుబాటులో లేకపోతే ఏలాగూ తప్పదు. వున్న సౌకర్యాలు వదులుకుని— ఇబ్బంది పడటం వివేకమా? మీరు నన్నైనా మరో విషయం చెప్పక తప్పదు. శిరి మీ ఇంటికి వచ్చి మూడు—నాలుగు నెలలు వుంటే—ఆమె లేని ఇంట్లో నేను ఒక్క క్షణం వుండలేను. ఈ అస్పత్రి మూసి పెట్టి నేను ఆమెతోనే రావాలి. అదిగో అప్పుడే బావగారు భయపడ్తున్నారు—ఈ అల్లుణ్ణి మూడ్నెల్లు మేపాలి గాబోలురా అని. వింద కొచ్చిన శ్రమ గాని— నామాట మన్నించి, శిరి పురుడు వెళ్ళేంతవరకు మీరు ఇద్దరూ ఇక్కడే వుండి—మాకు ధైర్యాన్ని కలిగించి— మాకు సహాయంగా వుండవల్సిందిగా—నా అభ్యర్థన' అన్నాడు సారధి.

శిరి కూడా సారధి అభిప్రాయంతో ఏకీభవించటంతో— ఇందిరా రమణలు ఇక వారి మాట కాదనలేకపోయారు.

రమణ శలవు లేదని— ఇందిరను వుంచి తను ప్రయాణం అయ్యాడు.

* * *

శిరికి నెలలు నిండిన తరువాత—డెలివరీకి ముందుగానే అస్పత్రిలో చేర్చాడు సారధి.

అస్పత్రిలో చేరిన నాలుగవ రోజున పొద్దుటినుండి శిరికి నొప్పులు మొదలై తెల్లవార్లు బాధ పడింది.

బాధతో కొట్టుకుంటూ — ఇందిరను మాట మాటికి కావలించుకుని—

'వదినా నాకు భయంవేస్తున్నది' అని ఏడుస్తున్న శిరిని సొదిపికట్టుకుని కన్నీరు తుడిచి వెన్ను నిమిరి నదుం రాస్తూ—

'నా తల్లివికదూ కాస్త ఓర్చుకో అమ్మా—ఇంక గంటలో డెలివరీ అయిపోతుంది— నీకొచ్చిన భయమేమీలేదు. నర్సు లిక్కడే వున్నారు. సారథిగారు గుమ్మం అవతల కుర్చీలోనే కూచున్నారు. ఇన్ని పురుళ్ళుపోసిన దాన్ని చెయ్యనిది. భగవంతుడు నిన్ను చల్లగా చూస్తాడు. డాక్టరిని నీవే ఇలా బెంబేలుపడ్తే, నర్సులు చూసి నవ్వరూ? ఆ మాట విని నొప్పులు ఓర్చుకోమ్మా' అని ఇందిర శిరిదగ్గరే కూచుని ఓదార్చు తలి దిస్తోంది.

'అంతా కండిషన్‌లోనే వున్నది. డెలివరి సహజంగా జరుగుతుంది. మీరు ఆదుర్దా పడకండి డాక్టర్' అని నర్సులు వింత చెప్తున్నా.

'సిస్టర్ ఏమిటంత ఆలస్యమవుతూంది? అంతా సరిగా నేవున్నదా? నేనువచ్చి చూడనా' అని లమిష నిమిషానికి వచ్చి చూస్తూ అడుగుతూ.

శిరి బాధకు తాళలేక వెర్రిగా కేకపెట్టి నప్పుడల్లా—కుర్చీలోంచి ఎగిరి పిల్లాని— గుండెలు చేతో రాచుకుంటూ అటూ—ఇటూ ఆరాటంగా తిరుగుతూ, శిరి గది గుమ్మందగ్గరే ఆ రాత్రంతా జాగరణచేశాడు సారధి.

తెల తెలవారే సమయానికి — తూరుపు దెస అరుణరేఖలు చిల్కుతుని బాలభానుడు వుదయించేవేళ శిరి గదిలో చిన్నారి పాప 'కేర్'మన్నాడు.


సారధి గుండె పులకరించి — సంతోషం తో పొంగిపోయింది—లకిడి దగ్గర తయా రుగా వుంచిన స్వీట్సు టిన్నులు తెప్పించి— తన సంతోషాన్ని— అస్పటల్ స్టాఫ్ కు రోగులకు అందరికీ పంచిపెట్టాడు.

ఆరవై ఒకటవ రోజున బాలసారెకు— ఇటు రమణ—పిల్లలు — అటు సారధి అక్క—బావ వారి పిల్లలు — పూళ్ళోనే వున్న సారథి పినతండ్రి వారి కుటుంబము అందరూవచ్చి ఘనంగా బారసాల జరిపించి. బుజ్జిబాబును ఆశీర్వదించారు. సారధి— శిరీష్‌ల మనస్సున ప్రభవించిన అనురాగము లాగా—అపురూపంగా వుదయించిన తమ వంశాంకురానికి 'ఉదయ భాస్కర్' అని అందంగా నామకరణం చేసాడు సారధి.


పాపడికి మూడవనెల వచ్చేదాకా శిరి దగ్గరే వున్న ఇందిర—తిరుగు ప్రయాణం అవుతూ—శిరికి పాప విషయంలో ఎన్నో జాగ్రత్తలు చెప్పి.

'మా బావనుంకోడ్ని మేము చెప్పటమే గాని—డాక్టరువి నీకు చెప్పాలా? నీదగ్గరే మేము నేర్చుకోవాలిగాని'— అని నవ్వేసి— బుల్లి దొరగారి ముద్దుముచ్చట్లలో మమ్మల్ని మరచేవు సుమా? వారంవారం కొకసారి బాబు క్షేమం, మీ క్షేమం తెలుపుతూ వుండు—అవసరమైతే కాకివేత కబురంపితే వస్తాము.' అని మరీమరీ చెప్పి వెళ్లలేక వెళ్లింది ఇందిర.

(ఇంకా వుంది)



మా ప్రేమకేసు



పాలడుగు వెంకటేశ్వరరావు

[illegible]

'మొన్న మొన్న అని [illegible] మూన్నెళ్ళ? ప్రాణం కొట్టు కొట్టుకుంది. [illegible]

[illegible]

'బుద్ధిలేదు. బుద్ధిలేదు.' అని [illegible]

[illegible]

[illegible] పెట్టడం [illegible] ఉన్నా
రేపో, మరేదో వేసో' అదిగో. అప్ప
ట్నించే వెంకటసామి పడిపొయ్యాడు జీతం
రాంగానే లెక్కలువేసి అణాపైసలతో
సమాల వేయటం మొదలయింది. సొంత
అవసరాలకని అడిగితే అరవై ఆరాలు తీసి
గీసి గీసి గుమస్తా విదిలించేది చిల్లర
డబ్బులు.

'పోన్లే, ఆట్టాగా ఏడవనీ' అని వూరు
కుంటే రోజు రోజుకి వ్యవహారం మితి
మీరింది. మొగాడని లేదు. తినే తిండి
కాణ్నించి, వేసుకునే బట్టలకాణ్నించి,
తిరిగే తిరుగుళ్ళవరకు—అన్నీ ఆరాలు,
ఆజ్ఞాపకాలు, అదిలింపులు, సాధింపులు,
లొంగదీసుకునే ప్రయత్నాలు, విజృం
భించేయి.

'ఇదేంగోలరా బాబు! ఓర్నాయినో, ఈ
ఆడది ఆడది కాదురా! అలుసిస్తే నెత్తి
కెక్కి శివాలు తొక్కురా' అనుకున్నా
డు వెంకటసామి. అయినా అనుకుని ఏం
లాభం? ఆ బుద్ధి ఎన్నడో వుండి వుండా
ల్సింది అని లెంపలు వేసుకున్నాడు.
కాదంటె దర్జాయోగం. కోరి కోరి వింత
పులిలాంటి మగడ నా అటువంటి
కందిరీగల పుట్ట నెందుకు తెచ్చిపెట్టు
కున్నాడు.

అయినా ఇవి ఆరోజులు కాదుగంద!

రోజురోజుకి కండలు ప్రేలడి, జవ
సత్వాలు ఉడిగి, నీర్సపడి వయసుతోపాటు
ఎటువంటి మనిషి నీరుగారి పోవాల్సిందే
గంద! రోజులు ప్రశాంతంగా, సాఫీగా
గడవాలంటే చుట్టూ వున్న మనుషులతో
సమాధానపడి సర్దుకుపోక తప్పదుగంద!

'మన వెంకటసామి బయట పులి,
ఇంట్లో పిల్లి' అని ఆ రాస్కెల్ శ్రీశైలం
కుయ్యానే కూసాడు. శ్రీశైలంకి వెంకట
సామంటేను, అతని పరువంటే లెక్కలేని
దుగ్ధ, లోటి హేళనీస్తేబు అయినా
శ్రీశైలానికి అభిమానం లేదు.

'ఇదిగో. పిల్లదానికి దాని మేనమామ
పెనికేయించి సంవత్సరం దాటతావుంది.
పెళ్ళిచెయ్యరా అని పెద్దలూ పోరుతు
న్నారు. దాని వాలకాలు, జడ విదిలిం
పులూ నీకేమీ చెప్పటంకాదా?' అంది
వెంకటలక్ష్మి.

'నాకేం చెప్పాయేంటి?'

'ఓయి నా పిచ్చి తల్లంద్రులారా! నాకు
వయసు వచ్చింది. తొందరగ పెళ్ళి

...అయ్యా అని అంటుంది.'

'ఆ రోజుల్లో నువ్వూ నీ తల్లిదండ్రులూ అలా అట్టావే అన్నావేంటి?'

'వాళ్లే వివరయినా అట్టా అంటారేంటి? వీదటివాళ్లు గ్రహించాలిగాని- అన్నీ మొద్దు వ్యవహారాలు, మొరటు తనవూ...'

వెంకటలక్ష్మి అంత మోటుమాట అన్నందుకు ఆశ్చర్యపడినా అందులో నిజంలేకపోనందువల్ల పూరుకుండి పోయే వెంకటసామి.

'ఇంతకీ ఏంటంటూరు?' రెక్కించింది.

'మా సత్తాణవున్నాడు గదా!'

'ఏవరు? ఆ కాకి మొహమా? నీ మేనల్లుడా?'

'అవునే. ఆడేనే నా అల్లుడుకూడ. ఆడికేం తక్కువ? ఉద్యోగం చేస్తున్నాడు, గంద!'

'వింతమాత్రం వక్కకాదు. దానికి మంచిచదువు చదివినవాడు కావాలి.'

'అమాట అది అందా?'

'అది అనాలేంటి? నాకు తెలవదా?'

సత్తాణ తల్లి వెంకటలక్ష్మి ఆడపడుచు. ఆ రోజుల్లో ఏదో గొడవొచ్చి వెంకటలక్ష్మి ఆడపడుచుతో తెగతెంపులు చేసుకుంది. ఈ రకంగా మరలా 'తనవాళ్ల'తో కలవాలని వెంకటసామి అనుకుంటున్నాడని వెంకటలక్ష్మి అనుమానం.

'ఇప్పుడు సత్తాణకి ఏంతక్కువే? కుర్రాడు బుద్ధిమంతుడు. ఆడు నా మేనల్లుడవే గదా నీ మొండిపట్టు?'

'ఏమయినా అది జరిగేదిగాదు గాని...' అని ఫైనల్ చేసేసింది వెంకటలక్ష్మి.

'పోన్లే విద్యు.' అని పూరుకున్నాడు వెంకటసామి.

కాని అతను పూరుకున్నా పూరుకొని పెట్టుకాదు వెంకటలక్ష్మి.

రోజురోజూ జోరీగలా మోగుతుంది. ఆఖరికి.

ఆ మోతకి వెంకటసామి గాబట్టి తట్టుకున్నాడిగాని.

ఈ రోజు పగలల్లా కొట్టుకుని కొట్టుకుని అలిసిపోయి ఇల్లుచేరే వెంకటసామి. మరల రాత్రి డ్యూటీ అంది. 'ఏవోయ్ వెంకటసామి! ఎక్కడా కేసుల్లేవ్! మార్చి అయిపోతుంది, నువ్వుకూడ ఇట్టా అయితే

న్యూసెన్సు కేసు

విట్టాగోయి!' అన్నాడు ఎస్సయి. 'కేసులు గావాలి. రాత్రికి అట్టా పూరిమీదపడి విట్టాగయినా కొన్నయినా కేసులు తోలుకురా' అని హెచ్చరిక చేసాడు. "సరేసార్." అని ఇల్లు చేరేసరికి దెబ్బతిన్న ఆడపులిలా మీదపడింది వెంకటలక్ష్మి.

'దానికి బుద్ధిలేదు. అంతా నీపోలికే. 'నన్ను చూసుకోటానికి పెళ్లికొడుకు వస్తాడేమోనికా' అని పొద్దున చెప్పానా? సమయానికి బయటికి జారుకుని అయిపు లేకుండా పోయింది' ఇదంతా మస్కా ఇచ్చిన దనువే. నువ్వు, నీ చెల్లెలూచేరి నా కూతుర్ని నాకు కాకుండా చేసారు. 'వాళ్ల' వచ్చి విన్నిమాటలని పోయారు! నువ్వు, నా చెల్లెలు కావాలనే ఇదంతా ఇట్టా చేస్తున్నారు. అని అన్నం ముందు కూర్చున్న వెంకటసామి ముందు పురాణం మొదలెట్టింది వెంకటలక్ష్మి.

'నోర్మూయ్యి' అన్నాడు అసలే చికాకు మీదున్న వెంకటసామి

'ఏం విందుకు మూయ్యాలి? ఎదిగివచ్చిన కూతురికి పెళ్లిచెయ్యటం చాతకాదుగాని 'అథార్టీ' అయితే బాగానే చలాయిస్తావు. అందుకేం తక్కువలేదు. రేపేమన్నా అయితే...' అని అందుకుంది వెంకటలక్ష్మి.

ఆతర్వాతా గొడవా అయింది.

'బుద్ధిలేదు బుద్ధిలేదు' అని గొణుగుత్తూ నడుస్తున్న వెంకటసామికి ఎదురుదెబ్బ తగిలింది. 'అమ్మ. నెమ్మ' అనుకుంటూ పై జ్ఞాపకాల్ని నెమరేసుకున్నాడు వెంకటసామి.

చల్లగాలి మెల్లమెల్లగా వీస్తూంది.

ఆకాశంలో చంద్రుడు వెన్నెల్ని గుమ్మరిస్తున్నాడు.

సముద్రం ఎగిరిపడుతూ ఆకాశాన్ని అందుకోటానికి ప్రయత్నించి అలిసిపోయి నురుగులు కక్కుతూంది తెల్లతెల్లగా. వెంకటలక్ష్మి జ్ఞాపకాల్తో తల తిరిగి 'న్యూసెన్సు. న్యూసెన్సు.' అనుకున్న వెంకటసామికి 'న్యూసెన్సు' కేసు కావాలని గుర్తు వచ్చింది. బీచిలోను ఇసక పర్రమీద అంతా విర్మానుష్యంగా వుంది.

చుట్టూరు పరిచేసుకుని ఆలోచనలని విద్దలించుకుని వొళ్లు విర్చుకుని చుట్టూరా కళ్లు చికిలించుకుని చూసాడు వెంకటసామి, కేసులకోసం. అంతలో ఆ పెద్ద ఇసకపర్ర వెనక అలికిడి అయినట్టు అయింది!

గబగబ అటు పడిచాడు వెంకటసామి. అతన్నిచూసి యవ్వనంతో పిటపిటలాడుతున్న 'వాళ్లిద్దరు' ఉలికిపడి లేచారు. ఆ ఇద్దరి మెడల్లోను తెల్లతెల్లగా పూల్దండలు!

'ఏయ్! ఏవరుమీరు? పోలీసు స్టేషన్కు పదండి' గర్జించాడు వెంకటసామి, న్యూసెన్సుకేసులో అని కలవరిస్తున్న ఎస్సయి కరువు తీర్తుందని సంబరపడి. ఈ దెబ్బతో ఆ క్రిమిలింగాడూ దొవయి పోవాలి.

'ఏయ్. లేచిరండి. పెడత మొహాల్లారా!' అని మీసాలు దువ్వాడు వెంకటసామి.

'ఏవరయ్యా నువ్వు. మేం భార్యాభర్తలం.' అన్నాడు ఆ కుర్రాడు.

'ఇదంతా స్టేషన్లో తెలుసుందిలేవోయ్ పూలరంగా. నా సామిరంగా. హెడ్కానిస్టేబు వెంకటసామి దగ్గరా నీ ఆటలు?...'

'ఓయ్! మామా! నువ్వా! నేను సత్తాణని గుర్తుపట్టలా?'

'సత్తాణ?' గుర్తుపట్టినా పోలీసు బెట్టు సరిమాడు వెంకటసామి

'నీ అల్లుడ్ని!'

'డూటీదగ్గర అల్లుడులేదు. ఏవరాపిల్ల?'

'నీకూతురు కనకం.'

'కనకమా!' ఆశ్చర్యపోయి స్తంభించి పోయాడు వెంకటసామి, కొన్నిక్షణాలు.

అవును, మామా! మేమిద్దరం ఇవాళే పెళ్లి చేసుకున్నాము. కనకాన్ని ఆ అంతాన ఎవడికోకట్టి బెట్టుతారని వచ్చి ఏడ్చింది. ఏమైతే అయిందని తెగించి ఎదురుతిరిగి గుళ్లో పెళ్లి చేసుకున్నాం.'

'సగ్లేరా. న్యూసెన్సుకేసు, యబ్డక్షను కేసుపెట్టి నీ పెళ్లి మళ్లీ పేక చేసాలే. నీకెన్నిగుండెలురా!' కోపంతో బుసలు కొట్టాడు వెంకటసామి.

'మామ. మామా. మామా.' అని బతిమాలాడు సత్తాణ. 'నానా. నానా.' అని కళ్లెంట నీళ్లు పెట్టింది కనకం.

వెంకటసామి మరింతగ రాయివలె అయి గర్జించాడు. ఇష్ట మొచ్చినట్టు తిట్టాడు. వాళ్లని పోలీసు స్టేషనువయిపు నడిపించు

కళ్ళు, వెంకటలక్ష్మి మీద, త్రిశూలం మీద గిం తన కోపతాపాల్నీ, ఎదురుగా లాడ్జిలో ఉన్న హాళ్ళ మీద చూపిస్తూ, గదమాయిస్తూ నడుస్తున్న వెంకటసామి అనుకోకుండానే చూపు ప్రక్కకి తిప్పి—

తలుపులు బారుగా తెరచివున్న తన ఇంటినీ,

ఆ ఇంటి అరుగుమీద నిలబడి ఎదురు తెన్నులు చూస్తున్న వెంకటలక్ష్మినీ చూసి నిలుక్కుపోయాడు.

'అమ్మా.' అంటూ పరుగునవెళ్ళి తల్లిని వాటేసుకుంది కనకం.

'ఏంటే నా తల్లీ? ఏమయింది?' అని బెంబేలెత్తిపోయింది, తల్లి.

ఆ వెనకాలే వెళ్ళిన వెంకటసామిని. 'ఏంటిదంతా?' అని ఉరిమిచూసి అడిగింది, వెంకటలక్ష్మి.

'న్యూసెన్సు కేసు' అని గొణిగాడు వెంకటసామి.

'ఏమిటి నా బొంద. అర్థమయి చావటల్లేదు' అంది వెంకటలక్ష్మి.

తన వెనకాల వస్తున్న సత్యాలని అవతలకి ఈడ్చి, 'అదుగో చూడు ఈడు దాన్ని దొంగపెళ్ళి చేసుకుని సముద్రపొడ్డున కులుకుతున్నాడు, ఇద్దరిమీద కేసు పెట్టి స్టేషనుకి తీసుకెళ్తున్నాను.' అన్నాడు హెడ్కానిస్టేబు వెంకటసామి.

'కేసులేదు. నా మొహంలేదు. అయిపోయిందాన్కి అన్నరి చేసుకుంటానంటావేం? మువ్వేవలు ఉంగ్రడిసేవా? అని' బరాకరించింది వెంకటలక్ష్మి.

'అయితే నువ్వు ఈ పెళ్ళికి ఒప్పుకుంటావా?!'

'ఒప్పుకోక ఏం చావమంటావు? కడుపు చించుకుని కాళ్ళమీద వదేసుకోమంటావా? ఏం మనిషివి నువ్వు?' అని కడుపులోని దుగ్ధ వెళ్ళడి చేసింది వెంకటలక్ష్మి.

'అత్తా' అంటూ వెంకటలక్ష్మిని వాటేసుకున్నంత పని చేసాడు సత్యాలు, పరుగెత్తి వచ్చి.

'అయిందేదో అయిపోయింది' అంటూ తల్లి 'ఎందుకు? లోపలికి పదండి అమ్మాయిని తీసుకుని' అంది వెంకటలక్ష్మి ముక్కు చీదుకుంటూ.

'అయితే నువ్వురా. ఇదంతా నువ్వే వెనకాల వుండి చేయించావు నీ మీద న్యూసెన్సు కేసు పెడతాను' అన్నాడు వెంకటసామి బింకంగా.

'నీకేమన్నా పిచ్చెక్కిందా? ఇదేం సంబడం? లేని డ్యూటీ నెత్తిమీద వేసుకుని అర్ధరాత్రికాడ ఈ మద్దెల దరువు లేమిటి?' అంటూ అంత లావు వెంకటస్వామిని చెయ్యి పట్టుకుని, లోపలికి ఈడ్చుకుపోయి దడాలున తలుపు వేసింది వెంకటలక్ష్మి, దబాయించి.

అవతలికి గదిలోకి చేరి 'ఏం అవుతుందా నాయనా?' అని దడ దడ లాడుతున్న సత్యాలు, కనకాన్ని ఆనందపారవశ్యంతో గట్టిగా వాటేసుకున్నాడు!

ఎవ్వరికి ఏవి మిత్రములు?



బులుసు వెంకటరమణయ్య

మన శ్రేయస్సును కోరి హితాన్ని ఉపదేశించే వారూ, అవసరమైనప్పుడు సహాయపడేవారూ మిత్రులని మనకు తెలుసును.

మిత్రులు కొందరు ప్రాణులయి ఉంటారు. అప్రాణులైన మిత్రాలు ముఖ్యమైనవి ఉన్నవి. అవి ప్రాణం వున్న మిత్రులతో సమానమైనవి. కొన్ని సమయాల్లో ఆ తరంటె ఎక్కువే అని కూడా చెప్పవచ్చును.

మైత్రి కలవారు చాలామంది ఉండవచ్చును. కొన్ని ప్రత్యేక సమయాల్లో ప్రత్యేక మిత్రాల అవసరమే ఉంటుంది— ఎలాగంటే—

'ధర్మో మిత్రం ప్రమీతస్య
విద్యా మిత్రం ప్రవాసిషు
భార్యా మిత్రం గృహస్థస్య
దానం మిత్రం మరిష్యతః.'

మృతి చెందినవానికి ధర్మమూ, విదేశాలలో ఉన్నవారికి విద్య, గృహస్థునికి భార్య, మరణించనున్నవానికి దానమూ మిత్రములని దీని అభిప్రాయం.

మానవుడు మరణించి—ఈ లోకాన్ని విడిచి వెళుతున్నప్పుడు అతని వెంట—అతడు చేసిన ధర్మ కార్యమే వెళుతుంది. మరేదీ వెళ్ళదు. అదే అతనికి సహాయం. అందువల్ల మృతునికి ధర్మమే మిత్రమవుతున్నది.

మనం స్వదేశాన్ని విడిచి దేశాంతరానికి వెళ్ళితే—'నేను ఫలానా దేశస్థుడను; ఘనత వహించిన ఫలానా వారి బంధువును' అని చెప్పినందువల్ల గౌరవం కలగదు. ఎవ్వరూ సహాయపడరు. 'నేను విద్వాంసుడను' అని చెప్పి, నిరూపించినట్లయితేనే ఆదరం కలుగుతుంది. అందేత—విదేశానికి వెళ్ళిన వారికి విద్యయే మిత్రం అవుతుంది.

గృహస్థుడైనవాని మంచి, చెడ్డలను గమనించే శ్రద్ధ తీసుకునేవారు సోదరీ సోదరులుగాని, కొడుకులుగాని కారు. భార్యయే గమనించి, తదనురీతిని గమనించి కావలసిన సౌకర్యాలను కలిగిస్తుంది. గృహస్థునికి అతని భార్యయే మిత్రమని గ్రహించాలి.

మరణించడానికి సిద్ధంగా ఉన్నవారిని ఉద్ధరించే మిత్రం అతడు ఆ జన్మలో ఆచరించిన దానమే గాని మరొకటి కాదు. ఎందుచేతనంటే — అతడు ఆ సమయంలో చేసే దానం అతనికి ఉత్తమగతిని కలిగిస్తుంది. ఈ కారణాన్నిబట్టి దానం చెయ్యడమే మరణించనున్నవానికి మిత్రమని తెలుస్తూ ఉన్నది.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

1973 దీపావళి కథల పోటీ!

రు. 3,000 బహుమతులు

ఇంకా రు. 2.250 ప్రత్యేక బహుమతులు

గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఆంధ్రసచిత్ర వారపత్రిక దీపావళి కథలపోటీని నిర్వహిస్తున్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. పోటీకి వచ్చిన కథలలో ఆరింటిని ఉత్తమ కథలుగా ఎన్నుకుంటాము. ఈ కథలలో ఒక్కొక్కదానికి రు. 500 ల చొప్పున బహుమతి యిస్తాము. ఈ బహుమతుల పంపిణీ బాలట్ నిర్వహణకి ముందే జరుగుతుంది. ఉత్తమంగా ఎన్నికైన ఆరుకథలని దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించడానికి ప్రయత్నిస్తాము.

పాఠకుల నిర్ణయం: బాలట్ పోటీ

దీపావళి ప్రత్యేక సంచికలో అచ్చు అయిన 6 కథలలో ఏవి ఉత్తమమైనవో పాఠకులు నిర్ణయించడానికి ఒక బాలట్‌ని ఏర్పాటు చేస్తాము. పాఠకులకి ఈ బాలట్ ఆసక్తికరంగా ఉండటానికి బాలట్—పోటీని కూడా ఒకదానిని నెలకొల్పుతాము. ఈ పోటీ వివరాలు బాలట్ ప్రకటనతోపాటు దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురిస్తాము! పాఠకులచే నిర్ణయింపబడిన వరుసలో మొదటిదిగా ఎన్నికైన కథకి రు. 500, రెండవదిగా ఎన్నికైన కథకి రు. 450, మూడవదిగా ఎన్నికైన కథకి రు 400, నాలుగవదిగా ఎన్నికైన కథకి రు. 350, అయిదవదిగా ఎన్నికైన కథకి రు. 300, చివరి కథకి రు. 250 ప్రత్యేక బహుమతులుగా యిస్తాము. రచయితలందరూ సహకరించి ఎప్పటిలాగే ఈ సంవత్సరం ఈ దీపావళి కథల పోటీని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

నిబంధనలు

1. కథలు ఇంతకుముందు ప్రచురణకాని స్వంత రచనలై ఉండాలి. ప్రతికథతోనూ రచయిత అది తన స్వంత రచనేనని, దేని అనువాదంకానీ, అనుకరణకానీ కాదని హామీ రాసిపంపాలి. ఈ హామీని వేరే కాగితంపై కాకుండా కథ వ్రాత ప్రతిమీదనే రాసి ఉండాలి
2. కథలు తెలుగువారి జీవితానికి సంబంధించి ఉండాలి.
3. వ్రాతప్రతిమీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా రాయాలి. కాగితానికి ఒక వైపు మాత్రమే సిరాతో రాయాలి. రచయిత పేరు, పూర్తి చిరునామా కూడా వ్రాతప్రతిమీద స్పష్టంగా రాయాలి. రచనలు 12 అరఠావు (ఎక్సర్‌సైజు నోట్‌బుక్‌కి రెండు రెట్లు) పేజీలకి మించరాదు.
4. కవరుమీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా రాయాలి. పోటీకి రచనలు 'సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్, మదరాసు—1'కి పంపాలి.
5. పోటీ గడువు తేదీ 22—9—1973. ఆ తర్వాత మా కార్యాలయం చేరిన కథలని మామూలుగా ప్రచురణకి పరిశీలిస్తాము.
6. పోటీలో బహుమతి పొందిన 6 కథలని ఆంధ్ర సచిత్ర వార పత్రిక 'దీపావళి ప్రత్యేక సంచిక'లోనే ప్రచురించడానికి ప్రయత్నిస్తాము.
7. 6 ఉత్తమ కథల ఎన్నికకి సంబంధించిన తుది నిర్ణయం ఆంధ్ర సచిత్ర వార పత్రిక సంపాదకునిదే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపటానికి వీలు ఉండదు.
8. బాలట్‌తోపాటు ఎటువంటి పోటీ నెలకొల్పబడినా ఆ పోటీకి సంబంధించిన తుది నిర్ణయాలన్నీ ఆంధ్ర సచిత్ర వార పత్రిక సంపాదకునివే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపటానికి వీలు ఉండదు.
9. కథల వ్రాత ప్రతులని ఎటువంటి సందర్భంలోనూ తిప్పిపంపటానికి సాధ్యంకాదు. (అందుచేత కథల పోటీలో పాల్గొనేవారు తపాలా బిళ్ళలు అతికించిన స్వంత చిరునామా కల కవర్లు పంప నవసరంలేదు.)
10. పోటీకి సంబంధించిన ఏ విషయం గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. పోటీలో బహుమతి పొందక మామూలుగా ప్రచురణకి స్వీకరించిన కథల రచయితలకి ఆ విషయం ప్రచురించేముందు తెలుపుతాము.

డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

వి. సత్యనారాయణమూర్తి, అనపర్తి.

✱ నా వయస్సు 22 సం॥లు. గత ఆరు నెలలుగా కడుపునెప్పి వస్తున్నది. మొదట గుండెనెప్పిలాగా వున్నది. ఎడమవైపు గజ్జలలో నొక్కితే నెప్పిగా వుంటుంది. ఆ చోటే లోపల వుండగా వున్నట్లు అనిపిస్తుంది ఎన్నో మందులు వాడాను ఫలితంలేదు.

* ఈ లక్షణాలు, 'హెర్నియా' ను సూచిస్తున్నాయి.

హెర్నియాలో ప్రేవులు—వాటికి సంబంధించిన ఇతర భాగములు కడుపులోని పై గోడలగుండా గజ్జలపైకి జారతయి ఇలా జరిగినప్పుడు నరాలు లాగటంవల్ల గుండె నెప్పిలాగా అనిపిస్తుంది. మీరు శస్త్ర వైద్యులచేత పరీక్ష చేయించండి. వారు సరి అయిన రోగ నిర్ధారణ చెయ్యగలరు.

డి. యశోధర, నెల్లూరు

'ఎంపయిూమా' అంటే ఏమిటి? 8 నెలల మా బాబు నెలక్రితం ఆ వ్యాధివలన మరణించాడు.

*'ఎంపయిూమా' అంటే వూపిరి తిత్తుల పైన కప్పబడి వున్న పొరలు (ప్లూరా) మధ్యలో చీము చేరటం.

ఈ చీము చేరటానికి వూపిరి తిత్తులకు చీము పట్టడమే (లంగ్ ఆబ్సెస్) ముఖ్య కారణం. వూపిరి తిత్తులకు చీము పట్టడానికి చాలా కారణాలు వున్నాయి. చిన్న పిల్లలలో 'స్టైఫలో కాక్కల్ న్యుమోనియా' ముఖ్యకారణం. ఇది గాకుండా. టి. బి, న్యూమొకాక్కస్ మొదలగు సూక్ష్మ క్రిముల వల్ల వూపిరి తిత్తులలో చీము చేరుతుంది.

చీము రావటానికి ముందుగా 'న్యుమోనియా' వస్తుంది. అప్పుడు సరి అయిన వైద్యం చేయించకపోతే చీము పడుతుంది. ఈ చీము వూపిరి తిత్తుల ఉపరి భాగంలోనేవున్నప్పుడు, పైన పొరలలోకి జారి ఎంపయిూమా అవుతుంది.

ఎస్. ఎస్. ఎన్. ప్రసాద్, జుజ్జూరు.

మాబాబు వయస్సు 11 నెలలు. ప్రతి నెలా దగ్గు, జలుబు వచ్చి బాధపడు తున్నాడు కాస్కోపిన్ లిడర్ మైసిన్—వాడాము మోషన్ ఫ్రీగా అవదు.

* మీ బాబుకి—ఎక్స్‌రే—మాంటో టెస్ట్ చేయించండి. ఆ ఫలితాలను వైద్యులకు చూపించి వారి సలహా ప్రకారం మందులు వాడండి.

ప్రతిసారీ దగ్గు, జలుబు వచ్చినప్పుడు 'యాంటీ బయాటిక్'లు వాడకూడదు. జలుబు ఎక్కువగా వున్నప్పుడు 'అవిల్' సిరప్ అర టీస్పూను రోజుకి రెండు పూటలు 4 రోజులపాటు వాడండి. నెత్తురు పరీక్ష, మల పరీక్ష అవసరం.

ఎస్. విజయకుమార్, పెద్దపల్లి.

6 సం.ల క్రితం రుమాటిక్ ఫీవర్ వచ్చింది. క్రమంగా గుండెనెప్పి రావటం మొదలయింది. ఇప్పుడు నా వయస్సు 24 సం.లు ఈ నెప్పికి నివారణ ఏమిటి?

* 'రుమాటిక్ ఫీవర్' వచ్చినవారు ఆ రోగ లక్షణాలు కనబడినప్పుడే తగిన వైద్యం చేయించుకొంటే, గుండెకి ఈ జబ్బు రావటం అరుదు.

హృదయములోని కవాటములకు, పైన వున్న పొరకు ఈ రోగంవల్ల కొన్ని మార్పులు సంభవించి నెప్పిరావటం జరుగుతుంది. ఇలా వున్నప్పుడు వైద్యులచేత పరీక్ష చేయించి వున్న రోగాన్ని (ఏర్పడిన భాగాన్ని) బట్టి వైద్యం చెయ్యాలి. మామూలుగా డిజాక్సిన్, లాసిక్స్ మొదలగు మందులు వాడతారు.

ఇ. మాధవరావు, జాట్నీ—(ఒరిస్సా)

నా మెడ కుడివైపున 'టి బి. గ్లాండ్స్' వున్నవి ...

* టి బి. గ్లాండ్స్ వున్నప్పుడు, స్ట్రెప్టోమైసిన్—రోజుకి ఒక గ్రాము వంతున నెలరోజులు వరసగాను, తర్వాత వారానికి రెండుసార్లు ఒక సం. పాటు వేయించుకోవాలి.

దీనితోపాటుగా, ఐసోనెక్స్ మాత్రలు 300 మిల్లీ గ్రాములు, ఒకేసారిగా ప్రతి రోజూ తీసుకోవాలి. ఈ మాత్రలు కూడా ఒక సం. పాటు వాడాలి.

ఈ గ్లాండ్స్ వున్నప్పుడు సరిగ్గా చికిత్స చెయ్యకపోతే, చీముపట్టి, పగిలి, చర్మంలో రంధ్రమేర్పడి రసికారుతూ వుంటుంది.

ఎస్. మోహనలక్ష్మి, గుంటూరు.

మా తమ్ముడు అందరిలాగే పుట్టాడు. పెద్దయ్యేకొద్దీ తెలివి పెరగటం లేదు. కాళ్ళు చేతులు సరిగా పనిచేయవు. ఇవన్నీ పుట్టినప్పటి నుండి వున్నాయి.

* ఈ లక్షణాలు — సెరిబ్రల్ పాల్సీ అనే రోగానికి వుంటాయి. పుట్టినప్పటి నుండీ ఏర్పడటం ఈ రోగలక్షణం. కాళ్ళు చేతులు కొంతవరకైనా పని చెయ్యటానికి 'ఫిజియోతెరపీ' అవసరం.

ఈ రోగ కారణాలు, చికిత్స మొదలగునవి తే. 4—5—73 సంచికలో రాశాను.

పి యాదయ్య, రేగట్ట (నల్లబండ)

మా బాబుకి 2½ సం.లు. ఒక సం. వయస్సు వచ్చినప్పటినుండీ కుడి బీజము క్రిందికి జారుతున్నది. బీజముపైనవున్న నరము గట్టిగా 1'' మేరకు ఉబ్బివున్నది.

* ఇవి హెర్నియా లక్షణాలు, లేచి కూర్చున్నప్పుడు, దగ్గినప్పుడు, మలవిసర్జన సమయంలోను ఇలా జరగవచ్చును.

మరీ చిన్న వయస్సు కాబట్టి దీనికి ప్రస్తుతం శస్త్ర చికిత్స అవసరంలేదు. 4 సం.ల వయస్సు వచ్చిన తర్వాత ఆపరేషన్ చేయిస్తే మంచిది

నిపుణుల కథలు-4



కె.వి.యస్. శర్మ

పులిచర్మం కప్పుకొన్న గాడిద కథ

✴ ఇందులో పులి నిజమైన నిపుణుడు. పులి చర్మం నిపుణుడన్న పేరు. గాడిద నిపుణుడిగా చలామణి అయ్యే పెద్ద మనిషి. కాని నిపుణుడు కాడీ పెద్దమనిషి!

రావ్‌సింగ్ స్వంత డబ్బులు పెట్టుకుని 1950 చుట్టుపట్ల అమెరికా వెళ్ళొచ్చిన బాపతు. అక్కడనుంచి బొటాబొటి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ తెచ్చుకున్నాడు. డిగ్రీ మాత్రమే తెచ్చుకునుంటే మనం ఈ కథ చెప్పుకోవాల్సిన అవసరం ఉండకపోను. అమెరికాలో రావ్‌సింగ్ చదువుకునే రోజుల్లో ఒక పెద్ద భారతీయ వ్యాపారి కూతురు,

సాధారణపు అందకత్తె, హాలీవుడ్ చూద్దామని అమెరికా వెళ్ళింది. ఆమెకున్న ఆస్తిపాస్తులు అంచనాకట్టి, నీ మొహం గ్రేస్ కెల్లీ మొహంలా ఉంది. నీ ఫిగర్ అనితా ఎక్‌బర్గ్ ఫిగర్‌లా ఉంది అని పొగిడి ఆమెను ప్రేమ అనే ఉచ్చులో బంధించి, ఇండియా వెళ్లాక పరిస్థితు లెల్లా ఉంటాయో అని పెళ్ళి కూడా చేసుకుని అమెరికానుంచి, డిగ్రీతోపాటు పెళ్లాన్ని కూడా తీసుకుని, ఇండియాకి తిరిగివచ్చాడు. తన కూతుర్ని బుట్టలో పెట్టగలిగిన రావ్‌సింగ్ చాలా తెలివైనవాడై యుండాలని, ఆ వ్యాపారి నమ్మాడు. పైగా తన అల్లుడు చిన్న ఉద్యోగం చెయ్యటం తన పలుకుబడికే అవమానం. అందుకని పెద్ద వ్యాపారి పెద్దవాళ్ళతో మాట్లాడి రావ్‌సింగ్‌కి భూసంపద శాఖలో పెద్ద ఉద్యోగం వేయించాడు దాని వల్లే దేశానికి ప్రమాదం కలిగింది. కేవలం వ్యక్తిగతమైన, పెళ్ళి అనే చిన్న సంఘటనలమీద, ఒకోసారి దేశానికి చాలా అరిష్టం సంభవిస్తూ వుంటుంది.

రావ్‌సింగ్‌కి చిన్నప్పటినుంచి డిబేట్లలో మాట్లాడే అలవాటుంది. అందుచేత భూసంపద—దాన్ని పోల్చుకోటం లెక్క కట్టటం—వెలికి తియ్యటం అన్న అంశాల గురించి, అమెరికాలో కొందరు పెద్దలిచ్చిన ఉపన్యాసాలనుంచి, యథాతథంగా గ్రహించి ఎడిట్ చేసి రోటరీ క్లబ్బుల్లో, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్‌లో, ప్రైమరీ బాలికల పాఠశాలల్లో అవకాశం వచ్చినచోటల్లా ఉపన్యాసాలు దంచేసాడు. రావ్‌సింగ్‌కి పిల్ల నిచ్చిన మావకి రావ్‌సింగ్ అంటే ముద్దు. కాకి అల్లుడు కాకికి ముద్దు అందుకని ఉపన్యాసాలన్నీ ఆ పెద్ద వ్యాపారి వార్తాపత్రికలలో అచ్చయేలా చూసాడు. ఆ తరువాత అవి పుస్తక రూపంలో అచ్చేయించాడు.

పుస్తకాలు నిపుణులు వ్రాస్తేనే రాణిస్తాయి, విలువని పొందుతాయని ప్రపంచం అంతటా అనుకుంటారు. సాధారణంగా అందుకని నిపుణులే పుస్తకాలు వ్రాస్తారు కొండొకచో పుస్తకము వ్రాసినవాడే నిపుణుడన్న విపరీత సిద్ధాంతం కూడా ప్రచారంలో ఉంటుంది. అల్లా ప్రచారం ఉన్న దేశాల్లో పవిత్ర భారతదేశం ఒకటి. మన దేశంలో పాఠ్య పుస్తకాలు వ్రాయడానికి విషయ విజ్ఞానం తెలియనక్కరలేదు తీరుబడి, పలుకుబడి ఉన్న పెద్దమనిషి విదేశీ పండితుల పుస్తకాలు నాలుగు ముందేసుకుని, అందులోంచి కాపీ కొడ్తారు పరిగ్గా కాపీ కొట్టడానికి కూడా కనీసం శక్తి కావాలి పరీక్షల్లో కాపీకొట్టే విద్యార్థుల దగ్గరనుంచి అవి దిద్దే మేష్టర్ల దగ్గర్నుంచి మనందరికి తెలుసు. అయితే ఆ కనీసపు శక్తి రావ్‌సింగ్ శక్తికి మించింది. అందుకని అతను వ్రాసిన నాలుగువందల పేజీల గ్రంథరాజంలో పరస్పర విరుద్ధ భావాలని వెల్లడిచేసే భాగాలు కొల్లలుగా ఉన్నాయి. అయితే ఏం? ఆ గ్రంథం స్వదేశీ మూమెంట్ తలపెట్టిన గాంధీజీకి అంకితమిచ్చాడు. ఆయన దేశం స్వశక్తిమీద నిలబడాలనే నినాదంతో తన్ని ఉత్తేజపరిచాడని, ఆ మహనీయుడికి ఇది కేవలం ఒక తులసీదళం అని అందులో వ్రాసాడు. దాన్ని ఓ అమాత్యశేఖరుడు ఆవిష్కరించాడు. ఆయన తను ఆవిష్కరించిన పుస్తకానికి గుర్తింపు రాకపోతే తనకే అవమానం అని గుర్తించి వో ప్రభుత్వ సంస్థ ద్వారా దానికి గోల్డ్‌మెడ లిప్పించాడు, ఆ విధంగా రావ్‌సింగ్ భూ సంపద విషయంలో ఖని అని, ఎంత తవ్వినా తరగని విజ్ఞానం అతనికున్నదని కె. రావ్‌సింగ్ అంటే ఖని రావ్‌సింగ్ అని వో పెద్దమనిషి వో తేనీటి విందులో వో చెణుకు విసిరాడు. దాంతో అదే స్థిరపడి ఊరుకుంది.

రావ్‌సింగ్, తెలివితేటలని రెండు రకాలుగా విభజిస్తాడు, చదువులో తెలివి తేటలు, ప్రపంచంలో బతకడానికి కావల్సిన తెలివితేటలు అంటూ. అతనికి రెండో రకంవి బోల్డున్నాయి. అందుకని మొదటి రకంవి మాత్రమే ఉన్న అసిస్టెంట్లని ఎన్నుకుని వాళ్ళచేత పన్చేయించుకుని తను పేరు తెచ్చుకునేవాడు. దేశంలో భూ సంపదకి సంబంధించిన మంత్రుల్ని, పెద్ద అధికారుల్ని ఏదైనా సదస్యంలో కలుసుకున్నప్పుడు వాళ్ళకి పెద్ద హోటళ్ళలో పెద్ద విందు లిచ్చేవాడు. అదంతా తరువాత తను డబ్బు సంపాదించటానికి పెట్టుబడిగా అనుకునేవాడు. పెద్దవాళ్లందరు రావ్‌సింగ్ డబ్బు మనిషి కాదని అనేవారు. వీళ్ల ద్వారా 1960 చుట్టుపట్లకి భారతదేశం అంతటా తన సంప్రదింపుల సామ్రాజ్యం స్థాపించుకుని డబ్బు రెండు చేతులా సంపాదించటం మొదలుపెట్టాడు.

పెద్దవాళ్లని విందులతో కట్టి పడేసుకుంటే, చిన్నవాళ్లని మరో విధంగా ఆకట్టుకునేవాడు. వాళ్లకి అరచేతిలో స్వర్గం చూపించి పని చేయించుకునేవాడు. వాళ్లలో కొందరు పి.హెచ్.డి.లు ఉన్నవాళ్ళున్నారు. వాళ్ళకి వేరే సంస్థల్లో ప్రమోషన్లిప్పిస్తానని వాగ్దానం చేసేవాడు. పి. హెచ్. డి. లేని వాళ్ళకి అమెరికాలో ఫెలోషిప్స్ ఇప్పిస్తానని చెప్పేవాడు. వాళ్ళు తను ఆడుతున్న నాటకం కనిపెట్టేస్తున్నారనుకున్నప్పుడు తన వాగ్దానాలు చెల్లించుకుని, బ్రోతల్ కంపెనీలో అమ్మాయిల్ని మార్చినట్టు తన అసిస్టెంట్లని మార్చేవాడు. ఇతని నాటకం కనిపెట్టనంతకాలం వాగ్దానాలు చెల్లించకుండా, ఆశపెడుతూ పని చేయించుకునేవాడు ఎప్పుడైన తను నూరురూపాయలు సంపాదించినప్పుడు, కింద ఉద్యోగులకి తన ఖర్చు మీద కాఫీ ఇప్పించేవాడు. రావ్‌సింగ్ దగ్గర పన్చేస్తే చాలు అమెరికాలో ఫెలోషిప్స్ వస్తాయని, ప్రమోషన్స్ వస్తాయని, మొదటి రకం తెలివితేటలు మాత్రమే ఉన్న వర్గాల్లో చాలా ప్రచారం ఉంది. ఆ విధంగా రావ్‌సింగ్ ప్రభ దివ్యంగా వెలిగిపోతోంది.

1965 లో విశ్వనాథం, రావ్‌సింగ్ దగ్గర జేరాడు. విశ్వనాథం కోనసీమనుంచి వెళ్ళాడు. అతన్ని రావ్‌సింగ్ తప్పంచనా వేసాడు. సాధారణంగా ప్రపంచంలో తెలివైనవాళ్లు, తెలివైనవాళ్లలాగే తేలిపోతూ ఉంటారు. కేవలం విపరీతంగా తెలివైన వాళ్లు మాత్రమే తమ తెలివిని దాచుకోగలరు. వీళ్ల తాము తెలివి తక్కువవారన్న భ్రాంతి, తెలివైనవాళ్ళకి కలిగిస్తారు. విశ్వనాథం తెలివి తక్కువవాడని, అమాయకుడని రావ్‌సింగ్ అనుకున్నాడు.

అయితే విశ్వనాథం జేరిన కొద్ది రోజుల్లోనే రావ్‌సింగ్‌లోని అసలు సరుకెంతో నకిలీ సరుకెంతో పోల్చుకున్నాడు. రావ్‌సింగ్ అసిస్టెంట్లు వ్రాసే ప్రతి రిపోర్టుని బ్రహ్మాండంగా ఉందని మెచ్చుకుని సంతకం పెడ్తాడని పోల్చుకున్నాడు విశ్వనాథం. దాని వల్ల రావ్‌సింగ్, అసిస్టెంట్ల ప్రేమాభిమానాలు సంపాదిస్తున్నట్టు పసిగట్టాడు

పులిచర్మం కప్పుకున్న ...

రామ్‌సింగ్‌కి తప్పొప్పులు తెలియవని, బాగా లేదని అంటే బాగేమిటో చెప్పాల్సి వస్తుంది కనుక అన్నీ బాగున్నాయంటున్నాడని విశ్వనాథం అర్థం చేసుకున్నాడు. అయితే అసిస్టెంట్లు నిజంగా అద్భుతమైన రిపోర్టులు వ్రాస్తూ ఉండటంచేత రామ్‌సింగ్ బండారం బయటపడలేదని కూడా గుర్తించాడు. అయితే తనదాకా రాకపోవటంచేత ఊరుకున్నాడు.

జోకులు అవతల వినేవాళ్ళ తాహతుని మించి వెయ్యరాదు' వేస్తే అవతలవాళ్లు అర్థం చేసుకోకపోగా అపార్థం చేసుకునే అవకాశం ఉంది. రామ్‌సింగ్ తను చాలా హాస్యప్రియుడిననుకుంటాడు. అయితే అతనికి హాస్యాన్ని అర్థం చేసుకోటంలో ఒక తాహతు ఉంది. విశ్వనాథం చేసిన పొరపాటు దాన్ని మించి జోకు వేయటం. ఒకసారి పార్టీలో మనుష్యులందరు హాస్యంగా ఉండటానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో దేవుడు కనిపిస్తే ఎవరేమి కోరుకుంటారన్న ప్రసక్తి వచ్చింది. ఆ సందర్భంలో పుసుక్కున విశ్వనాథం మర్చిపోయి 'నన్ను ప్రధానమంత్రిణి కొడుకుగా పుట్టించమని కోరుకుంటాను' అని అన్నాడు. రామ్‌సింగ్‌కి అది అర్థం కాలేదు. విశ్వనాథం, ఎల్లాగో అతని ఉద్దేశంలో తెలివి తక్కువవాడు. ఆ ధైర్యంతో 'చక్కగా ప్రధానమంత్రే అవాలని కోరుకోక, ఆ కోరికేమిటి? మా ఊళ్లో ఒకడు తను పెద్దయ్యాక పోలీసు ఉద్యోగం చేస్తానంటుండేవాడు. ఎందుకంటే వాడికి తెలిసిన పెద్ద ఉద్యోగం అదే...' అంటూ నవ్వేసాడు.

విశ్వనాథం నిజానికి ప్రధానమంత్రిణికుండే బాధ్యతలు ఏమీ లేకుండా ఆవిడకుండే వీళ్లన్నీ ఉండే ఆవిడ కొడుకుగా పుట్టాలన్నదే తన కోరిక అని తమాషాకి అన్నాడు. నెపోలియన్ కూతుళ్లు నెపోలియన్ కన్నా ఎక్కువ సుఖపడ్డారని అందరూ అనేమాట గుర్తుకువచ్చి అతను ఆమాట అన్నాడు. దానికి రామ్‌సింగ్, విశ్వనాథాన్ని పోలీసు కంటే పెద్ద ఉద్యోగం చేసిన వాడిని చూడనివాడితో పోల్చటం విశ్వనాథంకి కోపం వచ్చింది. రామ్‌సింగ్‌మీద పగపట్టాడు.

విశ్వనాథం, రామ్‌సింగ్ తోటిఉద్యోగుల మీద కాని ఖర్చు పెట్టడని, పెద్ద పెద్ద వాళ్లమీద మాత్రమే ఖర్చు పెడతాడని అంతకుక్రితమే అర్థం చేసుకున్నాడు. అందుకని ముందర మిగిలిన వాళ్లందర్ని పిక్నిక్‌కి బయల్దేర తీసాడు. అందులో ఒకడిని పిలిచి 'మేమందరం ఇక్కడికి నూరుమైళ్ల దూరంలో ఉన్న డామ్ దగ్గరకి పిక్నిక్‌కి వెళ్తున్నాం. మనిషికి 20 రూపాయలు అవుతుంది. మీరు, మీ భార్యాపిల్లలు రావాలని మా కోరిక' అంటూ రామ్‌సింగ్‌ని కూడా పిలవమని చెప్పాడు. ఆ మనిషి రామ్‌సింగ్‌కి రిపోర్టులు వ్రాయటంలో కుడిభుజం.

కుడిభుజం వెళ్లి రామ్‌సింగ్‌ని అడిగాడు. 'మా కారులో మా కుటుంబం వెళ్తే మాకింతకన్న చాలా చవక, కనుక రాను' అన్నాడు రామ్‌సింగ్. 'మరే' అన్నాడు కుడిభుజం.

'నీ మొహం' అన్నాడు విశ్వనాథం.

'ఎందుకు ?' అని అడిగాడు కుడిభుజం.

'పిక్నిక్‌లు లాభాలకోసం వెళ్తామా ! చవకగా వెళ్తామా ! అందరితోపాటు వెళ్తాము కాని. రామ్‌సింగ్ అసలు కారు బయటికి తియ్యకపోతే అంతా చవకేగదా ! నువ్వు ఆయన కంత గాడిదచాకిరి చేస్తావు కదా ! కనీసం ఆ విశ్వాసంతో అయినా వస్తానన్నాడా ? ఏ చీఫ్ ఇంజనీరో పిలిస్తే నూరు రూపాయలైనా వెళ్లడూ ! పైగా మరేనంటావ్' అంటూ దులిపి పారేసాడు విశ్వనాథం కుడిభుజాన్ని.

అల్లా అవకాశం వచ్చినప్పుడల్లా చాటునుంచి విశ్వనాథం రామ్‌సింగ్ అసలు స్వరూపం మిగిలిన కొలీగ్స్‌కి చూపిస్తూ వచ్చాడు. పాపం రామ్‌సింగ్‌కి తన వెనకాతల జరుగుతున్న గూడుపుఠాణి తెలియదు. అందుకని తన అసిస్టెంట్లు అంతా అమాయకులేనని నమ్మటం మానలేదు.

రాంసింగ్ ఆ డిపార్టుమెంటులో విశ్వనాథం జేరినప్పటినుంచి ఎక్కడ ట్యూబ్ వెల్స్ దింపితే నీళ్లు పడతాయో కూడా సలహాలిస్తూ వచ్చాడు. ఆ విషయం తెలిసి ఓ పెద్దవ్యాపారి రాంసింగ్‌ని సలహా కోరాడు. అతనికి ప్రపంచానికి దూరంగా ఓ విలాస మందిరం ఉంది. దానికి కావలసిన నీరు బళ్లమీద పదిమైళ్ల దూరంనుంచి జేరవేస్తారు. అయితే ఈ వ్యాపారికి కొత్తగా ఏర్పడ్డ ప్రియురాలికి ఈతలు కొట్టడం సరదా. అందుకని ఆ విలాస మందిరానికి అనుబంధంగా వో చిన్న స్విమ్మింగ్‌పూల్ కట్టించు కుందామని ముచ్చటపడ్డాడు. ఆ సందర్భంలోనే ఆ వ్యాపారి రామ్‌సింగ్‌ని సంప్రదించాడు.

రామ్‌సింగ్ విశ్వనాథాన్ని సంప్రదించాడు. విశ్వనాథం ఆ స్థలం అంతా పరీక్షించాడు. ఒకచుక్క నీరుపడే అవకాశం లేదు. అందుకని ఎక్కువడబ్బు ఆ వ్యాపారి ఖర్చుపెడ్తే నీరు పడుతుందని రిపోర్టు వ్రాసాడు. రామ్‌సింగ్ దాన్ని తనపేరుతో పంపాడు. ఆ వ్యాపారికి నల్లధనం చాలా ఉంది. ఖర్చు పెట్టాడు. కాని ఎంత ఖర్చుపెట్టినా నీళ్లు పడలేదు. దాంతో ఆ వ్యాపారి రామ్‌సింగ్ మీద భారీయెత్తున దుష్ప్రచారం మొదలుపెట్టాడు.

సరిగ్గా అదేసమయంలో విశ్వనాథం పురెక్కించటంవల్ల ఆఖరికి రాంసింగ్ కుడిభుజం కూడా వో మైన్సు విషయంలో తప్పు రిపోర్టు పంపించాడు. పెద్ద వ్యాపారి, పెద్ద ఎత్తున చేస్తున్న దుష్ప్రచార ఫలితంగా ఆ మైన్సు జనం మరో నిపుణుడి సలహాకూడా కోరారు క్షేమంకోసం. అతను రామ్‌సింగ్ పంపిన రిపోర్టు తప్పుల తడక అని, దాన్ని అమలులో పెట్టి ఉంటే చాలా నష్టం వచ్చేదని అన్నాడు. రామ్‌సింగ్ అసలురంగు ఆవిధంగా బయటపడింది.

నీతేమిటి ? గాడిద ఎట్టి పరిస్థితుల లోను అప్రమత్తతో ఉండాలి. అంతేగాని పొరపాటున కూడా నక్కజిత్తులకి లోబడి ఓండ్ర పెట్టరాదు. పెడ్తే రామ్‌సింగ్‌కి పట్టినగతే పడ్తుంది. లేకపోతే మరోనీతి ఆఫీసర్లు అసిస్టెంట్లని బాధ పెట్టరాదని.

రామ్‌సింగ్‌లాంటి వారిని పెద్దలుగా వెయ్యరాదన్న నీతి ఈ కథలో ఉందా ? ఇది పాఠకులు తేల్చాల్సిన ప్రశ్న.

(పైవారం : పెరటిచెట్టు కథ)


అందమైన
ప్రతి ముఖం వెనుక
ఒక రమ్యమైన
రహస్యం
ఉన్నది.
కానుక
లాక్టో-కేలమైన్ సీసాపై
గల ఫాయిల్ సీల్‌ను మాకు
పంపండి. మేము అప్పుడు మీకు
తనూజ యొక్క రంగుల పోస్టర్
మరియు మా ప్రత్యేకమైన
అలంకరణకు సంబంధించిన
చిన్న పుస్తకమును మీకు
పంపుతాము.
CROOKES
Lacto-Calamine
SOOTHING
REFRESHING
NON-GREASY
అందంగా ఉండాలనుకోవటం
మీ ఆశయం. మీ చర్మాన్ని
ఆ విధంగా ఉంచడం
క్రూక్స్ లాక్టో-కేలమైన్ పని.
క్రూక్స్
లాక్టో-కేలమైన్

సిమీ బ్యూటీ బులెటిన్

లేక

అందానికి చిట్కాలు

అందాల తార సిమీ అందానికి, ఫాషన్‌కి తగిన చిట్కాలు తెలుపుతుంది. వ్యక్తిగత మయిన ప్రశ్నలకి సమాధానాలు ఇవ్వలేనని తెలుపటానికి ఆమె చింతిస్తోంది! సాధారణంగా అందరికీ ఉపయోగంగా ఉండే ప్రశ్నలనే 'SIMI'S BEAUTY BULLETIN, Post Bag No. 7117, BOMBAY 400014 కి పంపవచ్చు.

✱ప్ర: నాకు పదేళ్ళ క్రితం పెళ్ళయింది. నలుగురు ముచ్చటయిన పిల్లలున్నారు. నేను మానసికంగాను శారీరకంగాను చాలా బలహీనంగా వుంటాను. ఇందుకు ఏమైనా మందుందా ?

జ: బహుశా మీకు విశ్రాంతి తీసుకోవడం అలవాటు వుండదనుకుంటాను. పిల్లలతోను ఇంటి పనులతోను మీకు తీరిక వుండి వుండదు. మీరు తప్పనిసరిగా విశ్రాంతి తీసుకోవాలి. ఎనిమిది గంటలు నిద్రపోండి భోజనం తరువాత కనీసం ఒక అరగంటయినా విశ్రాంతి తీసుకోండి. కనీసం మేను వాల్చినా చాలు. మాంసం, గ్రుడ్లు, వెన్న, పాలు, మల్టి విటమిన్ టాబ్లెట్లు తీసుకుంటూ వుండండి. ఇవి ఏమీ పని చెయ్యక పోతే మీ శరీరంలో ఏదో రుగ్మత వుందని తెలుసుకోండి. వెంటనే డాక్టర్ని సంప్రదించండి.

ప్ర: నా ముఖం మీద చిన్న చిన్న మచ్చలున్నాయి. అవి చూడ్డానికి అసహ్యంగా వుంటాయి. వాటిని తొలగించడం ఎలా?

జ: వారానికి ఒకసారి ముఖానికి మాస్క్ వేసుకోండి. మీగడతోను, సెనగ పిండితోనూ, ముఖం రుద్దుకుంటే కొంత ప్రయోజనం వుంటుంది. నూనె పదార్థాలు, వేపుళ్ళు తినడం తగ్గించండి. గిల్లడం గాని గోకటం గాని చెయ్యవద్దు. మరీ పెద్దవిగా అసహ్యంగా తయారవుతాయి.

ప్ర: నేను శాకాహారిని. ఎప్పుడూ సన్నంగానే వుండాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో చెపుతారా ?

జ: ఈ ఆహారం విషయంలో డాక్టర్ని అడగటమే మంచిది. మామూలుగా అయితే —తాజా కూరగాయలు, పళ్ళు, జున్ను, పాలు, పెరుగు లాంటివి తీసుకుంటే మంచిది. బంగాళాదుంపలు, బ్రెడ్, అన్నం ఎక్కువగా తినకూడదు. కేవలం తిండి విషయంలో నియమాలు పాటిస్తే చాలదు, రోజూ ఎక్సర్‌సైజ్ కూడా చేస్తూ వుండాలి

ప్ర: నా చేతులూ కాళ్లూ చాలా గట్టిగా వుంటాయి. నాజూకుగా వుండాలంటే ఏం చెయ్యాలి ?

జ: స్నానం చేసిన తరువాత చలువ రాతితో రుద్దుకోండి. నెమ్మదిగా రుద్దాలి. తర్వాత క్రీమ్‌తో గాని, నూనెతో గాని రుద్దితే. మృదువుగా అవుతాయి. గరుకు ప్రదేశాల్లో చెప్పులు లేకుండా నడవవద్దు, బూట్లు వేసుకోవడంలో జాగ్రత్త తీసుకోండి. ఇంటి పనులు చేసేప్పుడు చేతులకి 'గ్లోవ్స్' ధరించండి.



ప్ర: నాకు పదిహేను ఏళ్లు మాత్రమే. నా ఎత్తు 5 అడుగుల 5 అంగుళాలు. ఇంక ఎత్తు పెరగాలని లేదు. రక్షించండి.

జ: ఈ పెరుగుదలని నిరోధించడం ఎవరితరమూ కాదు. మీ పొడవును చూసుకుని గర్వించేలా అలవాటు చేసుకోండి. మన దేశంలో నిజమైన పొడవుగల స్త్రీలు చాలా తక్కువమంది వున్నారు. అందులో మీరూ ఒకరు అవుతారు. 14—15 వయసు మధ్య ఈ పెరుగుదల అధికంగా వుంటుంది. తర్వాత పెరగటం వుండదు అంచేత భయపడకండి.

ప్ర: నాకు చాలా మంచి వర్ఛస్సు వుంది. కాపాడుకోవడం ఎలా ?

జ: శుభ్రంగా వుండటమే ! రోజుకు నాలుగయిదుసార్లు ముఖం కడుగుకుంటూ వుండండి. పడుకోబోయే ముందు 'క్లీన్సింగ్ మిల్క్'తో ముఖం తుడుచుకోండి మంచి క్రీమ్‌ని వాడండి. నిద్రపోయే ముందు అసలు మేకప్ వుంచుకోవద్దు. ఆహారం తీసుకోవడంలో కూడా జాగ్రత్త వహించాలి. పళ్లు, పాలు ఎక్కువగా పుచ్చుకోండి. స్వీట్స్, నూనె పదార్థాలు తగ్గించండి. మీ సోయగం చెక్కు చెదరదు. ●

బొద్దుగా, విడివడని జంటలు

మేము విదేశము నుంచి రాగానే,
మాకు తగిన శిశు ఆహారం దొరకదేమోనని
మేము అనుకున్నాం.

అమూల్ స్ప్రే మాపై
విజయం పొందేవరకు



రూప రికార్డు రేటు చొప్పున పెరుగుతోంది. ఉమ ఆరోగ్య వంతమైన పోటీ పడుతోంది. బొద్దుగా, విడివడని జంట, వారు వెళ్లిన ప్రతి చోటా ప్రశంసలు పొందుతున్నారు.

ఈ జంటలకు చాలా విషయాల్లో సారూప్యం...అమూల్ స్ప్రే మరియు పెల్లుబికే మంచి ఆరోగ్యం.

మొట్టమొదటి వారం నుంచీ మీ పాపకు అమూల్ స్ప్రే ఆరంభించండి. సులభంగా జీర్ణమయ్యే అమూల్ స్ప్రే సంతులిత పోషకత్వాన్ని కల్పిస్తుంది. అవసరమైన విటమిన్లు మరియు ఖనిజములు. కావలసిన పెరుగుదల కోసం అధికమై, మెరుగైన నాణ్యతగల ప్రొటీన్. తల్లులు మరియు డాక్టర్లకు భారతదేశంలో సర్వాధిక విక్రయంగల అమూల్ స్ప్రేలో అట్టి విశ్వాసం గలిగియుండుటలో ఆశ్చర్యం లేదు.

అమూల్ స్ప్రే తల్లిపాలకు ఆదర్శవంతమైన ప్రత్యామ్నాయం.

కెయిరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్, గుజరాత్.

ASP/AS-23A


సినిమా



'మనువు—మనసు'లో రమణారెడ్డి, రేలంగి

అక్టోబరు ఆరున 'విశాలి'

దేవీ శంకర్ పిక్చర్స్ నిర్మించిన యీ చిత్రం ప్రసిద్ధ నవలా రచయిత్రి తమిరిశ జానకి విరచితమైన 'విశాలి' నవల ఆధారంగా నిర్మింపబడింది నవలను యథాతథంగా తీయడం జరిగింది 'విశాలి' పాత్ర ఎంత వుదాత్తమైనదో నవల చదివిన పాఠకులకు బాగా తెలిసుంటుంది అడుగడుగునా అవమానాలు, అపవాదులు ఎదుర్కొన్న 'విశాలి' పాత్రను ఊర్వశి నటించడంవల్ల చిత్రానికి ఏనుగంత బలం చేకూరింది ఆమె నట జీవితంలో మరొక అపురూపమైన పాత్ర యిది. ఈ చిత్రానికి ఆచార్య ఆత్రేయ రచయిత గావడంవల్ల, మాటలు గుండెల్ని కరిగించే విధంగా వున్నాయి ఈ చిత్రానికి ఎడిటరు అక్కినేని సంజీవి డైరెక్టరుకూడా గావడంవల్ల, యీ కథ మనోజ్ఞంగా వచ్చింది ఈ అభిప్రాయాలన్నీ సినిమా చూచినతర్వాత నాకు ఏర్పడినాయి



'విశాలి'లో కె. వి. చలం, విజయలలిత, శారద

పుహళేంది ప్రతిభ

'విశాలి' చిత్రంలో అందరికన్న ఎక్కువ పేరు నార్జించబోయేది సంగీత దర్శకుడయిన పుహళేంది ఆయన పాటలను ఎంత మధురంగా మలిచాడో, సరిగమల స్వరస్థాన్ని ఎంత చక్కగా చెప్పాడో పాటలు విన్నప్పుడుగాని విపులంగాదు ప్రతిపాట హిట్ అయ్యేవిధంగా బాణీలను సమకూర్చాడు వీరు మహదేవన్‌కి కుడిభుజం

అక్టోబరు ఆరున తారకరామ పిక్చర్స్ ద్వారా విడుదలయ్యే యీ చిత్రంలో కృష్ణంరాజు, శ్రీధర్, ధూళిపాళ, కె వి చలం, విజయలలిత, రమాప్రభ ప్రధాన పాత్రలను పోషించారు

ప్రత్యేకతవున్న పాత్రలు

పైన పేర్కొన్న నటీనటులందరి పాత్రలలో ప్రత్యేకత కనిపిస్తుంది కృష్ణంరాజులో కొత్త ఆకర్షణ కనిపిస్తుంది కొత్త నటుడు శ్రీధర్‌లో కొత్త మలుపును యీ చిత్రం తెస్తుంది నవ్వించే రమాప్రభ ఏడిపిస్తుంది విజయలలిత వెరిగుడ్‌గా నటించింది ఈ చిత్రం ఆంధ్రుల ఆడపడుచుల గుండెల్లో కరుణరసాన్ని చిందిస్తుంది. గుత్తికొండ గోపాలరావు సమర్పించు యీ చిత్రానికి కె రామమోహనరావు, వి అప్పారావు నిర్మాతలు

అక్టోబరులో 'మంచివాడు'

వీనస్ కంబైన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన 'మంచివాడు' నవయుగద్వారా అక్టోబరులో విడుదలవుతుంది హీరో నాగేశ్వరరావు కొత్త తరహా పాత్రను పోషించిన యీ చిత్రంలో వాణిశ్రీ, కాంచన, రమాప్రభ, సత్యనారాయణ, పద్మనాభం, రాజబాబు ముఖ్య భూమికలను ధరించారు ఈ చిత్రానికి ఆత్రేయ రచనను, మహదేవన్ సంగీతాన్ని, సెల్వరాజ్ ఛాయను నిర్వహించారు 'విక్టరీ' మధుసూదనరావు దర్శకత్వం నెరపిన యీ చిత్రాన్ని టి. గోవిందరాజన్ నిర్మించారు.

వింత కథ

ఎలాంటి చిత్రం తీస్తే బాగుంటుంది? అనేది పెద్ద సమస్య అయింది నేడు.

సెంటిమెంటల్‌గా తీయడమా లేక సస్పెన్సుతో కూడుకొన్న చిత్రం నిర్మించడమా? లేక హాస్యప్రధానంగా తీయడమా? అన్ని రసాలను సమపాళ్ళలో మేళవించి తీయడమా? ఎవరికి తోచిన విధంగా వాళ్ళు చిత్రాలు నిర్మిస్తూ వున్నారు కొన్ని విజయాన్ని సాధిస్తున్నాయి కొన్ని అపజయాన్ని ఎదుర్కొంటున్నాయి

ఏదో కొత్తదనం చూపించాలి, ప్రేక్షకుల ప్రశంసలు అందుకోవాలి అని కొంతమంది నిర్మాతలు ప్రయత్నించకపోవడం లేదు అలాంటివారిలో వి చక్రధరరావు ఒకరు ఇద్దరు ప్రేమికుల వింత కలయికను, వింత వివాహాన్ని, వింత సాంసారిక జీవితాన్ని మూలకథగా--'వింతకథ' అన్న చిత్రాన్ని నిర్మిస్తున్నారు మళయాళంలో 'పునర్జన్మం' పేరిట విజయఢంకా మ్రోగించిన చిత్రంయొక్క తెలుగు రూపమే 'వింతకథ' చిత్రం

కృష్ణ, వాణిశ్రీ నాయక, నాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి మాటలను ముళ్ళపూడి, సంగీతాన్ని పుహళేంది, కెమెరాను కె యస్ ప్రసాద్, కళను కళాధర్, కూర్పును కోటగిరి గోపాలరావు సమకూర్చారు

వాణిశ్రీ, శకుంతలగా కనిపించడం ఈ చిత్రంలో ఒక ప్రత్యేక ఆకర్షణ రాజశ్రీ విడుదలచేసే ఈ చిత్రానికి వి యస్ బోస్ దర్శకుడు మొదటి ప్రయత్నాన్ని ఎలా వుపయోగించుకుంటాడో వేచి చూద్దాం



మదరాసులో జరిగిన 'శారద' శతదినోత్సవసభలో ఒకదృశ్యం
(—ఫోటో ఎం ఏ మోహనరావు

ఇదా లోకం

పరమార్థం కోసం పాటుపడుతున్నామంటూ, స్వార్థంతో స్వయంలాభాలు చూచుకొనే రోజులివి విజ్ఞానం పెరగడంతో పాటు అజ్ఞానంకూడా పెరుగుతోన్న రోజులివి పెదవిపై ఒకటి, ప్రేగులో ఒకటి దాచుకొని, దోచుకొనే రోజులివి అసత్యం నడివీధిలో నాట్యం చేస్తున్న రోజులివి మంచికి మశూచి అంటుకొనే రోజులివి

ప్రస్తుతం లోకంలో జరుగుతున్న వింతలు, విపరీతాలను సోదాహరణంగా వివరిస్తూ నిర్మింపబడిన చిత్రమే సమతచిత్ర వారి 'ఇదాలోకం' షూటింగు ముగిసి, జనావళి ముందుకు రావడానికి ముస్తాబు అవుతుంది

చిత్ర నిర్వహణను, కథను చటర్జీ చేసారు మాటలను ఆదివిష్ణు, కెమెరాను సుఖదేవ్, కూర్పును అంకిరెడ్డి, కళను కుదరవల్లి నాగేశ్వరరావు నిర్వహించిన ఈ చిత్రానికి కె యస్ ప్రకాశరావు దర్శకుడు

లక్ష్మి ఫిలిమ్స్ ద్వారా విడుదలకానున్న ఈ చిత్రాన్ని వి ఆర్ యాచేంద్ర, పి భలేరావులు నిర్మించారు శోభన్‌బాబు, నాగభూషణం, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, రావుగోపాలరావు, పి వెంకటేశ్వరరావు, శారద, ఆరతి, సుమ ముఖ్య పాత్రలను పోషించారు

కొత్త కాపురం

ప్రసన్న లక్ష్మి పిక్చర్స్ నిర్మించబోయే చిత్రమిది ఈ చిత్రానికి బొల్లిముంత శివరామకృష్ణయ్య రచనను, మహదేవన్ సంగీతాన్ని, మహేశ్వరరావు కూర్పును నిర్వ



'ఇంటిదొంగలు'లో జమున

హిస్టారు సినిమా అనుకరణ+దర్శకత్వంను పి చంద్రశేఖరరెడ్డి చేపట్టారు.

సినిమా

కథ ఎవరిది?

'కొత్త కాపురం' కథను కళ్యాణీ జగన్నాథ్ వ్రాశారు ఈమె దర్శకుడు జగన్నాథ్‌గారి సతీమణి ఎన్నో కథలను వ్రాసియున్నారు

నటీనటులు

ఈ చిత్రంలో కృష్ణ, రంగారావు, రాజబాబు, అల్లు రామలింగయ్య, చంద్రకళ, సూర్యకాంతం, రమాప్రభ ప్రధాన పాత్రధారులు

అక్టోబరులో ఆరంభం

'కొత్త కాపురం' చిత్రం షూటింగు అక్టోబరులో ఆరంభం అవుతుంది పాటల రికార్డింగు సెప్టెంబరులో పూర్తి చెయ్యాలన్న తలంపు నిర్మాతకు వున్నట్టుంది ఇంతకీ నిర్మాత పేరు చెప్పాలిగా వెంకటరత్నంగారు

ఇతివృత్తం

'కొత్త కాపురం' కథ రంగారావు, కృష్ణ, చంద్రకళ, సూర్యకాంతం పాత్రల చుట్టూ తిరుగుతుంది అనాథను చేరదీసిన వ్యక్తిగా రంగారావు, అనాథగావచ్చి యింటిని చక్కదిద్దిన వుత్తముడిగా కృష్ణ నటిస్తారు

దర్శకుని ప్రతిభ

ఇటీవల ఆంధ్రదేశం పర్యటించి వచ్చారు పర్యటన సలిపినప్పుడు నాకు ఎక్కువగా వినిపించినది దర్శకుడు విశ్వనాథ్‌గారినిగూర్చే ఆయనకు ప్రజలలోవున్న పాపులారిటీని వ్రాయాలంటే ఒక గ్రంథమే అవుతుంది 'శారద' చిత్రం అశేష ఆంధ్ర ప్రజలకు నచ్చడానికి దర్శకుని ప్రతిభే కారణము అంటున్నారు ప్రేక్షకులు చిత్రం ఆద్యంతం రక్తి కట్టించారు ఆయన అంటున్నారు 'శారద' చిత్రాన్ని మరచిపోకముందే 'నేరము—శిక్ష' విడుదలైంది అదీ ప్రజాదరణ పొందింది హీరో కృష్ణచేత యింత గొప్పగా చేయించిన వ్యక్తి విశ్వనాథ్‌గారొక్కరే అంటున్నారు జనం దర్శకునికి యింతపేరు రావడం యిటీవలకాలంలో యిదే ప్రథమం లోగడ స్వర్గీయ కె వి రెడ్డికి, తర్వాత బి. ఎన్ రెడ్డి, ఆదుర్తిగార్లకు యిప్పుడు విశ్వనాథ్‌కి వచ్చినంత పేరు వుండేది

విశ్వనాథ్‌నుగూర్చి...


ఉన్న నిజాన్నిరాస్తే, డబ్బాకొడుతున్నానని యితరులు అనవచ్చు ఎవరు ఏమనుకొన్నా ఆయనకున్న సుగుణాన్ని వ్రాయవలసిన ధర్మం నాపై వుంది కథను చర్చించడం అయితేనేమి సంగీతం సమకూర్చే సమయంలో అయితేనేమి, ఆర్టిస్టులు నటించునప్పుడయితేనేమి విశ్వనాథ్‌గారు తమకు కావలసిన రిజల్టు వచ్చేంతవరకు విసుగుపడరు విరామం తీసుకోరు

ఒకే చిత్రంలో ముగ్గురు హీరోలు


హీరో కృష్ణ ఏం చేసినా, అదొక కొత్త రికార్డును సృష్టిస్తుంది ఆయన నిర్మించిన మొగల్—ఈ—అజమ్ (దేవుడు చేసిన మనుషులు), తెలుగు చిత్రరంగంలో నూతన అధ్యాయాన్ని ఏర్పరచింది ఆంధ్రా మార్కెట్టు చాలా చిన్నది రిస్కు చేసి పెద్ద చిత్రం నిర్మిస్తే డబ్బురాదు అన్న అభిప్రాయం వున్నవాళ్లకు అదేమీకాదు—పిక్చరు బాగుంటే ఎంతయినా వసూలు చేస్తుంది అని 'దే చే మ' ఋజువు చేసింది

ఇప్పుడు కృష్ణ మరొక మెట్టు ముందుకు వెళ్లదలిచారు తన దగ్గర ముగ్గురు హీరోలకు ప్రాధాన్యత వున్న కథ వుందట ఆ మూడు పాత్రలను రామారావు, శోభన్, కృష్ణ పోషిస్తే బాగుంటుంది అన్న తలంపు ఆయనకు వచ్చింది. తన ప్లాను ప్రకారం అన్నీ సమకూరగలవన్న నమ్మకం ఆయనకుంది ఆ చిత్రానికి 'అన్నదమ్ముల కథ' అని పేరు పెట్టనున్నట్టు హీరో కృష్ణ చెప్పారు

ఇటీవల జరిగిన 'జీవన తరంగాలు' శత దినోత్సవ సందర్భంలో శోభన్‌బాబు తన మిత్రుడు కృష్ణను గూర్చి ఎంతో గొప్పగా మాట్లాడిన విషయం అందరికీ తెలిసినదే ఆయనతో కలిసి నటించడానికి ఎలాంటి అభ్యంతరము లేదు అని కూడా అదే సభలో ఆయన పేర్కొన్నారు.



'వాడేవీడు'లో మంజుల, రామారావు, నాగభూషణం



సింథాల్
ఇచ్చే వాగ్దానం...
సంపూర్ణ లావణ్య పోషణ
నిత్య నూతన సౌరభం
సార్థక దుర్గంధ నివార్య రక్షణ
CINTHOL
...నిలబెట్టుకో కలిగింది సింథాల్ ఒక్కటే
CINTHOL
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
CINTHOL
సింథాల్ ఒక్కటే జి-11 కలిగియున్న సబ్బు.
ఈ అద్భుతమైన క్రిమి సంహారక పదార్థము, శరీర
దుర్గంధమును, చర్మ లోపములను కలిగించు
క్రిములను రూపుమాపుతుంది. ఈ విధంగా సింథాల్
మీ లావణ్యమును నిష్కళంకముగా వుంచి,
మిమ్ము రోజంతా తాజాగా వుంచుతుంది.

గాబట్టి హీరో కృష్ణ చిత్రంలో హీరో శోభన్ నటించగలరని మనం నమ్మవచ్చు.

నటనలో ఎంత మార్పు!

అనుభవం పరిపక్వతను ప్రసాదిస్తుంది అంటారు పెద్దలు నిజమే మరి హీరో కృష్ణ గత రెండు, మూడు మాసాలలో విడుదలైన 'నేరము—శిక్ష, దేవుడు చేసిన మనుషులు' చిత్రాలలో ఎంత హుందాగా నటించారు ముఖ్యంగా 'నేరము—శిక్ష'లో పిచ్చివాడి వేషంలో ఆయన సుపర్బ్‌గా నటించారు గత ఏడు విడుదలైన ఆయన చిత్రాలకు, ఈ ఏడు వచ్చే చిత్రాలకు నేలకు, నింగికి వున్న వ్యత్యాసం కనిపిస్తుంది నటనలో మెచూరిటీ వచ్చింది ఈ సంవత్సరం విడుదల కానున్న చిత్రాలన్నీ ఆయన అంతస్తును, ప్రేక్షకబలాన్ని పెంచేవిగా వుంటాయి అన్నిటా వెరైటీ పాత్రలను పోషించారు 'వింత కథ'లో ప్రొఫెసర్ పాత్ర 'మమత'లో డాక్టరు పాత్ర 'మాయదారి మల్లిగాడు' లో మొరటు వేషం 'పసిహృదయాలు'లో త్యాగధనుడి భూమిక - శ్రీ వాణి కంబైన్స్‌లో గ్రామ సేవకుడు 'మనుషులు—మట్టిబొమ్మలు'లో వుదాత్తనాయకుడు ఇలా - వ్రాసుకుంటూ పోతే, ప్రతి పాత్రనుగూర్చి ఒక పుట వివరించవలసి వస్తుంది.

ఒప్పుకొన్న చిత్రాలు

'రాధమ్మపెళ్లి'లో శారదతో, 'సంసార నౌక'లో ఊర్వశితో, భవానీ ఆర్ట్ పిక్చర్స్‌లో ఆమెతో నటిస్తున్నారు. మొదటిదానికి నారాయణరావు, రెండవదానికి సి ఎస్ రావ్, మూడవదానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకులు

'వింత కథ'లో వాణిశ్రీ, 'గంగ—మంగ'లో వాణిశ్రీ, లక్ష్మి చిత్రలో వాణిశ్రీతో కృష్ణ నటిస్తున్నారు మొదటి దానిని వి ఎస్ బోసు, రెండవ దానిని వి రామచంద్రరావు, మూడవదానిని కె ఎస్ ప్రకాశరావు డైరెక్టు చేస్తున్నారు

'మనుషులు-మట్టిబొమ్మలు'లో జమున, శ్రీ వాణి కంబైన్స్‌లో జమున, 'పసిహృదయాలు'లో జమున కృష్ణకు నాయిక మొదటిదానికి భాస్కర్, రెండవదానికి పి చంద్రశేఖరరెడ్డి, మూడవదానికి మల్లికార్జునరావు దర్శకులు 'మాయదారి మల్లిగాడు'లో మంజులతో నటించారు ఈ చిత్రానికి ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు పరిశ్రమలోవున్న దర్శకులందరివద్ద నటిస్తున్న ఏకైక నటుడు మన కృష్ణ 'మీనా'లో విజయనిర్మల నాయకి ఆమె దర్శకురాలు అనిల్ ఆర్ట్స్‌లో విజయనిర్మలతో నాయకుడిగా నటిస్తున్నారు ఈ చిత్రానికి తాతినేని ప్రకాశరావు దర్శకుడు

కలర్ కథానాయకుడు!

మన శోభన్‌బాబును ముమ్ముందు నలుపు—తెలుపు చిత్రాలలో చూడడం వీలుపడదేమో అనిపిస్తుంది ఎందుకంటే, ఆయన ప్రస్తుతం అంగీకరించిన చిత్రాలన్నీ కలర్‌లో నిర్మిత మవుతున్నాయి 'మైనరు బాబు, ఇదా లోకం' తప్ప మిగతావన్నీ కలర్ యోగానికి నోచుకొన్నవిగా వున్నాయి అన్నీ కలర్ చిత్రాలే గాబట్టి, శోభన్‌బాబును కలర్ కథానాయకుడు అని సంబోధిస్తున్నాను

జెమినీ పిక్చర్స్!

'ఆరాధన' తెలుగు చిత్రం వాణిశ్రీ, లత నాయికలు. ఎస్ ఎస్. బాలన్ దర్శకుడు ఈస్ట్‌మన్ కలర్ చిత్రం. శోభన్ ద్విపాత్రాభినయం

పల్లవి ప్రొడక్షన్స్

'అందరూ దొంగలే' పంచ రంగుల చిత్రం జగపతి రాజేంద్రప్రసాద్ దర్శకుడు. రంగారావు, నాగభూషణం, లక్ష్మి సహ నటీ నటులు.



'అందాలరాముడు'లో నాగేశ్వరరావు, లత.

కౌముదీ పిక్చర్స్!

'కోడె నాగు'. ఎం. ఎస్. రెడ్డి నిర్మిస్తున్న రంగుల స్వప్నం. లక్ష్మి, చంద్రకళ నాయికలు. కె. ఎస్. ప్రకాశరావు దర్శకుడు.

మధు మూవీస్!

విక్టరీ మధుసూదనరావు స్వంత చిత్రం. కలర్ మేకింగ్. కాంచన నాయిక. వీరి 'కల్యాణ మంటపం'లో కూడా శోభన్, కాంచన ప్రధాన పాత్రధారులు. వి. మధుసూదనరావు దర్శకత్వం.

రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్!

'డాక్టర్ బాబు' లెనిన్‌బాబు దర్శకుడు. జయలలితతో మొదటిసారి నాయకత్వం. ఈస్ట్‌మన్ కలర్ చిత్రం. రంగారావు, గుమ్మడి ప్రధాన పాత్రధారులు

శ్రీ బాలాజీ చిత్ర!

'ఖైదీ బాబాయ్'. ఇది కూడా కలర్ చిత్రమే. ఎడిటరు కృష్ణ యీ చిత్రాన్ని డైరెక్ట్ చేశారు. వాణిశ్రీ నాయిక. 'షావుకారు' జానకి, జగ్గయ్య ముఖ్య తారాగణం.

రాజేంద్ర ఆర్ట్ ప్రొడక్షన్స్!

నందమూరి సాంబశివరావు నిర్మించే పంచరంగుల చిత్రం. కె. విశ్వనాథ్ దర్శకత్వం.

పైన చెప్పినవి గాక శ్రీలక్ష్మి ప్రొడక్షన్స్, మమతా కంబైన్స్, సురేష్ మూవీస్, ఏ వి. ఎమ్. ప్రొడక్షన్స్ నిర్మించనున్న కలర్ చిత్రాలన్నిట్లో శోభన్ నాయకుడు.

హిట్లర్‌గా గుమ్మడి!

క్యారెక్టర్ నటుడు అని కొందరినే అంటాము. అందరినీ అలా అంటే ఆ పదానికి వున్న గొప్పదనం పోతుంది. మన తెలుగు సినిమారంగం గర్వించదగిన క్యారెక్టర్ నటులలో గుమ్మడి ఒకరు. వైవిధ్య వేషాలను వేసి, విశిష్టమైన వ్యత్యాసాన్ని నటనలో చూపెట్టే కొద్దిమంది సహజ నటులలో వీరు ఒకరు. ఇప్పటివరకు ఆయన ధరించిన ఏ పాత్రనయినా తీసుకోండి. ఎందులోనూ ఆయన నెగ్గారు గాని తగ్గలేదు. అలాంటి గుమ్మడికి హిట్లర్ వేషాన్ని యిచ్చారు దాసరి నారాయణరావు 'సంసారం—సాగరం' చిత్రంలో.

సినిమా

హిట్లర్ అంటే చరిత్రకు సంబంధించిన దుష్టుడు అనుకునేరు సుమా హిట్లర్ మీసం, క్రాపు వున్న ఒక వింత వేషం ఆయనది ఒక ఫ్యాక్టరీకి యజమాని న్యాయ, ధర్మాలకు ప్రతిరూపం ఆయన పెండ్లి మాట అంటే మంట ఆయనకు· ఒకరకంగా యిది కామెడీ వేషం గెటప్ చూస్తేనే నవ్వు వస్తుంది ఆయన నటించినప్పుడు మరెంత నవ్వు పుట్టుకొస్తుందో ఈ హిట్లర్ పాత్ర ఆయన నట జీవితంలో కొత్త పేరును తెస్తుంది సున్నితమైన హాస్యాన్ని గుమ్మడి ఎంత చక్కగా అందివ్వగలరో యీ 'సంసారం—సాగరం' హిట్లర్ వివరిస్తాడు

అగ్ని పర్వతం

బాక్సాఫీస్ సూత్రాలు బాగా తెలిసిన విశ్వశాంతి విశ్వేశ్వరరావుగారు రాసిన కథ యిది మకుటాన్నిబట్టి ఆలోచిస్తే, యిదొక గుండెల్ని కరిగించే బరువైన కథగా స్ఫురిస్తుంది ఈస్ట్మన్ కలర్‌లో నిర్మించబడే యీ చిత్రంలో 'నటరత్న' నాయకుడు

తీర్పు

విశ్వశాంతి విశ్వేశ్వరరావుగారి మరొక సృష్టి యీ 'తీర్పు' కథ 'ఇట్ యీజ్ ఎ క్లాష్ బిట్వీన్ ఇన్నోసెన్స్ అండ్ ఇంటలిజెన్స్' అన్నారు కథయొక్క ముఖ్య అంశాన్ని వివరించిన విశ్వేశ్వరరావు

కంచు కాగడా


'కంచుకోట' చిత్రం ఆ రోజుల్లో రికార్డ్ కలెక్షన్సు తెచ్చిపెట్టింది విశ్వశాంతి పతాకాన్ని గగనవీధుల్లో ఎగరవేసిన చిత్రం 'కంచుకోట' ఇప్పుడు 'కంచు కాగడా'ను ఆదే సంస్థ నిర్మించ తలపెట్టింది

దర్శకుని కథ

బాక్సాఫీస్ దర్శకుడు కె ఎస్. ప్రకాశరావుగారి కథను లక్ష్మి చిత్ర నిర్మాతలు ఏకాంబరం, సాంబశివరావులు కొన్నారు దర్శకుని కథకు గొల్లపూడి మాటలను వ్రాశారు సినిమా అనుకరణ + దర్శకత్వంను కె ఎస్ ప్రకాశరావు నిర్వహిస్తున్నారు

కృష్ణ–వాణిశ్రీ

లక్ష్మిచిత్ర నిర్మిస్తున్న తొలి చిత్రంలో వాణిశ్రీ, కృష్ణ నాయికా, నాయకులుగా నటిస్తున్నారు సహాయ పాత్రలను సత్యనారాయణ, రాజబాబు, రావుగోపాలరావు, చంద్రమోహన్, రమాప్రభ, నిర్మల పోషిస్తారు. ఈ చిత్రానికి చక్రవర్తి సంగీతాన్ని, శ్రీకాంత్ ఛాయను, మోహన కళను, బి గోపాలరావు కూర్పును చేపట్టారు ఈ చిత్రం షూటింగు అక్టోబరులో ఆరంభమవుతుంది



'మంచివాడు'లో నాగేశ్వరరావు, వాణిశ్రీ

'శారద'కు న్యాయమూర్తి ప్రశంస

అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైజెస్ వారి 'శారద' ఏడు కేంద్రాలలో నూరు రోజులు విజయవంతంగా ప్రదర్శింపబడింది శతదినోత్సవ సభను ఆగస్టు 19 న స్థానిక అశోకా హోటలులో ఏర్పాటు చేశారు సభకు మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ రామప్రసాదరావు అధ్యక్షత వహించారు 'శారద' లాంటి మంచి చిత్రం యిటీవల కాలంలో రాలేదేమో అన్నారు దర్శకుడు విశ్వనాథ్ ప్రతిభను, కొన్ని సన్నివేశాలను గుర్తుచేస్తూ ప్రశంసించారు శారద అద్భుతంగా నటించింది అన్నారు నిరక్షరాస్యత నిర్మూలనకు యిలాటి చిత్రం దోహదకారి అవుతుంది అన్నారు

'శారద' చిత్రంలో పాల్గొన్న నటీ నటులకు నట శిరోమణి సావిత్రి షీల్డులను బహూకరించారు శ్రీయుతులు శోభన్, శారద, చక్రవర్తి, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రావుగోపాలరావు, ఆరుద్ర, దాశరథి వుచితరీతిన ప్రసంగించారు డాక్టర్ నారాయణరెడ్డి యీ పండుగను ప్రత్యేక పద్ధతిలో నడిపించారు దర్శకుడు విశ్వనాథ్ నిర్మాత లిచ్చిన 'ఫ్రీడమ్'ను వివరించారు. రామప్రసాదరావుగారి ఆశీర్వాదాలు తనకు మరింత ప్రోత్సాహాన్ని యిస్తాయి అన్నారు. 'శారద' లాంటి వుత్తమ చిత్రాన్ని నిర్మించిన రాఘవరావు, క్రాంతికుమార్ గార్లను అందరూ అభినందించారు

విశ్వేశ్వరరావు ప్రపంచ పర్యటన

చెయ్యడానికి నిర్ణయించారు. ఇది జాలీ ట్రిప్ కాదు విదేశాలలో మన చిత్రాలకు మార్కెట్లు ఏర్పరచే ప్రయత్నాలను చెయ్యడానికి యీ పయనాన్ని ప్లాను చేశారు. జపాన్, కొరియా, అమెరికా, ఇంగ్లండ్ మున్నగు దేశాలను పర్యటిస్తారు.

'దేశోద్ధారకులు'కు అమెరికన్ల ప్రశంస

విశ్వశాంతి విశ్వేశ్వరరావుగారి బాక్సాఫీస్ చిత్రం 'దేశోద్ధారకులు' (కలర్) ప్రింటును, యిటీవల ఢిల్లీలో కొందరు అమెరికన్లు చూశారు. చిత్రం అసాధారణంగా వుంది అన్నారు. 'స్వాగతం, సుస్వాగతం, వీణ పాట' అను ఎంతగానో మెచ్చుకొన్నారు. టి. వి.కి యిమ్మని కోరారు కూడా. చిత్రాన్ని ఎడిట్ చేసి, సబ్ టైటిల్సు జోడించి విదేశాలకు పంపడానికి నిర్ణయించారు, విశ్వేశ్వరరావు గారు,

నటరత్నకు మంజుల విందు

స్ఫురద్రూపి రామారావును గాఢంగా ప్రేమించింది మంజుల. అతడి లేని జీవితం వ్యర్థం అన్న నిర్ణయానికి వచ్చింది. తన ప్రియుడ్ని యింటికి ఆహ్వానించింది. ప్రియురాలి ఆహ్వానాన్ని మన్నించాడు 'నటరత్న' రామారావు. ప్రేయసీ ప్రియుల సంతోష సంబరాన్ని చూచిన మంజుల తండ్రి నాగభూషణం ఏడుపుమొఖం పెట్టాడు.

'అదేమిటండీ, ఏడుపుముఖం పెట్టారు?' అన్నారు రామారావు. 'అబ్బే ఏడుపా? కాదు. కాదు. ఆనందం. మీవంటి మహాత్ములు దయచేసి మా యిల్లు పావనం చేశారని పరమానందం' అన్నాడు నాగభూషణం. 'నేను రావడం మీకు యిష్టం లేనట్లుంది. వెళతా లెండి' అంటూ రామారావు నిష్క్రమించబోతారు. 'వారికి కోపం వచ్చినట్లుంది' అంటూ మంజుల నసిగింది. 'అబ్బే, అది కోపం లేదమ్మా. దాన్ని అలక అంటారు, అని కూతురిని సముదాయించాడు నాగభూషణం. 'అప్పుడప్పుడేం కర్మ. ఉదయం

సినిమా

సాయంత్రం కూడా వస్తాను, రమ్మంటే' అంటూ వెళ్ళబోయారు రామారావు

'అంతేనా రాత్రుళ్ళు కూడా వస్తారా?' అని ప్రశ్నించాడు నాగభూషణం 'అప్పుడే రాత్రుళ్ళు ఎందుకు లెండి వస్తా' నంటూ వెళ్ళిపోతారు రామారావు 'కట్' అన్నారు దర్శకుడు యోగానంద్. ఈ చిలిపి దృశ్యం శ్రీ గౌతమ్ పిక్చర్స్ వారి 'వాడే—వీడు'లో కవిపిస్తుంది ఈ చిత్రాన్ని రామబ్రహ్మం గారు నిర్మించారు. కథ, మాటలు, సినిమా అనుకరణను డి వి. నరసరాజు రచించారు

సంగీతం సాహిత్యం

'వాడే—వీడు' చిత్రంలో డి వి నరసరాజుగారి సాహిత్యం, సత్యం సంగీతం పోటాపోటీగా వ్యవహరించాయి ఈ చిత్రంలో ఎన్టీ ఆర్ చాలా అందంగా వున్నారు హుషారుగా నటించారు. ఆంధ్రుల అభిమాన నటులందరూ యీ చిత్రంలో వున్నారు మంచి కథలను మెచ్చుకునే ప్రేక్షకులకు యీ చిత్రం నచ్చుతుంది

ఇంటి దొంగలు

కడుపుబ్బ నవ్వడానికి, మూడుగంటలసేపు ముచ్చటగా థియేటరులో కూచుని కాలక్షేపం చెయ్యడానికి 'ఇంటి దొంగలు' చిత్రం రూపొందించబడింది, కథ, మాటలను భమిడిపాటి వ్రాశారు కె హేమాంబరధర రావు దర్శకుడు ఈ చిత్రంలో జమున, కృష్ణంరాజు, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, నిర్మల, పుష్పకుమారి, విజయలక్ష్మి ముఖ్య పాత్రధారులు 'నేను దెయ్యాన్ని కాదురోయ్, నేను భూతాన్ని కాదురోయ్, అసలు సిసలైన ఆడదాన్ని రోయ్' అంటూ జమున చేసిన తాండవం యీ చిత్రంలోని ప్రత్యేకత. పూర్ణా విడుదల

ఆనాటి జంట

ఒకప్పుడు రేలంగి, రమణారెడ్డిగార్ల జంట ప్రేక్షకుల్ని గిలిగింతలు పెట్టేది. వాళ్ళకి వయస్సు పెరిగినా, ప్రేక్షకుల మనస్సులో యింకా చెరగని స్థానం వుంది ప్రజలకు అభిమాన పాత్రమైన రేలంగి, రమణారెడ్డిగార్లచేత వింత వేషాలను వేయించారు, దర్శకుడు చిన్నపరెడ్డి 'మనువు—మనసు' చిత్రంలో

ఏమిటా వింత ?

గోళీలాడటం, దారిన పోయేవారిని ఏడిపించటం వీరిద్దరికీ సరదా ఇరువురిదీ ఒకే మాట, ఒకే బాట

ఆడపిల్ల కనపడితే పురకలుతీసే సభాపతిగా రేలంగి, స్నేహితుని చేష్టలకు నెత్తి బాదుకునే రంగయ్యగా రమణారెడ్డి నటించారు 'మనువు — మనసు' కథ ప్రకాష్, చంద్రకళ, విజయలలిత పాత్రల చుట్టూ నడుస్తుంది కథను చిన్నపరెడ్డి వ్రాయ, మాటలను గోపీ రచించారు తారకరామ విడుదలచేసే యీ చిత్రాన్ని పి. త్రినాధరావు నిర్మించారు.



'వింతకథ'లో వాణిశ్రీ.



నటుడు రామకృష్ణ

(చిత్రకారుడు శ్రీ వి ఆర్ రమేశ్)

జగపతి పిక్చర్స్

ఇప్పటికి ఎన్నో మంచి చిత్రాలను నిర్మించి, ప్రజల మంచి మనస్సుకు పాత్రమైన సంస్థ యిది

బంగారు బొమ్మలు

విదేశాలలో కొంత చిత్రాన్ని నిర్మించ దలచినట్టు దర్శక, నిర్మాత వి బి రాజేంద్ర ప్రసాద్ చెప్పారు కథను ఆయనే వ్రాశారు

నాగేశ్వరరావు-మంజుల

నటసామ్రాట్ నాగేశ్వరరావుతో మంజుల కథానాయికగా నటించడం యిందులోని విశేషం మంజుల జగపతి సంస్థలో నటించడం ఆమె భావి నట జీవితానికి కొత్త వెలుగును ప్రసాదిస్తుంది ఫిబ్రవరిలో షూటింగు ఆరంభమయ్యే యీ చిత్రానికి వి బి రాజేంద్రప్రసాద్ దర్శకుడు లక్ష్మి విడుదల.

—శ్రీనివాస్

ఒకే ఆశయంతో, ఒకే ఆదర్శంతో
మూడు మార్గాలలో నడచిన
ముగ్గురు మహత్తర స్త్రీమూర్తుల అపూర్వ గాథ!



స్త్రీకి శీలం ముఖ్యమా ?
మాంగల్యం ముఖ్యమా ?



భార్య భర్త అడుగులకు మడుగు
లొత్తాలా ? అపమార్గాన పోతు
న్నప్పుడు ఎదిరించి సరిదిద్దాలా ?



కట్టుకున్న భర్త సుఖం కోసం
ఆడది ఎంతవరకు తెగిస్తుంది ?

సామాన్యుడికి న్యాయం
అందుబాటులో లేకపోవడానికి
బాధ్యు లెవరు ?

నేటి సమాజానికి
ప్రతిబింబమే ...

జయప్రద ఆర్ట్ పిక్చర్స్

గాంధీ పుట్టిన దేశం




నిర్మాత :
Dr. ప్రభాకర రెడ్డి
M.B.B.S.

స్క్రీన్ ప్లే—దర్శకత్వం :
పి. లక్ష్మీదీపక్

మాటలు :
ముద్దిపట్ల సూరి

సంగీతం :
ఎస్. పి. కోదండపాణి



పూర్ణా రిలీజ్

వారఫలం

21-9-1973 శుక్రవారం మొదలు 27-9-1973 గురువారం వరకు

మేషం:—అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

వృషభం:—వ్యాపారవిస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు— సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

మిధునం:—రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వారం ఆఖరులో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కర్కాటకం:— వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

సింహం:—అనవసరమైన శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సాటివారిలో గౌరవం బాగుంటుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

కన్య:— వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారంమధ్యలో చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి.

స్త్రీలకు— నూతన విషయాలను తెల్సుకొంటారు. అధికవ్యయం జరుగుతుంది.

తుల:—అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

వృశ్చికం:—వ్యాపారంలో అనుకూల వార్తలు వింటారు. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి.

స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. దైవకార్యాలు నెరవేరతాయి.

ధనుస్సు:—మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఆందోళన కలుగుతుంది. వారంమధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. సంతోషకరమైన సమాచారం అందుతుంది.

మకరం:—భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం చేస్తారు.

కుంభం:—వ్యాపారంలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. వారం ఆఖరులో సహాయం చేస్తామన్న వారు సమయానికి తప్పుకోవచ్చును.

స్త్రీలకు— సాటివారితో వాదప్రతివాదాలు తగవు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.


మీనం:— మీ ఆలోచనలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ఇతరుల నిమిత్తం ప్రయాసకు గురి కాగలరు. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

—మహేష్

పెద్దకథ:

డబుల్ జీరో



గుడిసేవ సుందరరామయ్య

'ఒసే! సీతాలూ! నీవిట్టా యెవ
కేనుకు రాబట్టే వాడలా తయారయ్యాడు.
నా యాల్ని! మక్కెలిరగదంతా! అడ్డులెగే!'
అంటూ తాపీ పుచ్చుకొని ముందు కురి
కాడు సింహాచలం.

'పిచ్చోనయ్యా సేపివ రంగ! నువ్వు
మరీ యిలా మారిపోయ్యావేంటి? పెళ్ళాం
బిడ్డలంటేనే లెక్కలేకుండా పోయింది.
ఆడేమీ తప్పుసేయందే అలా యిరుసుకు
పడతావెందుకు?' కొడుకను చాటుకు
లాక్కొంటూ అడిగింది సీతాలు.

'తప్పుసేయలేదా? యెదవన్నర యెధవ!
యేళాపాళ అక్కర్లేదా, దేనికైనా?
ఇంట్లో అడుగెట్టానో లేదో 'బొక్కులు
కావాలయ్యా!' అంటూ ఎదురు సేనేమైనా
డబ్బుల మూట కట్టుక్కూకున్నానా,
యీడికి అడిగినప్పుడల్లా యివ్వటానికి!'

'మరి సదువుకొనే ఆడికి బొక్కులు
లేపోతేయెల?'

'ఆఁ... పెద్ద సదువుతున్నాడులే! కల
కటేరు సదువు! ఎసలు నాయాల
యీళ్ళకు సదువులెందుకే? మా వంశంలో
సదువుకొన్నాడెవడూ లేడు. నా తాత తాపీ
మేస్త్రీ. మా అయ్య తాపీ మేస్త్రీ. నేను
తాపీ మేస్త్రీని. నా కొడుక్కూడా ఏనాటి
కైనా తాపీ పనోడు కావాల్సినోడే కాని
తాసీలుదారవడు! పిల్లి కడుపున పులి
పుట్టాదేంటి?'

'నీ వాదత్తమే పిది కాని యింకోరు
సెప్పేది యిన్పించుకోవు! తెలివితేటలుం
డాలే కాని సదువుకూ, వంశానికీ సంబంధం
యేంటి మావా? నా రంగడు ఏనాటి
కైనా తాసిల్దారే సేత్తాడు! కదురా
రంగా?' అంటూ కొడుకు కన్నీళ్ళను
తుడ్చింది సీతాలు.

'తాసిలుదారు లేదు! తాటిపీనూ లేదు!
రేపటేళ నుండి ఆణ్ణి సదువు మాన్పిం
చెయ్! నాయెంట పన్లోకి తీసికెళ్తా!'
అంటూ చేతిలో వున్న తాపీని గూట్లో
పడేశాడు.

'ఇంత చదువూ చదివింది నీతో తాపీ
పనికి రాటానికా? నేను చచ్చినా రాను!'
రోషంగా పల్కాడు రంగడు.

'ఏంట్రా, నన్నాపి! కూశావ్! నాతో
పనికి రాటానికి నీకు సిన్నతనమా? చూశా
వటే సీతాలూ! నాల్గుముక్కలు సదువు
నేర్చుకొన్నాడో లేదో గొప్పోడయినట్టు
మాటాడుతున్నాడు!'

'లేకపోతే నీతో కల్సి తాగి తందనా
లాడమంటావా?' అంటూ రంగడు గబగబా
బయటకు వెళ్ళబోయాడు.

సింహాచలం ఒక్క ఉదుటున బయటకు
వచ్చి రంగడి చొక్కా పుచ్చుకొని వాల్ను
దెబ్బలు వీపుపైద గట్టిగా కొట్టాడు.

డబల్ జీరో

మొగుడా! [illegible]! ఇంకా సీతాలు. పెళ్ళి చేసుకుంటావా? పోతే యిక ముందు యిలాంటి మాటలు మాట్లాడకు!' అంటూ కొడుకుమీద కోపంగా అరిచాడు. ఆ ఊపుకు తట్టుకోలేక రంగడు నేలమీద పడ్డాడు. ఆ దృశ్యాన్ని చూసి సీతాలు కంగారుపడిపోయి కొడుకు దగ్గరకెళ్ళి లేవదీసింది.

'నీ కసలు బుద్ధిలేదు! ఆడేం తప్పు మాటన్నాడని అలా పాపిష్టి బుద్ధిని? నీవు నిన్ను చూసుకో ముందు. ఆగటం లేదా? కడుపునిండా తిని తొంగోలేక కుండలుకొట్టిన తాగుడుకి పెడితే బోయినోడికి [illegible] మాటా! గుర్తుంచుకో! పిల్లలు పెద్దవాళ్ళైనా సహించుకుని బతుకుతున్నా, ఏం చేస్తానోనని అంటూ రంగణ్ణి లోపలికి తీసికెళ్ళింది.

'ఛీ...ఛీ...పెళ్ళాం బిడ్డలదగ్గర కూడా మంచివాడయ్యాక బతకటంకూడా అవసరమే! అంతకంటే కొంపకాదే నరకం! యిక్కడ ఉండటంకూడా వృధాయే!' అంటూ దబ్బెం మీద కుండిలా కూర్చుని కొంచెంసేపు రుగ్గ చీకట్లో కలిసిపోయాడు.

తల్లి కొడుకులిద్దరూ కొన్ని క్షణాలపాటు నిశ్చేష్టులై వెళ్ళిన వైపే చూస్తూ ఉండిపోయారు. అప్పటివరకు లోపల వున్న ఆడపిల్లలిద్దరూ బయటకు వచ్చారు.

'ఏడకుపోతాడులే! కడుపు కాలితే వస్తాడులే! [illegible] ఇదే తలుపు అనుకోవద్దు!' అంటూ ఆడపిల్లల భుజాలమీద చేతులువేసి లోపలికి నడిపించుకుంటూ వెళ్ళింది సీతాలు.

ఆడపిల్లలిద్దరూ కిక్కురుమనకుండా అన్నం తిని మంచంమీద పడుకొన్నారు. ఎంత బ్రతిమాలినా రంగడుమాత్రం అన్నం తినలేదు.

'నీవెప్పుడు యిలాంటి పట్టుదలకు రాకురా రంగా! నిన్ను కట్టాలపడయినా డబ్బుపోగు చేసి నిన్ను చదివించుకొంటున్నా రంగా! నామాట విను! ఆ తాగుబోతు మాటలు పట్టించుకోకు!' అంటూ సీతాలు ఎంతో సేపు గడ్డంపట్టుకొని బ్రతిమాలింది.

'అక్కర్లేదులే! నాకు చదువేమీ వొద్దు! ఆయనగారంటే వెళ్ళి కూలిచేస్తాలే!' అంటూ చాపపట్టుకొని బయట వరండాలోకి వెళ్ళిపోయాడు.

కొడుకు అన్నం తినకుండా వెళ్ళటం సీతాలుకు బాధ కలిగించింది. రంగడంటే సీతాలుకు అమితమైన ప్రేమ. ఏనాటికైనా వాడు వృద్ధిలోకి వచ్చి తమ సంసారాన్ని ఓ ఒడ్డుకు తీసుకువస్తాడనే నమ్మకముంది. వాడి తెలివితేటలమీద సీతాలుకు మంచి గురి వుంది. అందుకే మొగుడువద్దన్నా ఏదో అంతా పెట్టుబట్టి వాణ్ణి బళ్ళో చేర్పించి సెకండ్ ఫారంవరకు చదివించ కల్గింది. వాడి తర్వాత పుట్టిన ఆడపిల్లల్నికూడా చదివించాలని వున్నప్పటికీ సంపాదన చాలక బడిలో వేయించలేకపోయింది. అర్థికంగా తమ సంసారం దెబ్బతిని వుండటం చేతనైతే తను ఆ ప్రయత్నాన్ని విరమించుకొంది.

ఆ ద్యాసతో వున్న పెద్దవాడు 'లేకో' అని పిద్యకోసం వెళ్ళగా వెళ్ళి వాణ్ణి గుండెలమీదికి తీసుకొని హత్తుకొని ఏడ్చింది.

కడుపులో ఓప్రక్క ఆకలిగా వున్నప్పటికీ అన్నం తినాలన్పించలేదు సీతాలుకు. కోపంతో బయటకు వెళ్ళిన మొగుడు, రోషంతో అలిగి పండుకొన్న కొడుకు ఆమె మనస్సును కలచివేయటంతో [illegible].

ఆమె కాపురానికొచ్చి పదిహేనేళ్ళు దాటింది. ఇన్నేళ్ళ సంసారంలో తనుగాని తనమొగుడుగాని బాగా సుఖపడింది ఏరెండు మూడేళ్ళు కంటే ఎక్కువలేదు. చిన్నాడు నూచిపా

ప్రాచీన వైద్య పద్ధతులు

జలుబును హరించేవి

1. అడవి జీలకర్ర లేదా జీలకర్ర లేదా నల్లజీలకర్ర కషాయాన్ని పూటకు ఒకటి లేదా రెండు చెమ్చాల చొప్పున — ఉదయం, సాయంత్రం రెండు లేదా మూడురోజులు సేవనం చేస్తే జలుబు హరిస్తుంది.

2. ఏదాకుల పొన్నచెట్టు (ఏడాకుల అరటి చెట్టు) వేరు చూర్ణాన్ని పూటకు పావుతులం చొప్పున ఉదయం, సాయంత్రం రెండు మూడు రోజులు తేనెతో సేవిస్తే జలుబు హరిస్తుంది.

3. పూటకు రెండు చిన్నముళ్ళ ఎత్తు కటోరణం చూర్ణాన్ని ఉదయం, సాయంత్రం రెండు లేదా మూడురోజులపాటు తేనెతో సేవిస్తే — జలుబు హరిస్తుంది.

4. జాజికాయ చూర్ణాన్ని పూటకు నాలుగు లేదా అయిదు గోధుమగింజలఎత్తు చొప్పున మూడుపూటలా రెండురోజులు తీసుకుంటే జలుబు నివృత్తిస్తుంది.

5. అరతులం తాలిసపత్రి నుంచి రసాన్ని తీసి — ఆ రసానికి సమానంగా దాల్చిన చెక్క చూర్ణం కలిపి — యీ మోతాదు చొప్పున మూడు నాలుగు పూటలు త్రాగితే జలుబు హరిస్తుంది.

6. ఒకపాలు మిరియాలు, రెండుపాళ్ళు సొంఠి, మూడుపాళ్ళు పిప్పళ్ళు కలిపి చూర్ణించి — పూటకు అరతులం చొప్పున పటికబెల్లం దార పాడిలో కలిపి — తేనెతో రెండు మూడు రోజులు ఉదయం, సాయంత్రం సేవిస్తే జలుబు హరిస్తుంది.

7. కరక్కాయలు మూడుపాళ్ళు, తాడి కాయలు ఎనిమిదిపాళ్ళు, ఉసిరికవరుగు పన్నెండు పాళ్ళు కలిపి మెత్తగా నూరి — ఆచూర్ణాన్ని పూటకు పావుతులం ఎత్తు చొప్పున రెండు లేదా మూడురోజులు రోజూ మూడుపూటలా తేనెతో సేవిస్తే జలుబు హరిస్తుంది.

8. ఒక వరహా ఎత్తు సుహాముఖి ఆకుల చూర్ణాన్ని — పాతబెల్లంలో కలిపి — రెండు మూడు రోజులు — రోజూ రెండుపూటలా సేవిస్తే జలుబు తగ్గుతుంది.

9. అడవిద్రాక్ష ఆకుల పొగను పీలుస్తే పడిశభారం తగ్గుతుంది.

10. సొంఠి, పిప్పలి, పిప్పలిమూలం, చెవ్యము, చిత్రమూలము, మిరియాలు సమ భాగములుగా గ్రహించి— మెత్తగానూరి — ఆ చూర్ణాన్ని పూటకు పావుతులమెత్తు చొప్పున రోజుకు రెండుపూటలా తేనెతో సేవిస్తే జలుబు, పడిసెభారం తగ్గుతాయి.

(వయస్సున కనుగుణంగా పిల్లలకిచ్చే మోతాదును తగ్గించాలి.)

సేకరణ : ఆకెళ్ళ నారాయణమూర్తి

...బ్బాకయినే ... రోగాల్నూ, పురుళ్ళూ, పుస్తులు — మరి మూడేళ్ళనుంచీ మావ బాగా మారి పొయ్యాడు. యేనాడూ యింటికి రాడు. యింటిగోడవంతలే పట్టించుకోటంలేదు. ఒక్కపాడుకూడా పైసొత్తెచ్చి తన చేతిలో పెట్టింది లేదు. వింత డబ్బు సంపాయించినా మందిపిల్ళలా బజార్లోనే నాశనం చేత్తున్నాడు. వచ్చే ఆదాయమంతా జూదానికే తగలెడుత్నాడు. 'యింటి మావా? యిలా సేత్తే మన పిల్లలగతేంకాను?' అని అడిగితే 'నీకెందుకే సీతాలూ! నాకు సొరు తిరిగిపొయ్యే రోజు దగ్గర్లోనేవుంది. నువ్వు దిగులు పడమాకు!' అని బుగ్గమీద చిటికేసి తనను దగ్గరకు లాక్కొనేవోడు. అది కౌగిట్లో తను కరిగిపొయ్యేది. నిజానికి అడికా పెద్ద అంచాలే లేకుంటే దేవుడే! ఆడికి చిన్నప్పట్నుంచీ తనంటే పాణమిష్టం! అందుకేగా అయిదొందలు కట్నం యిత్తానని యేంకటాపురంనుంచి మనువొత్తే దాన్ని కాలదన్ని తననే చేసుకొన్నాడు. చేసుకొన్న కాణ్ణుంచీ తనను సుఖపెట్టాలనే సూత్తున్నాడు. కాని అదురుష్టం కల్సిరాక యిలాగే వుండిపోయాయి తమ బతుకులు, పెణ్ణేళ్లకు నస్నేక్షా వుంటుందని తనుకూడా యేదైనా పుగాకు కంపెనీలో పనిచేత్తానంటే మావ ఒప్పుకోటంలేదు. 'పెళ్ళాంత మాగాణ్ణి నేనుండగా నువ్వు కష్టపడటమేంటే! యియ్యాల అంటే అన్నావు కాని మరెప్పుడూ ఆమాట అనకు!' అని గట్టిగా కేకలేశాడు. శరీరం అలిసిపోతాదనుకొంటే సంసారం యెట్టా గడుత్తాది? పొటుగాన్నైనా తను కూలినా లేసినా నాల్గుడబ్బులు కూడ పెడదామంటే కుదర్డం లేదు. ఆడికి తెలిస్తే అగ్గిమీద గుగ్గిలమౌతాడు. కోపం ఆడికి ముక్కుమీదే వుంటది.

'వరకం వరకం...' అంటూ తిట్టుకొంటూ పోయాడు. యెక్కడికెళ్ళాడో? యేంటో? అడ పొట్టు వినంగానే తిరిగి రాడా? తమందర్నీ వదిలేసి పోతాడా? ...డులేకుండా యేమంతా యిలా [illegible]...' అనుకొంటూ గుమ్మందగ్గరే పడార్లో వేసా... సింపోచలం రాకకోసం యెదురు చూడ సాగింది.•

వింతసేపు చూసినా సింహాచలం రా[illegible]





డబల్ జీరో

పోయేసరికి చాపిట్లో చాప వేసుకొని నడుం వాల్చింది. కళ్ళు మూసుకొన్న దన్న మాటేకాని కునుకు పట్టడంలేదు. అలానే ఓ గంట గడిచింది. నిద్రపట్టబోతుంటగా తలుపు అలికిడయితే కళ్ళు తెరిచింది.

మెల్లిగా పిల్లిలా అంగుకో అడుగు వేసుకొంటూ లోపలికి వస్తున్న సింహాచలం కన్పించాడు. తక్షణం కళ్ళు మూసుకొని నిద్రపోతున్నట్లు నటించింది. సింహాచలం సీతాలు దగ్గరకు వచ్చి చాపమీద కూర్చుంటూ 'సీతాలూ!' అని పిల్చాడు.

సీతాలు మాట్లాడలేదు.

'సీతాలూ! నిన్నేనే!' అంటూ ఆప్యాయంగా భుజం తట్టాడు.

'ఊ!... యేంటి?' అంది సీతాలు కళ్ళు తెరవకుండానే.

'బువ్వ పెట్టవే! కడుపు మాడ్తాంది' మెత్తగా అడిగాడు.

'కుండలన్నీ వుట్టి మీద పెట్టా! పెట్టుకుతిను!' అని ప్రక్కకు తిరిగి పండుకొంది.

సింహాచలం లేచి వంటింట్లోకి వెళ్ళాడు.

ఉట్టిమీదున్న అన్నం కుండను, కూర దాకను క్రిందికి దింపాడు. పళ్ళెం కడుక్కు తెచ్చుకొని మూతలు తీసి చూశాడు. వండిన అన్నం, తోట్యాకుపులుసు అంతా అలానే వుండిపోయాయి పాత్రల్లో.

వెంటనే లేచి సీతాలు దగ్గరకెళ్ళి 'యేంటే అన్నమంతా అట్టాపెట్టేశావు. నువ్వు తినలేదా?' అని అడిగాడు.

'నా కాకలిగా లేదు!' అంది సీతాలు మెల్లగా కళ్ళు విప్పుతూ.

'యిందుకే అట్టా అబద్ధం చెప్పావ్! ఇందాక నేను కేకలేశాననేగా నీకోపం!

'లే! బువ్వతిందాం రా!' అంటూ ప్రేమతో అనునయంగా పిల్చాడు.

'నాకొద్దు!'

'అరె! నామాట యినవే!' గడ్డం పుచ్చుకొని బ్రతిమాలాడు.

'పెద్దోడు బువ్వ తినకుండానే తొంగున్నాడు. అట్టే వుసురుపెట్టి నేనెట్టా తింటా?'

'ఆడగా తినలేదా? ఏమొచ్చింది నొప్పి నగప్పకు?'

'ఏం రావాలి? అట్టే సొద్దెక్కలా కొట్టావుగా?' అంటూ లేచి కూర్చుంది.

'నువ్వు మాత్రానకే బువ్వ తినకుండా తొంగున్నాడ? పిచ్చిదన్నాసి! అణ్ణికూడా లెగ్గొట్టుకొస్తా!' అంటూ బయటకెళ్ళి వరండాలో పండుకొన్న రంగణ్ణి లెగ్గొట్టాడు.

రంగడు కళ్ళు తెరిచి తండ్రిని చూడగానే మళ్ళీ మూసుకొన్నాడు.

'లేవరా! నా సిట్టితండ్రి కదూ!' అంటూ బుజ్జగించాడు.

'నే రాను!' అంటూ బెట్టు చేశాడు రంగడు.

'తప్పయి పోయిందిరా! ఇంకెప్పుడూ సెయ్యి సేసుకోను! రారా బుజ్జీ!' అంటూ వాణ్ణి రెక్కపుచ్చుకొని లోపలికి నడిపించుకు వెళ్ళాడు.

సీతాలు వాళ్ళిద్దరికీ అన్నం వడ్డించి తను కూడా కంచంముందు కూర్చుంది.

'ఇయ్యాల తోట్యాకుపులుసు సానా బాగుందే సీతాలూ! నీసేత్తో యేం సేసినా పెద్దరుచిగా వుంటాదిలే! కదురా పెద్దోడా?' అంటూ కొడుకువైపు చూశాడు.

'అవునయ్యా!' అంటూ రంగడు తృప్తిగా నవ్వుతూ తల్లివైపు చూశాడు. సీతాలు మనస్సు నిండుగా నవ్వుకొంది.

* * *

పైన ఎండ ముదురుతూంది.

ఈదురుగాలి విసిరి విసిరి వీస్తాంది.

సింహాచలం చేతిలో వున్న చుట్టను గట్టిగా రెండుదమ్ములు లాగి దూరంగా విసిరాడు. తాపీ తీసుకొని బాల్చీలో వున్న సిమెంట్లో కొద్దికొద్దిగా నీళ్ళు కలప సాగాడు. మేస్త్రీ పన్లోకి దిగటం చూసి చెట్టుక్రింద కూర్చున్న కూలీలు ఒక్కొక్కరే కదిలివచ్చారు.

'ఒరేయ్ నారిగా! సిమెంటు సాలేట్టు లేదు. బేగెళ్ళి ప్రెసిడెంటుగారితో చెప్పిరా!' అన్నాడు సింహాచలం.

'మేస్త్రీ బాబుకు తీరిక లేదంట. పట్నంనుంచి పెద్ద దొరగారు వచ్చారంట. ఆరితో కల్సి మద్దినేల వత్తానంటిరి.'

'అయితే యింకేం వేసే పెంతా కాని నువ్వూ యెంకడూ యెళ్ళి రెండు బలికల యిటుకలు తీసుకురండి. ఒరేయ్ ముత్యాలా! నువ్వు కూడా [illegible]

పుచ్చుకో !' అంటూ [illegible] ముడిచాడు సింహాచలం.

'ఏవా! యెంత కళా బెంచేసు వడ్డావ్! యిది వొక్క రోజులో అయ్యేపనా?' అన్నాడు ముత్యాలు నిర్లక్ష్యంగా బీడీ పొగను పైకి వదుల్తూ.

'అలాగని పని యెగ్గొడతావేమిటూ?' చిరాకుగా అడిగాడు సింహాచలం.

'పూర్తిగా యెగ్గొట్టంగా! [illegible] వటిస్తాం! మేస్త్రీవయినా ఇలా కిటుకు లన్నీ నేర్చుకోకపోతే యెలా బావా?'

'నువ్వు మేస్త్రీవయ్యాక అందరికీ పెబుదువుగానిలే! ఆ తాపీ పుచ్చుకొని యిలా రా!' అంటూ తాపీతో సిమెంటు తీసి గోడ కట్టడం మొదలెట్టాడు సింహాచలం.

'మనం మరీ అంత నిజాయితీగా వుండ కూడదు బావా!' అంటూ ముత్యాలు తాపీ పుచ్చుకొని సింహాచలం దగ్గరకు వచ్చాడు.

గేట్లోంచి లోపలికి వస్తున్న కారును చూడగానే వారిగాడు 'మేస్త్రీగారూ! పెద్దయ్యగారొస్తున్నారు!' అని కేక వేశాడు.

సింహాచలం కూలీ అందర్నీ పేరు పేరునా పిల్చి 'పని మంచి హుషారుగా చెయ్యాలయ్! పెద్దయ్యగారి దగ్గర మనకు మాట రాకూడదు! చలాగ్గా చెయ్యండి!' అంటూ ప్రోత్సహించాడు.

కారు వచ్చి దూరంగా ఆగింది.

డ్రైవర్ దిగి వెనుక డోర్ తెరిచాడు. లోపల్నుంచి ఓ భారీ వ్యక్తి ఫుల్‌సూట్లో దిగాడు. అతని వెనకే పంచె, లాల్చీ వేసుకొన్న మరో వ్యక్తి దిగి ముందు దిగిన వ్యక్తికి గొడుగుపట్టి నడిపించుకు వస్తున్నాడు. సూటు వేసుకొన్న వ్యక్తి ఏవేవో ప్రశ్నలు అడుగుతున్నాడు చుట్టూ చూస్తూ. అతని నడకలో ఠీవి, దర్పం నిండుదనం స్పష్టంగా కన్పిస్తున్నాయి. లాల్చీ వేసుకొన్న వ్యక్తి చాలా వినయంగా సమాధానాలు చెప్తున్నాడు.

నిర్మాణంలో వున్న భవనం దగ్గరికి వచ్చి 'మీలో ఎవరయ్యా మేస్త్రీ?' అని కేకేశాడు సూట్లో వున్న వ్యక్తి.

'నేనండి!' అంటూ సింహాచలం మెల్లగా నిచ్చెన దిగి క్రిందికి వచ్చాడు.

'ఏమిటయ్యా? పని క్విక్‌గా జరుగుతున్నట్టు లేదే! మొదలుపెట్టి నెలరోజు లయిందని రాశాడు మా మేనేజరు. పైగా బోలెడంత జనం వున్నారు. అయినా ఏమీ ప్రోగ్రెస్ కన్పడటం లేదే?' ప్రశ్నార్థకంగా చూశాడు సింహాచలం వైపు.

'నిత్యం! అయ్యగారూ! పునాది వేయ టానికే పద్దెరోజులు పట్టిందండి! బాగా గట్టిగా వేయాలని పంతులుగారు చెప్పారు!' అన్నాడు సింహాచలం చేతులు కట్టు కొంటూ.

'అయితే మాత్రం యింత స్లో ప్రోగ్రెస్

ని చెప్పినా వాళ్లకేం. ఆ రోజు ఆకాశాన కాలయితే యింటాయటికి స్విచ్ వర్క్ చేస్తుంటేవాళ్ళు. ఏది అడుక్కు తిని వున్నట్లు లేదు' అని వెంకటయ్యగారి క్లెప్తు చెరిపి 'మీరు దగ్గరుండి చేయించాలండి ఏది యర్జెంటుగా కావాలి మేము మళ్ళీ వచ్చేదాను మంచి వచ్చేసరికి కంప్లీట్ అయిపోవాలి!' అన్నాడు. బాగానే చెప్పారు చేస్తా పెద్దయ్యగారు వెళ్ళిపోయారు.

'మీ మీ పనులను చేసుకోండిరా!' అంటూ మేస్త్రీ యిచ్చినాడు కూడా ఆయన్ని అనుమతించాడు.

వాళ్లిద్దరూ కూర్చున్నచోట నుంచి కదిలింది.

'పెద్ద కట్టిస్తే మా రాజు పొయ్యాడు కూడండ్రా! ఇంటాయటికి స్విచ్ కూడా వేయించి సొంతం ఇల్లు కాదేంటి!' అన్నాడు ముత్యాలు చుట్ట తీసుకుంటా.

'ఆరిపోయాలను కొనుక్కున్నారా? పెద్దోడు!

డబల్ జీరో

పనిచేసినా, చేయకపోయినా అలా నెలనెల బిల్లు ఇస్తుంటారు. అట్టాటి అదృష్టం!' అన్నాడు సింహాచలం.

'అయితే అదృష్టం మాకున్నట్టు మనం పడతావేంటి?'

'పడకేం చేస్తాకోయ్! అదృష్టం మనలో వుంటే...'

'మనలో అదృష్టమా?' ఆశ్చర్యంగా అడిగాడు.

'కాదేంటి మరి! యుగ యుగాల యుదుట పాలించిన రాజులు వచ్చేసి, అట్ల యిల్లుకట్టి కబుర్లు చెప్పుకొంటూ చేయటంలా!'

'లేకపోతే ఏం చేయాలంటావ్! తెల్లారింది మొదలు సంధ్యాకాలం వరకు వాళ్ళు మాదిరే పనిచేయమంటావా?'

'అలా గిందుకంటున్నా? మనకని సొంతం తృప్తిగా చేసుకుపోవాలి!'

'ఆ... నువ్వట్లాగే అంటావు బావా! ఆయనగారు చూడు! మనల్ని పాలించే మా రాజాలా 'ఆ బట్టలు, దర్జా చూడు! ఎక్కడికెళ్ళినా కార్లు వాల! యింకా కొత్త కొత్తవి మరొకటి ఆయనగారికి గొడుగు పట్టాలి! అయ్యయ్యో! శరీరాలు! మనయ్యి మాత్రం శరీరాలు కావా?' ఈర్ష్యగా అన్నాడు. సింహాచలం పెద్దగా నవ్వాడు.

'ఓరి పిచ్చోడా? శరీరాలు ఒకట్లైతే మాత్రం అదృష్టాలు ఒకటేనట్రా? అట్టాంటి నీడపట్టున వుండే మనుషులు! మనమంతా కాయకష్టం చేసుకొని బతికే మనుషులం! అది జాతకం అట్టాంటిది. మనజాతకం యిట్టాంటిది!'

'సెన్నబావా! చెప్పొచ్చావ్! ఈయన గొడుమాత్రం యిలాంటి భవంతులు యింకా యెంతకాలం కట్టాలంటి?' ధీమాగా చీకి వెళ్ళించాడు.

'ఆదేమిట్రా? డబ్బున్నోళ్లు ఎన్నయినా కడతారు. అదంతా అరిసోటిగా! ఇప్పుడు చూడరాదూ! ఆ పక్క పెద్ద మేడున్నాగాని మళ్లీ యీడ యింకోటి కట్టించటంలే?'

'ఆఁ...ఎన్నికట్టినా యివన్నీ ఏదో వాటికి మనకు దక్కాల్సిందేగా? మన్నింకా యినలేదా? ఆస్తిపాస్తులు యెవ్వరికైనా గవర్నమెంటోళ్ల లెక్కప్రకారమే వుండాలంట! లెక్కవుంటే మనలాంటి పేదోళ్లకు పంచి యిస్తారంట!' అంటా అన్నాడు.

'ఆఁ...సొల్లే! పెద్ద స్వప్నమిచ్చే వున్నావు. అలాంటి రోజాలొస్తే మువ్వ యీమాత్రం కూడా పనిచేయవు. తొరగా బడలిక తీసుకొని అవతలున్న లెమ్మకట్లు!' అంటూ తనపనిలో నిమగ్నమయ్యాడు సింహాచలం.

'కడతాలే బావా! మన బతుకులన్నీ యిలా యిళ్లు కట్టడంతోటే తెల్లారిపోతాయి. ఎందరికో యిళ్లు కడతాంగాని, మనకోసం, పెళ్లాం బిడ్డలకోసం ఒక్క యిల్లుకూడా కట్టుకోలేం!

ఆఁ...మర్చిపోయా! నీకేం తక్కువ! మా సొంబులు మావ పక్కంగా యిల్లు కట్టించి పోయాడుగా!' అన్నాడు ముత్యాలు తాపీ పుచ్చుకుంటూ.

అంది సేరు విజిగాడే సింహాచలం మనస్సు క్షణంపాటు కృతజ్ఞతతో, అభిమానంతో నిండిపోయింది.

'విజువేరా, ముత్యాలూ! మా అయ్య ఆ యిల్లు కట్టించి పోయేడు కాబట్టి సరిపోయింది దాని మీద అప్పయినా పుడుతోంది! అది కూడా లేపోతే యీ పిల్లలతో ఎన్ని బాధలు పడేవాణ్నో?'

'ఎన్ని వున్నా మనకు బాధలు తప్పవు బావా! మనం యిట్టా బాధలు పడ్తా క్రుంగిపోతూనే వుంటాం! ఆ గొప్పోళ్ళు అలా అలా ఆకాశానికి ఎదిగిపోతూనే వుంటారు!'

'అవసరంగా ఆ గొప్పోళ్ళను అడిపోసుకొంటావేమిట్రా?'

'వాళ్ళ యిషయాలు నీకు తెలీదు బావా! అసలు మన రక్తం పిండేగా యీళ్ళంతా బాగుపడ్తుంది. మన రక్తంతోటే పైసలు పోగు సేస్తున్నారు. మేడలు కడుతున్నారు. మనలాగా కష్టపడి సంపాదిస్తే డబ్బును యెదవ ఖర్చులకు ఎందుకు తగలేత్తారు? నీకు తెలుసా? యిప్పుడొచ్చి యెళ్ళిన దొరగారు నెలకు మూడు వారాలు మద్రాసులోనే వుంటాడంట! ఇక్కడ పాపం సేసుకొన్న పెళ్ళాం ఒక్కతే ఏడుపంట! లబో దిబో మంటుందంట!'

'ఎందుకు?'

'ఎందుకేవిటి? అక్కడ మొగుడు డబ్బంతా నాశనం సేస్తున్నాడని. ఆయనకి గుర్రప్పందాల పిచ్చి వుందంట. ఎవరో సినిమావాళ్ని కూడా వుంచుకొన్నాడంట! మంచి జల్సా పురుషుడంటలే?'

'దానికేముంది లేరా? డబ్బుంటే యెవడైనా అంతే! డబ్బు సేతిలో వుంటే మనం మాత్తరం భూమ్మీద నడుత్తామా? శెట్టయ్య మిఠాయి కొట్టుకాడికో, సాంబుడి సారా కొట్టుకాడికో, సెంటర్లో సినిమా సూడ్డానికో, సందులో భోగందాని దగ్గరకో పరుగుతీయకుండా వుంటామా? అది సూడిసి తత్వం రా! ఆ యిషయాలు మనకెందుకు గాని బేగె పనిసెయి!' అంటూ బద్దతో గోడ మీద వున్న ఇటుకలను సరిసేశాడు సింహాచలం.

(ముగింపు పైవారం)

జాడతెలియని సుమిత్ర

45 రోజులపాటు విదేశాలలో పర్యటించి తిరిగి హిందూదేశం వచ్చిన మైసూరు మాజీముఖ్యమంత్రి వీరేంద్రపాటిల్ ఓ సభలో మాట్లాడుతూ సుమిత్రా దేశాయ్ సంఘటన జరిగి మూడునెలలయినా, ఇంకా ఆమె జాడ కనుక్కోలేక పోడం అవమానకరమని, యీ విషయంలో ఫలితం సాధించలేకపోయినందుకు ముఖ్యమంత్రి దేవరాజ అరస్ పదవినుంచి తొలగిపోవాలనీ అన్నారట! అట్లా చేసిన సుమిత్ర దొరకునా!

నడి సముద్రంలో యువకుని అంతర్ధానం

మద్రాసు నుంచి సింగపూరు వెళ్ళే "చిదంబరం" అనే ఓడలో ఎక్కిన స్విట్జర్లండుకు చెందిన 23 ఏళ్ళ కాన్‌రాడ్ అనే యువకుడు ఓడలో మధ్య ప్రయాణంలో అంతర్ధానమయిపోయాడట. ఓడ పీనాంగ్ రేవు చేరేక యీ విషయాన్ని ఓడ అధికారి పోలీసుకు తెలియజేశాడట.

లిఫ్ట్ ప్రమాదం


కోలారు బంగారుగనులలో ఫోర్‌మన్ 28 ఏళ్ళ కృష్ణమూర్తి సొరంగంలోకి వెళ్ళడానికి లిఫ్ట్ వంటి దాన్ని ఎక్కబోతూ ఓ కాలు దాంట్లో పెట్టాడట. రెండో కాలుపెట్టి ఎక్కేలోగా ఆ లిఫ్ట్ సర్రున దిగిపోవడం వల్ల రెండుకాళ్ళూ పైవరకూ చీరుకుపోయి, అక్కడికక్కడే చనిపోయారట.

ఆస్పత్రిలో పసిగుడ్డు అంతర్ధానం

గుంటూరు కుష్టర్ ఆస్పత్రిలో 10వ తేదీన ఓ బాలింత పక్కలోంచి ఎనిమిది రోజుల పసిగుడ్డు దొంగిలించబడిందట. ఈ దొంగతనానికి నరమాంస ప్రియులా, లేక పశుపక్ష్యాదులా!! పోలీసు కుక్కలు కూడా విచారిస్తున్నాయట.

ఢిల్లీ కావలెనేమి ?

జూలై నెలలో విల్లుపురంలో ఏదో ఓ సందర్భంలో తమిళ్ నాడు ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 'ఇండియా దేశం ఇండియన్సుకే. తమిళనాడు తమిళులకే' అన్నారట. ఈ వార్త పార్లమెంటులో ప్రతిధ్వనించి, కేంద్రప్రభుత్వం తమిళనాడును ఆ మాటకు అర్థం ఏమి అని అడిగిందట. ఏమయ్యిందో!



ఒక వారం విపరీతం

శౌలాక్షుడు

చికిత్సకోసం వెళ్ళిన అమ్మాయిని చెరచిన డాక్టరు

భోపాల్‌కు చెందిన బిహంగా అనే వూరిలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సార్థం వెళ్ళిన 17 ఏళ్ళ వివాహితను ఆ ఆసుపత్రిలోని డాక్టరొకాయన చెరచాడట. ఆ డాక్టరుగారిని పనిలోంచి తొలగించి, ఖైదు చేసినట్లు చట్టసభలో ముఖ్యమంత్రి పి. సి. సేధి వివరించారట — ఈజ్ దట్ పనిష్మెంట్!

ఐ. ఎ. ఎస్. అధికారిపై హత్యానేరం

మద్రాసుకు చెందిన నాగమణి అనే ఓ ఐ.ఏ.ఎస్. అధికారి పాట్నాలో వుంటున్నారట. ఆయన్ని తన భార్య రాజేశ్వరిని హత్యచేసిన నేరంమీద అరెస్టు చేశారట. ఆయనతోగాక, డాక్టరు రాధాకృష్ణప్రసాద్‌ను, డ్రయివరు సీతారామ్, నౌకరు తుల్‌సంద్ లను కూడా ఖైదు చేశారట. నాగమణికి సంబంధించిన వస్తువులను ఆయన యింటిలోవెతికితే అందమైన ఆడవాళ్ళ ఫోటోలు కొన్ని, ఏవేవో ప్రేమలేఖలూ దొరికాయట. జైలులో నాగమణి ఆధ్యాత్మిక చింతనకు సంబంధించిన పుస్తకాలు చదువుకుంటున్నారట. రాజేశ్వరి హత్యచేయబడిన రోజున ఆమె 14 ఏళ్ళ కొడుకు ఆ యింట్లోంచి పారిపోయి, కలకత్తాలో వున్న తన పిన్ని శివకామి యింటికి చేరాడట. ఈ హంతకుణ్ణి తేల్చడంలో ప్రభుత్వం కావాలని జాప్యం చేస్తోందని, ప్రభుత్వ అధికారులలో కొందరు నాగమణిని రక్షించాలని చూస్తున్నారని బీహారు పెద్ద సభలో కొందరన్నారట.

అప్పు తెచ్చిన ముప్పు

సేలంకు చెందిన మాణిక్యం అనే ఆయన డీసెల్ ఇంజను డ్రయివరుట. ఈయన తన స్నేహితుడు సాంబశివం అనే అతని బంధువులకు ఐదొందల రూపాయలు అప్పు యిచ్చాడట. అది వారు తిరిగి యివ్వలేదని, మాణిక్యం, ఆయనభార్య హంసవేణి కలిసి నానా తిట్లూ సాంబశివం ఎదుట తిట్టారట. ఆ తరువాత సారుగూరిలో వున్న తన చుట్టాలింటికి వెళ్ళాలని రైల్లో బయలుదేరారట. వారెక్కిన రెండో తరగతి పెట్టెలో సాంబశివం కూడా ఎక్కి, మళ్ళీ పాత పోట్లాట తిరగదోడి, కత్తితో మాణిక్యాన్ని అడ్డొచ్చిన హంసవేణిని కూడా పొడిచి చంపేశాడట.


పాత కక్షలు—రెండు హత్యలు

మచిలీపట్టణానికి 25 మైళ్ళ దూరంలో వున్న దివి తాలూకా అవనిగడ్డ వూరుచివర కృష్ణానది వరద కట్ట ప్రాంతంలో 16వ తేదీన కొత్తపేటకు చెందిన యలవర్తి ఆదిశేషయ్య, వీరరాఘవయ్య, దామెర్ల నరసింహారావు, నాగేశ్వరరావు మొదలైన వారిమీద ఓ 14 మంది దాడిచేసి, కత్తులు, కటార్లతో హింసించారట. తత్ఫలితంగా ఆసుపత్రికి తీసుకువెళ్ళే దారిలో యలవర్తి ఆదిశేషయ్య, వీరరాఘవయ్యగార్లు చనిపోయారట. ఈ సంఘటనకు కేవలం పాత కక్షలే కారణమట! ఆపేక్షలతో హత్యలు చేసుకునే రోజులు కూడా వచ్చేలా తోస్తోందిక!

అలవాటులో పొరపాటు ?

నార్త్ కెరొలాకు చెందిన ప్రఖ్యాత డాక్టరుకాముల్‌కు ప్రభుత్వం తామ్రపత్రాన్ని బహూకరించిందట. ఈయన మానవరోగాలకు చెందిన చికిత్సల విషయంలో అనేక చికిత్సలు కనుగొనడమే గాక, ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో కూడా వున్నారట. ఈయన్ని వెటరన్ (బహుముఖ ప్రజ్ఞాశాలి)గా గుర్తించి యిచ్చిన తామ్రపత్రంలో "వెటర్నరీ డాక్టరు" అని వుందట. బహుశా మానవుడు సంఘపశువు (సోషల్ ఏనిమల్) అన్న విషయం మన ప్రభుత్వానికి బాగా నాటేసిందేమో!

ఏమిటీ? డాక్టర్లు సంఘ పశువులా!



పౌష్టికాహార లోపం — పిల్లల మరణం

పౌష్టికరమైన ఆహారం లభించక పోటంవల్ల భారతదేశంలో ఏటా పదిలక్షల మంది పిల్లలు చనిపోతున్నారని ఆరోగ్యశాఖ లెక్కలు అంటున్నాయని లోక్‌సభలో విద్యా, సంఘ క్షేమ ఉపమంత్రి, అరవింద నేతమ్‌గారు చెప్పి, గర్భవతులూ, బాలింతలూ, చిన్న పిల్లలూ బలవర్ధకాహారం కొరతగా వున్నదన్నారట— సరిసరి ఇహ వారొదిలేసిన రకం మనుషులకు సరిపోతోందా ఏమ్మి!!



సుధ పెళ్ళి

వై. యాదగిరి

'సుధ అంత అనాకారి కాదు. అలా అని మరీ అంత తీసేసే రకం కాదు. యావరేజ్ గుడ్ లుకింగ్', అంటాడు సుబ్బారావు.

కాని అందుకు ఏమాత్రం ఒప్పుకోదు భవాని. సుధ క్లాస్ వన్ బ్యూటీ అని వాదిస్తుంది, ఆమె కళ్ళు, ముక్కు, మూతి గురించి ఆగకుండా అనర్గళంగా వర్ణించి, సుబ్బారావును మరీ నోరు మూయిస్తుంది.

భవాని, సుధ చాలకాలం కాలేజిలో చదువుకున్నారు. అంత మాత్రంచేత భవానికి సుధ అంటే అంత పెద్ద అభిప్రాయం కలిగున్నదనటానికి వీలులేదు. 'సుధ నిండుగా ఉంటుంది. మరీ బొండుమల్లెలా కాదు', అని భవాని వాదిస్తే, సుబ్బారావు ఆమె రంగు నలుపు వచ్చే అని మొండికేస్తాడు. ఇలా సుధను గురించి వాళ్ళ వాదనలు గంటల తరబడి చర్చల్లోకి తెరగిలబడి ఆ తరువాత శాంతంగా సద్దుకుంటాయి.

'ఇంతకూ ఈ వాదనలు ప్రయోజనం ఏమయింది ఎటేవరినుంచో' అని సైలెంట్‌గా అబ్జర్వ్ చేస్తున్న హరితో అన్నాడు సుబ్బారావు ఒకరోజు.

'సుధను ఒక [illegible] ప్రేమిస్తున్నాడు. ఆ ప్రేమతో సుధ బోర్లాపడి బొర్లుకునేలా ఉంది. ఏలా అయినా సరే మనం గట్టిగా నచ్చచెప్పటానికి వీలులేదు' అని దీనంగానే అభ్యర్థించాడు అతను.

'సుధ కాలేజిలో చదివే రోజుల్లోనే కొందరికొద్దీ కళ్ళు ఫ్లాష్ అయ్యేవంటే' అని భవాని ఒకరోజు ఉత్సాహంగా చెప్పింది హరితో.

సుధ అంటే మరీ అంత ఎందుకు తప్పనిసరేవాడో తనకు అర్థం కానట్లు జాలిగా ముఖం పెట్టి.

సుధ వాళ్ళ గోత్రం ఏమిటంటే అడిగి తెలుసుకోవటానికి కూడా అడిగాడని, ఆ రోజునుంచి సుధ అంటే తనకూ ఒక్క గిట్టనట్టేది అని భవాని సుధను గురించి అప్పుడప్పుడూ డైలాగులు చెప్పేది.

సుధ ఓ రోజు హాస్టలుగదిలో ఏడుస్తూ ఉంటే నే వెళ్ళి అడిగాను. తన [illegible] కాలేజీనాకా వెళ్ళటానికి ఆ రోజు సాయంకాలం దాకా కాలేజి ఎదురుగుండా ఉండే కిళ్ళీకొట్టు దగ్గర వున్నాడని, దాంతో సుధకు ఆ అబ్బాయి మీద జాలేసి కొద్దిగా అతని మీద జాలి చూపించి వివరించిందని, అలా అలా ఆ అబ్బాయితో పరిచయమైందని భవాని ఉపోద్ఘాతం పూర్తి చేసింది. మరో రోజు వాళ్ళు [illegible] చేస్తున్నప్పుడు. దాంతో సుబ్బారావుకు ఒళ్ళు మండిపోయింది. 'ఆ కుర్రాడు సాయంకాలందాకా అక్కడే వున్నాడనటానికి వీలులేదు. సాయంకాలం కాలేజి వదిలే వరకు ఉండటానికి నమ్ముతాడు' అని గట్టిగా అన్నాడు. దాంతో భవాని విసురుగా ముఖం పెట్టి 'సుబ్బారావ్! నీవు నోరు మూసుకొని కూర్చో! నేను హరితో మాట్లాడుతున్నా' అని నోరు మూయించి మళ్ళీ ప్రారంభించబోతోంది.

సుధ వాళ్ళ నాన్నకు ప్రైవేట్ ప్రాక్టీసు వుండేదట. ఫస్ట్ క్లాస్ మరో ముగ్గురున్నారు. సుధ వాళ్ళ నాన్నతో పెద్ద కంపెనీలో ఉద్యోగం. మూడు ప్రాంతాలలో సంపాదం హైదరాబాదులోను ఉన్నారు. ఉన్నట్టుండి ఆ కంపెనీ వాళ్ళు [illegible] ప్రమోషన్ ఇచ్చారు. ఒక విమాన ప్రమాదంలో చాలామంది చనిపోయారు. సుధ నాన్నకు ప్రమోషన్ ఆర్డర్స్ వచ్చిన తర్వాత మరి రెండు రోజులు గడిచిపోయింది. దాంతో సుధ నాన్న ఉద్యోగానికి అంటూ కోరక, ఆయన ఆకారాన్ని ఎందుకోలేక తీసుకొని ఒకటే పెరిగిపోయాడు. సుధ వాళ్ళ నాన్న అమ్మ అంటే గౌరవమే అన్నట్టు విమానమే. అయినా నాన్న ఆకారాన్ని అందుకోక ప్రమాదంలో సుధ

సుధ పెళ్లి

సరిగ్గా చూడలేకపోయాడు.

ఫ్లవర్ స్టైడ్ ముగ్గురూ ఉంగరాల జుత్తు పోయినా పెద్దగా జుట్టు పెంచేసి, ముఖంలో కళ్లు, ముక్కు మినహా అంతా జుట్టుతో నింపేసుకొని రోడ్లమ్మట తిరగటం మొదలెట్టారు. అలా సుధ ఇంట్లో కథ పతాకాన్ని చేరుకున్న సందర్భంలోనే సుధ వెంట కిళ్ళీకొట్టు దగ్గర సాయంకాలం దాకా కాయిట్ చేసే కుర్రాడు తారసపడటం జరిగింది. అతని అందానికన్నా అతని ఓపికను చూసి ప్రేమ కలిగిందని సుధనే ఒకసారి అనింది కూడా. అప్పుడప్పుడూ వెంటాడుతూ చమ్కు జోకులూ, డైలాగులూ వేసేవాడట కూడా. అయినా సుధ జాలి చూపులు మినహా అతను మరేమీ చోరీ చేయలేకపోయాడు.

సుధను రోజూ 'కిళ్ళీకొట్టు అబ్బాయి వచ్చాడా' అని మిత్రురాండ్రు ఎగతాళి చేయడం మొదలెట్టారు. ఈలాంటి సందర్భంలోనే సుధ నాన్న హఠాత్తుగా శ్రీనగర్ నుంచి ఊడిపడి, కాలేజికి కారు పంపి సుధను హడావుడిగా ఇంటికి తీసుకెళ్ళి 'నీకే అబ్బాయి వచ్చాడా' అని ఓ శాస్త్రిని చూపించారుట.

దాంతో సుధ 'మీరు బాబాయిగారిలా ఉన్నారు కదా నాన్నా' అందిట.

యాభై ఏళ్ళ వాళ్ళ నాన్నకన్నా రెండేళ్ళు తరువాత పుట్టిన వాళ్ళ బాబాయిని గుర్తు చేసేటప్పటికి వాళ్ళ నాన్న కాంప్లాన్ పీసు బజ్జీకాయలా పేలిపోయాడు.

'అందుకే ఈ ఆడపిల్లలను కాలేజిలో చేర్పించకూడదని పెద్దలన్నారు' అని గంట సేపు కార్యతో వాదించి శాస్త్రిగారి ఫోటో ఒకటి ఇంట్లో పడేసి, నేను ఉత్తరం వ్రాస్తాను అని శ్రీనగర్‌కు సెకండ్ ఫ్లైట్‌లో వెళ్ళిపోయారు.

'ఆ శాస్త్రిగారి ఫోటో సుధ నా దగ్గరకు పట్టుకొచ్చింది' అని భవాని కిరగబడి నవ్వింది. సుబ్బారావుతో సహా హరి కూడా కలిసిరాక భవాని ఆ శాస్త్రి ఫోటోను జాగ్రత్తగా తన డ్రాయింగు రూములోంచి పాడిచి పట్టుకొని హరి కిచ్చింది.

'మరతకు వాళ్ళ నాన్నగారు ఈ మధ్యన మధ్యప్రదేశ్‌లో ఐయ్యప్రకాశ్ నారాయణానికి

కొంగపాయావ బటపోతూ కూటో వెళ్ళినా పిరపాటుగా ఇమ్మంటాడులే' అని 'మరి పెళ్ళికొడుకు ఇంత దారుణంగా ఉంటాడా?' అని సుబ్బారావు సమర్థించాడు.

'అలాగా! సుబ్బారావుగారూ! వీరమయ్యా మగ మహారాజుని. సుధ నాన్నకు వాళ్ళ అల్లుడు ఆఫీసరే కావాలని పట్టుదలట. ఆ శాస్త్రి వాళ్ళ కంపెనీలోనే ఓ జూనియర్ ఎగ్జిక్యూటివ్ అట తెలుసా! వాళ్ళ నాన్న ఒట్టి జిద్దు మనిషి. ఏ పట్టుపడితే ఆ పట్టే. లేకపోతే దొండపండులాంటి అమ్మాయికి కాకిలాంటివాణ్ణి తీసుకురావడమేమిటి? బుద్ధి లేకపోతే సరి!' అని హరిపైపు తిరిగి 'అది కాదు హరిగారూ! ఈ నాన్నలు వాళ్ల దృష్టిలో మంచివిషయాలే కావచ్చు, అమ్మాయిలకు వాళ్ళ వాళ్ళ అభిప్రాయాలుంటాయని ఎందుకు అనుకోరు? సమాజం ఇంత మారిపోతున్నా, వాళ్ళ నాన్న పెద్ద సంపాదనలో ఉన్నా కనీసం ఓ యాంగ్ బోయ్ దొరక్కపోయాడా' అని పొగడిపి, కళ్ళు, మెడ గుండ్రంగా తిప్పేసి సుబ్బారావును తీక్షణంగా చూసింది భవాని.

సుబ్బారావుకు మరీ చిరాకేసింది. 'అవును, వాళ్ళ అమ్మాయిలు బాగుండాలని, పెద్ద పెద్ద ఇంపాలా కార్లలో తిరగాలని ప్రతి నాన్నకూ ఉంటుంది. లేకపోతే కిళ్ళీకొట్టు దగ్గరి అబ్బాయిలకు ఇచ్చి చేద్దామనుకుంటారా ఏమిటి?' అని దెప్పిపొడిచాడు భవానిని.

భవానికి మండిపోయింది. ఒక్కు కంపర మెత్తనవాడిగా జడను కిందికి వేసుకొని 'ఊఁ, ఊఁ, అయితే మా మంచి తండ్రి! బాబాయిలాంటి వాళ్ళ మా బాబాయిలాంటి వాళ్ళ మా తెచ్చి తగలెట్టేసుకుంటే సరే బందోబస్తుగా పారిపోక నా ఆయుష్షు, ఏ సంబంధమే నోయ్ అని అపురూపంగా శాస్త్రి వెంబడి తిరుగుతారు', అని ఆరర కాళిలా దృష్టి లోంచి లేచింది సుబ్బారావు వైపు.

హరికి ముచ్చెమటలు పోశాయి. భవానికి సిగ్గు కోసం, వాళ్ళ నాన్నమ్మ ఒకసారి పెండ్లిగా సైటకొంగు కప్పుకోనే అంతే. ఇంతలావు జాకెట్ పున్నమి వెన్నెల మీదకు విసిరిందట. దాంతో బొమ్మ మరి చచ్చినా భవాని కొంగును గురించి కానీ, ఊళ్ళో వాళ్ళ పెళ్ళిళ్ళ గురించి గానీ ప్రస్తావించలేదట

"హారతి సుబ్బారావు కారెత్తి కిబ్బుకు న్నంత పని చేసేలోగా వాడు చక్కా లేచి హారివెనక కుర్చీలో కూర్చున్నాడు.

హారి ఇక ఆగలేక 'భవానిగారూ! అసలు సంగతి చెప్పండి' అనేదాకా భవానికి మదుటి మీద పట్టిన చెమటలు ఆరలేదు.

మళ్ళీ కుర్చీలో కూర్చొని 'మీ మగ పురుషులు ఎప్పుడూ ఇంతేనండీ! ఆడదంటే ఆట బొమ్మలాగ ఊహించుకొంటారు. మీకూ రేపు పెళ్ళిళ్ళు అవుతాయి. అలా అని సుబ్బారావు కూరలమ్మే పోచమ్మను చేసుకుంటాడా ఏం? పొట్టిగా, లావుగా, గుండ్రని తలకాయ...ఏం...బాగుండదూ! అందుకే అమెరికాలోనూ, యూరప్‌లోనూ ఉమెన్స్ లిబరేషన్ మూవ్‌మెంట్ స్టార్ట్ అయింది తెలుసా!' అని ఓ రెండు నిమిషాలు దీర్ఘంగా నిట్టూర్చి, మూడ్స్‌లోకి రావడానికి ప్రయత్నించింది.

'అయితే ఆ శాల్తీగారిని మీద (లిప్స్) కొట్టిందన్నమాట' అని హరి మాట కలిపాడు.

'ఆ...వాళ్ళ నాన్న ఊరుకుంటాడా! మరో విగ్రహాన్ని ఢిల్లీనుంచి పట్టుకొచ్చారు. ఆ రోజు పెళ్ళి చూపులకు వస్తు తోడుగా రమ్మంటే నేనూ వెళ్ళాను', అంది భవాని.

'అయితే ఆయనగారు ఎలా ఉంటారు' అని సుబ్బారావు ఆత్రంగా అడిగాడు.

'ఆ...అవర వెంకటేశ్వర విగ్రహంలా! పిడుకొండలవాడే మరికొంత తెల్లగా ఉంటాడు. జుట్టులో ఫిఫ్టీ ఫిఫ్టీ వైట్ అండ్ బ్లాక్ పోటీపడుతున్నాయి. ఆ విగ్రహం వాడికి సింగిల్ సీటర్ సోఫా చాలదేమోకూడా. చివరలా ఉండే మధ బెంబేలెత్తిపోయి వస్తు కుర్చీ గట్టిగా పట్టుకొని కూర్చున్నంత పనిచేసింది.

'విగ్రహంగాడు ఏ డైలాగులు కొట్టాడా' అని సుబ్బారావు భవానివైపు నవ్వాపుకోలేక చూస్తూ అడిగాడు.

'అడక్కేం...చూడడానికి విగ్రహంగాడే గానీ మాటలు చిలకలానే మాట్లాడు తాడు. పళ్ళు చూసినప్పుడు ఏ టూత్ పేస్టు కంపెనీలో ఫోజులు యిచ్చాడో అని పిస్తుంది. ఏదో 'జామకాయ పెషన్లు అంటే మీకు ఇష్టమా' అని అడిగాడు. మధకు అర్థంకాక నావైపు చూసింది. నేను 'అది జామకాయల పేజవ్ కాదండీ'





అన్నాను. ఈ లోగానే వాళ్ళ నాన్న 'మా అమ్మాయి ఇంకా అంత మాడర్న్ కాలేదండీ! డొమెస్టిక్ క్రిచర్. జామ్ సెషన్స్ అంటే అలవాటు పడిలే అనేదాని' అన్నారు.

నాకూ ఆ జామకాయ సెషన్ల గురించి మరునాటి రోజు కాలేజీలో మా లెక్చరర్ విశ్వేశ్వర వర్ధనిని అడిగేదాకా తెలీదు సుమా! జామకాయ సెషన్లు మగపిల్లలు, ఆడపిల్లలు కలిసి వెస్టర్న్ మ్యూజిక్ లో డాన్సు చేస్తారట. అసలది హైదరాబాదులో జరుగుతుందనికూడా నాకు తెలీదు' అంది భవాని.

'అయితే వాళ్ల నాన్న రెండో దండయాత్ర జయప్రదం కాలేదన్నమాట' అని హరి అందుకున్నాడు.

'అబ్బెబ్బే! వాళ్ల నాన్న పట్టువదలని విక్రమార్కుడు. ఛ ఛ... అధర్మం... విక్రమార్కుడికి పోల్చడం అన్యాయం. ఘోరీ అంటే సరి', అని భవాని కడుపుబ్బేలా ఒకసారి నవ్వింది.

'అయితే కిల్లికొట్టు అబ్బాయి సీనేమిటన్నట్టు?' అని సుబ్బారావు హేళనగా అన్నాడు.

'ఏమికొస్తాడు! వెంటబడుతూనే ఉన్నాడు. ఒకరోజు బస్సు స్టాప్ దగ్గర ఆగింది. ఈ రోజు బస్సులు రావని బొంకి ఆటో పిలిచి క్లీవ్ అన్నాడట. ముందే శాస్త్రీలకు, క్రికపోటు బడుకున్న సుధ వాడితో ఆటోలోకూడా రెండు మూడుసార్లు తిరిగిందట కూడా. కిల్లికొట్టు అబ్బాయి ఇదే తాన్నుకొని 'నేను భాగవతం పారాయణం చేసాడట. సుధకు ఆ అబ్బాయంటే ఏలాంటి అభిప్రాయం లేకపోయినా మనస్సులోనో ఈ వాడే అందరికన్నా మెరుగు అనుకుందట. ఒకరోజు నాతో ఆ మాటే అంది కూడా.

'ఆ అబ్బాయి నన్ను తెగ చంపేస్తున్నాడు. పాపం రోజూ నా వెంటపడటానికి అన్ని ఛార్జీలు నేన్ను అవుతున్నాయనుకుంటూ. నా పరిస్థితులు చూస్తే వాడే మెరుగులా వుంది. ఇతన్ని గట్టిగా నీవే వూపి చూడాలి. మునిగే దంమో! తేలేదంమో' అని కోరింది.

'నాకేం. సరేలే' అన్నాను నేను. అయితే ఈ విషయంలో సరికొంతకాలం వెయిట్ చేద్దామని నేనే కొంతకాలం దాదు

సుధ పెళ్లి

చేశాను. ఈలోగా వాళ్ల అమ్మగారి తరపు వాడొకడు అమెరికానుంచి ఊడిపడ్డాడు. ఇండియాలో స్టేట్ సర్వీసులో చేరితే వాడు మరో నాలుగేళ్లలో రిటైర్ అవుతాడట కూడా. అయితే ఏమి? రెండు పి. హెచ్. డి.లు భూతద్దాల్లాంటి కళ్లద్దాలు అమెరికా నుంచి పట్టుకొచ్చాడు. అక్కడ నైట్ క్లబ్బుల గొన్న అమ్మాయిలతో తిరుగుళ్ళు ఉండేవని వాళ్ల బంధువులుకూడా అప్పుడప్పుడూ అనేవారట. అయినా సుధ నాన్నకు వాడు అపర కింపురుషుడిలా కనిపించాడు. అందులోనూ భార్య తరపు బంధువు. శ్రీమతిగారు ఒప్పించగలగుతారని ధీమాకూడా. సుధ ఈసారికూడా నన్ను తోడు తీసుకెళ్లింది పెళ్లిచూపులకు. భూతద్దాలవాడికి బొజ్జ గణపయ్యగారితో పోటీపడే బొజ్జ ఉంది. దానిమీద ఇన్‌షర్ట్ వేశాడు కాబోలు! బెల్టు చూపుకు ఆనిందికాదేమో!' అంటూ భవాని నవ్వాపుకోలేకపోయింది.

'టిఫిన్లు తిన్నాక బెల్టు ఊడదీశాడా' సుబ్బారావు కొంటెగా అన్నాడు.

'అబ్బెబ్బే! బెల్టు తీయడంకాదు సుధ నాన్న ఏమాట చెప్పినా 'యా యా యా యా' అని అంబోతులా ఒకటే గురగుర, మాట సరిగా రాదు. గొంతు వచ్చేవాడి స్వరంలా ఉంది. 'అమ్మాయి బాగా చిక్‌గా ఉన్నట్టుంది' అన్నాడు తనతో కంపేర్ చేసుకుంటూ. 'షి లుక్ పోష్ అండ్ ట్యాంటేసిర్' అన్నాను నేను పూరుకోలేక. సుధ నాన్నగారు నావైపు గొరగొరమని చూశారు. నేను కళ్లు వాల్చేశాను. ఆ తర్వాత విశ్వేశ్వరుడు అరగంటసేపు అమెరికన్ కల్చర్, కాల్ గరల్స్ గురించి ఉపన్యాసమిచ్చి 'మ్యారేజి సింపుల్‌గా జరిపించండి చాలు. నాకు సాంప్రదాయాలు, వాదస్తాలు అంటే గిట్టవు' అని పెద్ద అరిందాలా చెప్పాడు. నాకు ఒళ్లు మండిపోయింది. పిచ్చి అన్నడే సుధ ఒప్పేసుకుందని అనుకొన్నారు కాబోలు!

విశ్వేశ్వరుడు ఆ తరువాత పదిరోజులకు జాండిస్ రోగంతో ఆసుపత్రిలో చేరాడు. శీఘ్రంగానే ఉండని సుధ చెప్పాక నాకు తల బరువు పూర్తిగా తగ్గిపోయింది.

ఈలోగా వాళ్ళనాన్న పెళ్ళి పేరయ్యల కోసం ప్రయత్నిస్తున్నాడు కూడా.

'వాళ్ళ నాన్నకు మరీ అంత చిన్నబుద్ధేమిటండీ!' అని ఈ సారి హరి అన్నాడు. సామాన్యంగా స్ట్రెయిట్‌గా ఉండే హరి కామెంటుకు భవాని ఊగిపోయింది.

'నేనన్నాను చూశారా! మీ మగజాతి బుద్ధేబుద్ధి. లేకపోతే వాళ్ళ నాన్న స్టేటస్ కోసం ఏమిటండీ తపన పడటం. వాళ్ళమ్మాయికి నచ్చినవాడు ఎవడో కనీసం ఓ డిస్పాచ్ క్లర్క్ అయినాసరే చేసెయ్యకూడదూ! స్టేటస్ అంటూ విశ్వేశ్వరుణ్ణి, విగ్రహాలను భూతద్దాల కళ్లనూ... తినుకురావాలా. కనీసం ఏజ్. కాంప్లెక్షన్స్ పర్సనాలిటీ మాటకవాలా వద్దా! వాళ్ల నాన్న స్టేటస్‌గాడు. వచ్చే జన్మలో వాడు మంచూరియాలో పుట్టాలి', అని శపించింది భవాని.

హరి, సుబ్బారావులు భవానిని చూస్తూ గట్టిగా నవ్వారు. అయితే భవాని మాటకు నవ్వలేదు. సీరియస్‌గానే ముఖంపెట్టి 'అసలు కథ ఎలా మలుపు తిరిగిందో మీకు తెలీదు. కిల్లికొట్టు అబ్బాయి రోజ రోజూ ఎక్కువవుతూనే వుందని సుధ రోజూ అంటూనే వుంది. ఏది సంగతి ఏదో తేల్చాలని చూస్తుండగానే సుధ ఒక ఆదివారం యూనివర్సిటీ లాండ్ స్కేప్ సమావేశం ఏర్పాటు చేసింది. మేం నాలుగు గంటలకు వెళ్లాక కుర్రాడు టిప్ టాప్ అయి ఆటోలో దిగాడు. కుర్రాడు ఒక మాదిరిగా ఉన్నాడనిపించింది. అయినా సుధకు నచ్చితే ఫరవాలేదనుకున్నా. సుధ నన్ను పరిచయం చేశాక కుర్రాడు తాను బియస్సీ మొన్నీ మధ్యనే పాసయ్యానని అన్నాడు. వాళ్ల నాన్నకు బెజవాడలో మందుల షాపుందట. తాను ఇక్కడే ఉంటున్నాడట. ఉద్యోగంకోసం చూస్తున్నానని అన్నాడు. పెళ్లి చేసుకున్నా సంసారం గడిచేందుకు తగ్గ డబ్బుందని అన్నాడు. ఇద్దరిదీ ఒకే కులం కాబట్టి పెద్దచిక్కు లేదులే అనుకొని 'మీరు సుధ నాన్నగారితో ఎందుకు మాట్లాడకూడదు' అని సలహా యిచ్చాను. ఈ పెళ్లి చేసుకుంటే, వాళ్ళ నాన్నతో సంబంధాలు పూర్తిగా పాడై పోయినా, ఉద్యోగం దొరికే అవకాశముంటాయన్నీ ఆ తరువాత వెంటనే సుధ

కాన్నను కలుసుకుంటానని చెప్పాడు. మొత మతకు కత్తికొట్టు కుర్రాణ్ణి పెళ్ళి చేసుకోవడానికి నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల నాకు కొంత ఉపశమనం కలిగినా నువ్వు గురించి నాకు బెంగగానే వుంది. భవాని కళ్ళు మరింత పెద్దవిగా చేసుకొని కొంగుతో తుడుచుకొంది.

'ఏమిటి? ఏదైనా ట్రాజెడీయా' అని హరి అడిగాడు.

'అలాంటిదే అయి ఉంటుంది' అని సుబ్బారావు అందుకున్నాడు. కాని భవాని మటుకు ఇంకా సీరియస్‌గానే ఉంది. 'వాళ్ళ నాన్న నాలుగో దండయాత్ర చేశాడు' అంది చివరకు.

'హోరి బాబ్‌రోయ్!' అని సుబ్బారావు లేచి భవాని దగ్గరగావున్న కుర్చీలో కూర్చున్నాడు.

హరికి ఈ వ్యవహారం దిమ్మతిరిగినట్టుగానే ఉంది. అయితే భవాని మటుకు చెప్పటం పొసాగించింది. నాలుగోరకం అవేర మర్కటావతారం. వళ్ళు రైనోసిరోస్‌కులాగా ముందుకు పొడుచుకు వచ్చాయి.' అంటూ భవాని అంత సీరియస్‌లోనూ నవ్వేసింది. 'వళ్ళ మాట అటుంచి మహానుభావుడు నవ్వితే స్వాతి జల్లులే' అని గవ్వున నవ్వేసి భవాని సుబ్బారావు వైపు చూసింది.

'ఊం... తరువాత చెప్పండి పిన్నమ్మగారూ?' అన్నాడు సుబ్బారావు చనువుగా.

'మిస్టర్‌గారూ!' అంటూ వరదాగ భవాని 'వాడు కుక్కలాగ మద నాన్నగారి కోటు పట్టుకొని తిరుగుతాడు.' అనేసి చటుక్కున నాలిక కరుచుకొని సిగ్గుగా హరి వైపు తిరిగింది.

'ఆం పరవాలేదు చెప్పండి' అన్నాడు సుబ్బారావు అభయమిస్తూ.

'వాడికి ఇంకా విద్యా యూనిటీ లేదండీ. చెప్పిన ముఖమూ వాడూను. వాళ్ళ నాన్న కలకత్తాలో పెద్ద బిజినెస్ చేస్తారట. వాడు బెంగాలీవాడు కూడాను,' అంది భవాని.

'ఉత్తోత్తగా ట్రాజెడీ జరిగిపోయింది హరిగారూ' అంది కొద్దిగా చెమ్మగిల్లిన కండ్లతో. సుబ్బారావూ, హరి ఈసారి సీరియస్‌గా చూశారు భవాని వైపు ఏమి చెప్తుందా అన్నట్టు.

'ఆ కత్తికొట్టు కుర్రాడు చూశారూ! వాడు కౌన్సెలింగ్. వచ్చినప్పుడు వాడి అప్పటికే పెళ్ళయింది. ఆ అమ్మాయిని కూడా ప్రేమించే పెళ్ళి చేసుకున్నాడట. మా కాలేజి అమ్మాయి ఒకతె ఈ విషయం నాతో చెప్పాక నేను న్యాయంగా వాళ్ళింటికి వెళ్ళి నాకలు చేశాను. అప్పుడా విజయం ప్రతికించావురా దేవుడా అనుకున్నాను. ఇంతవరకూ కత్తికొట్టు కుర్రాడు మాకు తారసపడలేదు. లేకపోతే పిప్పి పచ్చడి చేద్దును. అయితే ఏం లాభం! మా మధ నాకు దక్కలేదు. ఇదిగో ఈ ఉత్తరం చూడండి.' అంటూ ఉత్తరం ఇచ్చింది భవాని. ఆశ్చర్యంగా ఉత్తరం విప్పిచూశారు సుబ్బారావు, హరి.

భవానికి,

నేనేమని వ్రాయను. నా కథంతా నీకు తెలిసిందే. నా ప్రారబ్ధం ఇంతవరకు ఇంతే. నేను వెళ్ళిపోతున్నాను. జీవంతో ఉంటే నిన్నూ కలుసుకొంటాను. ప్రయోజకుణ్ణి లేదా వెక్కిళ్ళ ఇల్లే

ఇట్లు,
మధ. ●

తప్పిపోయినది

శ్రీ వీరమల్లు వెంకట శివా లక్ష్మమ్మ



ది 28–8–73 న మతి స్థిమితము లేక ఇల్లు విడిచిపోయినది. ఆమెను అప్పచెప్పిన వారికి రు. 1116/– లు బహుమతి ఇవ్వబడును.

వీరమల్లు సుబ్రమణ్యం (భర్త)
వంక కృష్ణమూర్తి (సోదరుడు)
బ్రాడీపేట, 4 వ లైను,
గుంటూరు–2, ఫోన్: 21272

ప్రశ్నోత్తరాలు

— కె. రామలక్ష్మి —

కె. ఎస్. కె. ఎన్, కాకినాడ

అందమైన వస్తువు అందరికీ అందంగానే కనిపిస్తుందా?

చూసేవారి సంస్కారాన్నిబట్టి వుంటుంది.

ఎమ్. ఎమ్. ఆర్, కలకత్తా

హీరోలే ఎందుకు ఎప్పుడూ సాహస వంతులుగా వుంటారు?

హీరోగారేమంత సాహసవంతులు కాదు సోదరా, సామాన్యుని కంటే ఓ ఐదునిముషాలు ఎక్కువసేపు ధైర్యంగా వుంటాడు!

పి. కె. ఆర్, హైద్రాబాదు

మనిషిని శాశ్వతంగా బాగుచేసేవి ఏమైనా వున్నాయా? ఉంటే అవి ఏమిటి?

మనిషిని శాశ్వతంగా క్యూర్‌చేసేవి మూడే మూడు ప్రకృతి, కాలం, ఓర్పు.

మీకు విలువైనది ఏది?

ఈ రోజుకుమించిన విలువైనది ఏదీలేదు — ఎవరికైనా.

మీకు పొగిడినా కోపంరాదు. తిట్టినా కోపం రాదు. మీరు దేనికి ఉడుక్కోరా?

ఉడుక్కోను. 'కనీసం ముఖం మాడ్చుకొని మీ భావం తెలియచెప్పకూడదా' అంటుంది నాస్నేహితురాలు శారద. కాని అదికూడా చేయలేన్నేను. పొగడ్తలకి ఉబ్బిపోయి, తెగడ్తలకి కృంగిపోతూ కూర్చుంటే — యింక పని చేసుకోవడం ఎప్పుడు?!

'చారి', కొత్తగూడెం

నానాటికంగా నాలో ఔన్నత్యం వుందని పిస్తుంది.

నాకూనూ! . . . కాని ఏం లాభం మా ఆయన కాక వో వనితని తెస్తే గుడ్లు పీకుతాను!!

ఇ. వి. పి, గుత్తి

నాయకులు ప్రజాసేవ అంటూ మోసం చేసి లంచాలు తింటున్నారు. వారికెలా బుద్ధిచెప్పడం?

నాయకులే కాదు. మొన్నీ ఆంధ్రోద్యమం సందర్భాన్ని పురస్కరించుకుని అడ్డమైన చోటా నాయకులూ దోచుకున్నదాన్ని ఏమంటారు మీరు?

ఎమ్. కె. కె, హైద్రాబాదు

మీ ఆడవాళ్ళకి ముసలితనం అంటే ఎందుకు భయం.

భయంకాదు. ముసలితనం అంటే కంటే మరి బాధ పెట్టేది ఏమిటో తెలుసా? పిల్లల సలహా విన వలసి రావడం!!

వి. ఎస్. డి, తాంబరం

మనిషికి సంపూర్ణమైన ఆనందం ఎప్పుడు కల్గుతుంది?

మనశ్శాంతికి మించిన ఆనందం వేరు ఎక్కడా లేదు.

ఆర్. ఎల్, విశాఖ

ఎంత సహృదయంకల భర్తలోనైనా లోపం ఎంచని భార్యవుందా?

అదేమిటి లక్ష్మీ, అలా అంటున్నావ్? ఇష్టంలేని మొగుడు పెరుగులో రాళ్ళున్నాయంటాడని అరవ సామెత!

ఎమ్. ఏ. ఆర్, బుచ్చిరాజుపాలెం

దేవుని నమ్మి కష్టాలుపడేకంటే నమ్మక దుర్మార్గంగా బ్రతికి సుఖపడకూడదా?

ఎందుకూడదు? రావణుడు, హిరణ్యకశిపుడు—వారంతా అలా సుఖపడ్డవారే . . . ఎటొచ్చీ చివరికి పశ్చాత్తాపపడ్డాకే — సుఖపడ్డారు.

సి. ఆర్. ఆర్, మద్రాసు

చక్కగా అలంకరించుకున్న స్త్రీ వెడుతూంటే పురుషులకంటే సాటి స్త్రీయే పరీక్షగా చూస్తుంది. కారణం ఏమిటంటారు?

సహజమైన కుతూహలం. అది తప్పుకాదే.

ఎస్. పి. ఆర్, పల్లూరుపాలెం

మనిషి మోసపోయేదెప్పుడు?

తనని తాను పూర్తిగా మరిచి పోయినప్పుడు.

వి, కె, తంజావూరు

కొంచెం వయస్సు మీరేసరికి (యింకా వలభై దాటకపోయినా) ఆడదాన్ని అలంకరించుకున్నా—అందంగా కనబడాలని ప్రయత్నించినా చిన్నచూపు చూస్తారెందుకు?

అది పూర్వకాలంలో. యిప్పుడు అమ్మమ్మ అయినా — హాయిగా వుండొచ్చు. కాని అలా సంతోషంగా వుండాలంటే ప్రకృతి సహజం అయినవాటిని ధిక్కరించకూడదు. మన వయస్సు మనతో నడవాలి.

డి. ఆర్. కె, విశాఖపట్నం

మేం యీ మధ్య ఒక మీటింగుకి ఉపన్యాసకుని పిలిచాం...

ఇంక చెప్పకండి. కొందరిని పిలిస్తే — వినడమే మనకి శిక్ష!

వి. ఆర్, ఓటిగల్లుకోట

డ్యూటీకి పోయేముందు — ప్రమాదవశాత్తు భర్త చనిపోయాడని, పుట్టింటి నుండి తల్లి చనిపోయిందని...

అబ్బ! ఇంక చెప్పకండి. . . . తెలుగు సినిమాల సప్పెన్సుని మించిపోయిందీ సంఘటన!

జ్వాల, నిజామాబాదు

ఆడవారు మామయ్య వరుసవారిని పెళ్ళిచేసుకోవచ్చునా?

ఇక్కడ తమిళ సంప్రదాయంలో— తల్లితమ్ముడిని పెళ్ళిచేసుకోవడం ఎక్కువే.

ఎస్. వి. ఆర్. ఎమ్, సోంపేట

స్త్రీ సాహిత్యాన్ని జీవితాంతం ప్రోత్సహించిన కేసరిగారిని పేరు ప్రతిష్ఠలూ డబ్బూ గడించుకున్నా నేటి రచయిత్రులూ కవయిత్రులు ఎవ్వరూ మాట వరసకి కూడా తలచకపోవడం విడ్డూరంగా లేదూ?

ఆ సంస్థ వ్యవస్థాపకులూ, కేసరి వారసులే— వారి కృషిని నామమాత్రం చేసి వారు యిచ్చే కంకణాన్ని తోచినవారికి తోచినప్పుడు పోస్టులో పంపించేస్తున్నారని విన్నాను! యింక వారి కృషిని తెలియచెప్పే అవకాశం గాని, అదను గాని రచయిత్రుల కెక్కడిది?

టి. ఎల్ ఎన్. ఆర్, సికింద్రాబాదు

ఎన్నిసార్లు చెప్పినా కొందరు మరిచి పోతారు అది ఫాషనా?

చూడు బ్రదర్, మనకి జరిగిన ప్రతిచిన్న విషయం మనకి జ్ఞాపకం వుంటుంది కదా, మరి అదే మనిషికి పదే పదే చెప్పివుంటామన్నది ఎందుకు జ్ఞాపకం వుండదు?..... ఇదీ అంతే!

ఎన్. కె. ఎన్, మద్రాసు

కళ్ళలో కళ్ళుపెట్టి—నవ్వుతూ నవ్వించే వాళ్ళను ఎలా అర్థం చేసుకోవాలి మేడమ్?


మీరు సినిమా షూటింగు ఎక్కువగా చూస్తున్నట్టుంది—ఒకే షాటు పదే పదే చూసి మీకు అలాంటి భ్రమ ఏర్పడివుంటుంది.....మామూలుగా అయితే యీ లక్షణాలు గుర్తు పట్టేవారే.

జి. వి. ఎల్. డి బెంగుళూరు

మీరిలా కలం పట్టుకు కూర్చుంటే మీ అత్తగారు చెలాకి చేతపట్టుకుని మిమ్మల్ని తరుముతూంటే అప్పుడు నేను చూస్తుంటే మీకెలా వుంటుంది.

"మా అత్తగారు నన్ను కొడుతూంటే మధ్య తగుదునమ్మా అని తమరేం చూస్తారు—చిత్తగించండి" అని ఒక్క ఉరుము ఉరుముతాను. మీరు సందీదాకా పరుగెడుతారు!....(అయినా నేటి ఆడదానివికదా—నువ్వు. అలాంటి దృశ్యం చూసి ఆనందిస్తావని తెలియదు దేవీ!)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1, and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3.
Editor : S. Radhakrishna.



క్రొత్త త్రివిధోపయుక్తమైన డెట్

క్రొత్త డెట్ హెచ్చు తెల్లని పొడరు—దుస్తులను తెల్లగా ఉతుకుటకు మేలు రకపు తెలుపుచేసే పదార్థము కలది.

క్రొత్త డెట్‌కు అదనముగా శుభ్రపరచే శక్తి ఉంది. అంటివున్న మట్టిని కూడ వదిలించి, రంగు బట్టలను అత్యంత ప్రకాశవంతముగా చేస్తుంది.

క్రొత్త డెట్‌లో సమృద్ధిగా నురుగు వచ్చే పదార్థముంది. అది బట్టలకు ఎంతో నిరపాయమైనది, చేతులకు ఎంతో మృదువుగా ఉంటుంది!

క్రొత్త సైజులు : డెట్ 200, 400, 600, 800, 1000 ప్యాకెట్లులు మరియు డెట్ సంచీ.



ఇంకొక నాణ్యమైన డెట్ తయారు



డెట్ బిళ్ల

సబ్బు కంటె 1½ రెట్లు ఎక్కువ బట్టలను ఉతుకుతుంది, పూర్వము ఎప్పటి కంటె అతి తెల్లగా—మంచి నీళ్ల లేక ఉప్పు నీళ్లలో.

Shilpi HPMA 42A/72 tel

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

